




www.voodayam.com

Estd :1999

# ఉదయం








గురువారం, నవంబర్ 27 , 2025 | గుంటూరు | సంపుటి : 12 | సంచిక : 277 | వెల : రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




### ఎస్వీయూ యూనివర్సిటీలో చిరుత కలకలం

12

- సీసీ కెమెరాలో కోళ్ల గూడుపై చిరుత దాడి దృశ్యాలు రికార్డ్
- బోన్లకు చిక్కుకుండా మూడు చిరుతలు సంచారం
- హడలిపోతున్నా ఎస్వీయూ సిబ్బంది, విద్యార్థులు



### ఢిల్లీ కాలుష్యంతో నేనూ ఇబ్బందిపడ్డా

12

- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్
- గంటపాటు వాకింగ్‌కు వెళ్లడంతో.. శ్వాస సంబంధిత సమస్యలు ఎదుర్కొన్నట్లు వెల్లడి



### విద్యార్థి దశ నుంచే భారతరాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలి

12

ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య

విజేతలకు మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేత



## వికసిత భారత్ లక్ష్య సాధనలో
# రాజ్యాంగమే మార్గదర్శకం

- సీఎం చంద్రబాబు నాయుడు
- అమరావతిలో విద్యార్థుల మాక్ అసెంబ్లీ..
- విద్యార్థులకు చంద్రబాబు, లోకేశ్ శుభాకాంక్షలు
- రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దా: మంత్రి నారా లోకేశ్

**ఉదయం, అమరావతి :**

అమరావతిలో విద్యార్థులు మాక్ అసెంబ్లీ నిర్వహించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో ఈ కార్యక్రమం చేపట్టారు. దీనికి ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ హాజరయ్యారు. మాక్ అసెంబ్లీలో సీఎంగా మన్యం జిల్లాకు చెందిన ఎం.లీలా గౌతమ్, ప్రతిపక్ష నేతగా మన్యం జిల్లాకు చెందిన సౌమ్య, డిప్యూటీ సీఎంగా విశాఖ జిల్లాకు చెందిన కోడి యోగి, విద్యాశాఖ మంత్రిగా తిరుపతి జిల్లాకు చెందిన చిన్మయి, స్పీకర్‌గా కాకినాడ జిల్లాకు చెందిన స్వాతి వ్యవహరించారు. మాక్ అసెంబ్లీలో సామాజిక మాధ్యమాల నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ బిల్లులపై స్వల్పకాలిక చర్చ నిర్వహించారు. 45 వేల పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు.

**శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు, లోకేశ్..**

రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. భారత ప్రజాస్వామ్యానికి ఇది శక్తిమంతమైన పునాది అన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణం, వికసిత భారత్ లక్ష్య సాధనలో రాజ్యాంగమే మార్గదర్శకమని పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. మన హక్కులకు పెద్ద దిక్కుగా నిలిచిన రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిద్దామని చెప్పారు. రాజ్యాంగ దినోత్సవాన్ని విద్యాశాఖ వినూత్నంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో స్టూడెంట్ అసెంబ్లీ నిర్వహిస్తున్నట్లు వివరించారు.



**ఎంతో స్ఫూర్తి పొందా..**

తాము చదువుకునే సమయంలోనూ మాక్ అసెంబ్లీ ఉంటే బాగుండేదని ఏపీ మంత్రి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. అమరావతిలో విద్యార్థులు మాక్ అసెంబ్లీ నిర్వహించారు. విద్యార్థులు సభలో వ్యవహరించిన తీరుపై ఈ సందర్భంగా లోకేశ్ ప్రశంసలు కురిపించారు. అలాగే విద్యార్థిని కనకపుట్లమ్మ కుటుంబాన్ని కలిశాక ఎంతో స్ఫూర్తి పొందానని చెప్పారు.

# కొబ్బరి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**45 రోజుల్లో సమస్యల శాశ్వత పరిష్కార మార్గాల అన్వేషణ**

- సంక్రాంతి తర్వాత యాక్షన్ ప్లాన్
- కొబ్బరి చెట్టుని నమ్ముకున్న వాళ్లు రోడ్డున పడకూడదు..
- కొబ్బరి రైతు సమస్యలతో రోడ్డెక్క కూడదు
- కోనసీమ కొబ్బరి రైతులకి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- డ్రెయిన్ బాధిత కొబ్బరి రైతులతో ముఖాముఖి




**ఉదయం, కోనసీమ జిల్లా**

'కొబ్బరి లేనిదే భారతీయ సంస్కృతి లేదు. మన సంస్కృతి, సంప్రదాయంలో భాగమైన కొబ్బరిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. కొబ్బరి చెట్టుని నమ్ముకున్న వాళ్లు రోడ్డున పడకూడదు. కొబ్బరి రైతు రోడ్డు ఎక్కకూడదు. కోనసీమ కొబ్బరి రైతాంగం సమస్యలపై సమగ్రంగా అధ్యయనం చేసి, శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందిస్తామ'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోనసీమ కొబ్బరి రైతులకు భరోసా ఇచ్చారు. 45 రోజుల్లో కొబ్బరి రైతుల సమస్యకు శాశ్వత పరిష్కార మార్గాలు అన్వేషిస్తామని, సంక్రాంతి తర్వాత యాక్షన్ ప్లాన్ తో మీ ముందుకు వస్తానని తెలిపారు. కోనసీమ కొబ్బరి రైతుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గం పరిధిలోని కేశవదాసుపాలెం వద్ద శంకరగుప్తం, కేశనపల్లి డ్రెయిన్ నుంచి సముద్రపు నీరు పోటెత్తడం కారణంగా పాడైన కొబ్బరి పంటను పరిశీలించారు. మోడుబారిన కొబ్బరి చెట్ల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. తలలు వాల్చేసిన కొబ్బరి చెట్లను పరిశీలించారు. శంకరగుప్తం డ్రెయిన్ సమస్య ఎన్నేళ్లుగా ఉంది? సమస్య ఎప్పటి నుంచి తీవ్రమైంది? శంకరగుప్తం డ్రెయిన్ ఎక్కడి నుంచి ఎక్కడి వరకు విస్తరించి ఉంది? డ్రెయిన్ ఏమైనా ఆక్రమణలకు గురైందా అన్న వివరాలపై జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ , ఉద్యాన శాఖ అధికారులను ఆరా తీశారు. కొబ్బరి తోటలకు తిరిగి పునరుజ్జీవం పోసే అంశంపై శాస్త్రవేత్తలతో చర్చించారు. అనంతరం పంటలు నష్టపోయిన 13 గ్రామాల ప్రజలతో ముఖాముఖీ సమావేశం నిర్వహించారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "కోనసీమ ప్రాంతంలో గతంలో పర్యటించిన సందర్భంలో శంకరగుప్తం డ్రెయిన్ సమస్య ఇంత తీవ్రంగా లేదు. సమస్య నా దృష్టికి వచ్చిన తర్వాత సమగ్ర అధ్యయనం జరిపి శాశ్వత పరిష్కార మార్గాలు అన్వేషించాలని భావించానని అన్నారు.

**ఇది గత ప్రభుత్వం సృష్టించిన విధ్వంసం..**

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో డ్రెయిన్లు, పంట కాలువల ఆధునీకరణకు రూ. 4 వేల కోట్లు అవసరం అని అధికారులు తెలియజేశారు. శంకరగుప్తం డ్రెయిన్ కు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టేందుకు రూ. 20.62 కోట్లు అవసరం ఉంది. 50 మీటర్లు ఉన్న డ్రెయిన్ గత ప్రభుత్వ హయాంలో కొన్ని ప్రాంతాల్లో మూడు మీటర్లకు కుచించుకుపోయింది. కొన్ని చోట్ల డ్రెయిన్ ఆక్రమణలకు గురయ్యింది. కొన్ని చోట్ల అక్రమంగా ప్రవాహానికి అడ్డుకట్టలు వేశారు. దీనివల్ల సముద్రం పోటెత్తినప్పుడు నీరు పంట పొలాల్లోకి చొచ్చుకు వచ్చింది. జీవవైవిధ్యాన్ని దెబ్బ తీసింది. దీనివల్ల.. మిగతా 12వ పేజీలో..

## ఆరెస్సెస్ సంపర్క్ ప్రముఖ్ రామ్‌లాల్‌తో మంత్రి లోకేశ్ భేటీ

**శాలువాతో ఘనంగా సత్కారం**

**ఉదయం, అమరావతి :**

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అఖిల భారత సంపర్క్ ప్రముఖ్ రామ్‌లాల్‌తో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. 2006-19 వరకు రామ్‌లాల్ భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శిగా(సంస్థ), ఆరెస్సెస్‌లో వివిధ ఉన్నత హోదాల్లో పనిచేశారు. ఆరెస్సెస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా దేశవ్యాప్తంగా వివిధ రంగాల ప్రముఖులతో ఆయన సమావేశం అవుతున్నారు. ఉండవల్లి సీఎం నివాసంలో మంత్రి లోకేశ్‌తో పాటు పలువురు రాష్ట్ర మంత్రులతో ఆయన భేటీ అయ్యారు. దేశవ్యాప్తంగా ఆరెస్సెస్ చేపట్టిన కార్యక్రమాలు, సంస్థ విశిష్టతను ఈ సందర్భంగా వివరించారు. రామ్ లాల్‌ను మంగళగిరి శాలువాతో మంత్రి లోకేశ్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మంత్రులు కె.అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ఎన్ఎండీ ఫరూఖ్, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, ఎస్.సవిత, కొండపల్లి శ్రీనివాస్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డోలా బాల వీరాంజనేయస్వామి, సత్యకుమార్ యాదవ్, ఆనం రాంనారాయణ రెడ్డి, కొలుసు పార్థసారథి, వాసంశెట్టి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



## జగన్ నిరూపిస్తే.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తా

- జగన్ అసెంబ్లీకి వస్తే అన్ని వాస్తవాలు బయటపెడతా
- భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి

**ఉదయం, అమరావతి :**

అరటి పంటకు గత ఐదేళ్లలో బీమా చెల్లించినట్టు జగన్ నిరూపిస్తే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానని.. నిరూపించకపోతే ఆయన రాజీనామా చేస్తారా? అని తెదేపా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి సవాల్ విసిరారు. జగన్.. పులివెందుల రైతుల వెన్ను విరిచాడని మండిపడ్డారు. 2019-24 మధ్య రాయలసీమకు అదనంగా ఒక్క ఎకరాకు నీరు ఇచ్చినట్లు జగన్ చూపగలరా అని ప్రశ్నించారు. త్వరలోనే అరటి రైతుల సమస్య పరిష్కారమవుతుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు. 2019-24 మధ్య రైతు ఆత్మహత్యలు ఎక్కువగా ఎందుకు జరిగాయో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పంట విస్తీర్ణం పెరిగి, ఉత్తరాది నుంచి ఎక్కువ దిగుబడి రావటం కారణంగా అరటి రైతులు తాత్కాలిక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. జగన్ అరాచకాల వల్లే పులివెందుల బనానా ప్రాసెసింగ్ యూనిట్ మనుగడలోకి రాలేదని చెప్పారు. జగన్ అసెంబ్లీకి వస్తే అన్ని వాస్తవాలు బయటపెడతామన్నారు.





## భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగం

- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- సంవిధాన్ సదన్‌లో రాజ్యాంగ దినోత్సవం
- పలు భాషల్లో రాజ్యాంగ ప్రతులు విడుదల

**న్యూఢిల్లీ :** భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన తేదీకి గుర్తుగా ఏటా నవంబరు 26న 'జాతీయ రాజ్యాంగ దినోత్సవం'గా నిర్వహిస్తున్నారు. ఇందులోభాగంగా బుధవారం సంవిధాన్ సదన్ (పాత పార్లమెంటు భవనం)లోని చారిత్రక సెంట్రల్ హాల్‌లో ఈ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నేతృత్వం వహించారు. ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఉభయసభల్లో ప్రతిపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ తదితరులు... మిగతా 12వ పేజీలో..



## కొల్లేరులో విదేశీ అతిథుల సందడి

- విదేశీ పక్షులతో కొత్త కళ
- శీతాకాలంలో విడిది పక్షుల సందడి
- ఎటు చూసినా పక్షుల కిలకిలరావాలే
- అక్టోబరు నుంచి మార్చి చివరి వరకు కనువిందు

12

వుదయం



# అవగాహన, ఆచరణతోనే రాజ్యాంగ స్ఫూర్తికి విలువ




ఆత్మకూరు నవంబరు 26వ తేదీన వుదయం ప్రతినిధి మనం భారత రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. రాజ్యాంగ సభ స్వతంత్ర భారతదేశానికి రాజ్యాంగం ముసాయిదాని 1949 నవంబరు 26న ఆమోదించింది. రాజ్యాంగాన్ని నిర్మించడానికి బ్రిటీష్ పాలనలోనే ఒక రాజ్యాంగ సభను ఏర్పాటు చెయ్యటం ఒక గొప్ప ముందడుగు. స్వతంత్ర సమరయోధులు, న్యాయ నిపుణులు, మేధావులు సభ్యులుగా వున్న రాజ్యాంగ సభ 1946 డిసెంబరు 9వ తేదీన మొదటిసారి సమావేశమైంది. తరువాత 1083 రోజుల పాటు పనిచేసి, సుదీర్ఘ చర్చలు జరిపి, 1949 నవంబరు 26వ తేదీన మన ముసాయిదా రాజ్యాంగానికి ఆమోదముద్ర వేసుకున్నాము. ముసాయిదా అని ఎందుకు అంటున్నారంటే %-% మన రాజ్యాంగం అమలు లోకి వచ్చింది 1950 జనవరి 26న కనుక. అప్పటివరకు అది ముసాయిదానే. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26ని ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవంగా మనం జరుపు కుంటున్నాం. మన రాజ్యాంగం కేవలం ఒక గ్రంథం కాదు. ఒక ప్రాథమిక చట్టం కూడా కాదు. మన రాజ్యాంగం ప్రజల ఆశలకు, ఆశయాలకు, కలలకు, కోరికలకు ఒక నిర్దిష్టమైన ప్రతిబింబం. ఐదు వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ భూమి మీద పరిపాలన రాజ్యాంగబద్ధంగా జరగాలని మనకి మనం చేసుకున్న మొట్టమొదటి ప్రతిజ్ఞ. ఎన్నో వేల సంవత్సరాలుగా కులం, మతం, లింగం, భాష, ప్రాంతం అన్న సంకుచిత విభేదాలు, వివక్షలతో తన శక్తిని కోల్పోయి విదేశీ దాస్య శంఖలాల్లో బతికిన ఈ భారత భూమి మొట్ట మొదటిసారి ఒక అధునాతన రాజ్యాంగ వ్యవస్థ నిర్మాణం పూర్తి చేసుకున్న శుభదినం నవంబరు 26. మనిషికి, మనిషికి మధ్య అసమానతలను, అడ్డుగోడలను సృష్టించిన ఇదే గొప్ప సనాతన ధర్మం అని నమ్మించిన సామాజిక వ్యవస్థ మనది. ఈ అసమానతల అగాధాలు ప్రజల్లో ఐకమత్యాన్ని నిర్వీర్యం చేశాయి. ఒక జాతిగా నిలబడటానికి, అభివృద్ధిని సాధించ టానికి అడ్డుగోడలుగా నిలిచాయి. ఈ దుస్థితికి సనాతన ధర్మం అనే పేరు తగిలించి ప్రజల్లో దీని పట్ల వ్యతిరేకత రాకుండా జాగ్రత్త పడ్డాయి కొన్ని స్వార్థపర శక్తులు. సనాతన ధర్మం సృష్టించిన అడ్డుగోడలను బద్దలుకొట్టి భారతీ యులందరూ అన్ని విధాలా సమానమైన స్వతంత్ర జాతి అన్న అధునాతన ధర్మాన్ని ఆవిష్కరించిన గ్రంథం మన రాజ్యాంగం. అది ప్రజల విశ్వాసానికి, పాలనా విలువలకి ప్రతిరూపం. మన రాజ్యాంగం కేవలం న్యాయస్థానాలు, న్యాయ మూర్తులు, న్యాయవాదులకు సంబంధించిన వ్యవహారం కాదు. సింధూనది నాగరికత నుంచి నేటివరకు సుదీర్ఘ చరిత్ర కలిగిన భారతీయులు స్వతంత్ర జాతిగా అవతరించిన నేపథ్యంలో– మొట్టమొదటిసారి ప్రాథమిక హక్కులను ఏర్పాటు చేసుకొని, పరిపాలన ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలని దేశ ప్రజలు యావత్తూ ప్రమాణం చేసుకున్న ఒప్పంద పత్రం మన రాజ్యాంగం. విదేశీ పాలనలో జరిగిన అపారమైన సామాజిక, ఆర్థిక నష్టాన్ని, వనరుల దోపిడీని అధిగమించి, సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించి, మన జాతిని ఏకతాటిన అభివృద్ధి పథంలో నడిపించడానికి మనం ఏర్పర్చుకున్న అధునాతన భారత రాజ్యాంగం. వివిధ ప్రజాస్వామిక దేశాల్లో అమలులో వున్న రాజ్యాంగాలను పరిశీలించి, వాటిలో వున్న మంచి విషయాలను సేకరించి మన రాజ్యాంగంలో అంతర్భాగంగా చేసుకున్నాము. మనం ఎన్నో వందల ఏళ్ళు రాజులు రాజుల పాలనలో బతికాము. రాజు ఇష్టమే చట్టం, అభీష్టమే పాలనా విధానం. రాజు అభిప్రాయమే అంతిమ తీర్పు. రాజు మంచివాడైతే ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. చెడ్డవాడైతే ప్రజలు మగ్గిపోయారు. అలాంటి దుష్టపాలన నుంచి రాజు మరణించ్చువరకు విముక్తి లేదు. రాజు మరణానంతరం ఎవరు పగ్గాలు చేపడతారనేదానికి ఒక నిర్దిష్టమైన విధానం లేదు మన చరిత్రలో. రాజప్రసాదంలో బలవంతులు చేసిన పన్నాగాలు, వేసిన ఎత్తుగడలతో రాజ్యాధికారం దక్కించుకున్న సందర్భాలు ఎన్నో. బలవంతుడికి సేనాధిపతులు, సైనికులు జై కొట్టారు తప్ప ఇదేమి పద్ధతని అడిగిన దాఖలాలు చరిత్రలో ఎక్కడా కనిపించవు. ఎందుకంటే బలం ఉన్నవాడితే అప్పట్లో రాజ్యం కనుక. ప్రజాభీష్టం మేరకు ప్రభుత్వాలు ఏర్పడడం ప్రజాస్వామిక పద్ధతి. ఆ విధానాన్ని మన రాజ్యాంగం అనుసరిస్తూ, స్పష్ట పరిచింది. పార్లమెంటు, అసెంబ్లీలు చేసే చట్టాలుగానీ, ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలుగానీ రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలి అన్న విధానాన్ని పాటిస్తున్నాం. పరిపాలన ప్రజాస్వామ్య బద్ధంగా సాగాలని, ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీగా వుండాలని, ప్రజలు ఎన్నుకున్న చట్టసభలకు పాలకులు సమాధానం చెప్పాలని, చట్టసభల విశ్వాసం ఉన్నంతవరకే పాలకులు అధికారంలో ఉంటారని మనం రాజ్యాంగంలో సుస్పష్టంగా పొందుపరుచుకున్నాము. కానీ, నేడు జరుగుతున్నదేమిటి? రాజ్యాంగం ప్రజల బతుకులను తీర్చిదిద్దే ఆయుధం అన్న సత్యం మరుగున పడింది. రాజ్యాంగం పాలక పార్టీల చేతిలో కీలుబొమ్మలా మారిపోయింది. రాజ్యాంగ వ్యవస్థలు నిర్వీర్యమైపోయాయి. న్యాయస్థానాలు చోద్యం చూస్తున్నాయిగానీ, స్పందించవలసిన రీతిలో స్పందించటం లేదు అన్న అభిప్రాయం ప్రజల్లో నెలకొంది. ఇటీవల సుప్రీంకోర్టు బిల్లుల విషయంలో గవర్నరు వద్ద కాలయాపన మీద వెలువరించిన తీర్పు విస్మయం కలిగించింది. శాసనసభ ఆమోదంతో తమ వద్దకు వచ్చిన బిల్లులకు అనుమతి ఇచ్చే విషయంలో రాష్ట్రపతి కానీ, గవర్నర్లు కానీ ఎన్ని సంవత్సరాలైనా నిర్ణయం తీసుకోకుండా ఉండటాన్ని సమర్థించటం విడ్డూరంగా ఉంది. ఈ తీర్పు రాజకీయ ప్రేరేపణతో చేసే కాలయాపనకు ఆమోదముద్ర వేసినట్లే కదా! సమాజంలో జరుగుతున్న అకృత్యాలను ఎలుగెత్తి చూపాల్సిన ప్రధాన మీడియా సంస్థలు తమ వ్యాపార ప్రయోజనాల కోసం పత్రికా స్వేచ్ఛని ఫణంగా పెట్టి పాలకుల ముందు మోకరిల్లుతున్న పరిస్థితిని మనం అనునిత్యం చూస్తున్నాం. ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు అయిన ఎన్నికల ప్రక్రియ ధన ప్రవాహంతో కలుషితమై పోయింది. గెలుపు గుర్రాలను బరిలోకి దింపే నెపంతో ఎన్నికలను రాజకీయ పాటీలు కలుషితం చేస్తుంటే, కొంతమందైనా ఓటర్లు కులం, మతం, ధనం వంటి ప్రలోభాలకు ఓటును తాకట్టు పెట్టటం రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధమే. రాజ్యాంగం పట్ల ప్రజలు తమ బాధ్యతను గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది.

ఈ స్ఫూర్తి ప్రజల ఆలోచనా విధానంలో అంతర్లీనం కావాల్సిన అవసరం ఎంతైనా వుంది. రాజ్యాంగం పట్ల, రాజ్యంగంలో పొందు పరుచుకున్న స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం వంటి అంశాలు ప్రజల ఆలోచనల్లో జీర్ణం అవ్వాలి. రాజ్యాంగం హక్కులను కల్పించే పుస్తకం మాత్రమే కాదు, మన ప్రాథమిక బాధ్యతలను గుర్తు చేసే గ్రంథం కూడా. అందుకే రాజ్యాంగం పట్ల సమాజంలో అన్ని వర్గాలవారికి అవగాహన కలగాలి. ఈ అవగాహనతోనే పాలకుల పనితీరును సరిగ్గా అంచనా వేయగలం. ఎవరిని గద్దెపై ఉంచాలో, ఎవరిని దించాలో సరిగ్గా నిర్ణయించుకోగలం. అందుకే రాజ్యాంగ దినోత్సవాన్ని ఒక రోజుతో ముగిసే వేడుకగా మిగిలిపోకుండా నిరంతరం మన మదిలో మెదిలేలా చర్యలు చేపట్టాలి. కాలేజీలు, విశ్వవిద్యాలయాలు నిర్వహించే అన్ని కోర్సుల్లో రాజ్యాంగాన్ని ఒక పాఠ్యాంశంగా చేర్చాలి. పాఠశాలల్లో పసిపిల్లలచేత ప్రమాణం చేయించి చేతులు దులుపుకునే ప్రహసనంగా మార్చకూడదు. ఈ సందర్భాన్ని. రాజ్యాంగంలోని ప్రధాన అంశాలైన పీఠిక, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక బాధ్యతలను పాఠ్యాంశాలుగా చేర్చాలి. వీటిమీద ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు శిక్షణ ఇవ్వాలి. ఇంజనీరింగ్, మెడిసిన్, మేనేజిమెంట్ లాంటి ఉన్నత చదువుల్లో కూడా రాజ్యాంగ పరమైన అంశాలను బోధించాలి. మన రాజ్యాంగం జాతి మొత్తాన్ని ఒక తాటిమీదకు తీసుకొచ్చే ఐక్యతా రాగం కావాలి. మనల్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే మార్గదర్శి మన రాజ్యాంగం అన్న నిజాన్ని నెమరువేసుకునే సందర్భం కావాలి ఈ రాజ్యాంగ దినోత్సవం. అప్పుడే ఈ వేడుకకు ఒక అర్థం, పరమార్థం ఉంటాయి.

# వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయం పండుగ లా జరిగింది

- ➢ రైతుల గోడు పట్టని చంద్రబాబు ప్రభుత్వానికి బుద్ధి రావాలి
- ➢ 18 నెలలు గడుస్తున్న బనానా కోల్డ్ స్టోరేజ్ ఇంకా పనిచేయడం లేదు
- ➢ కరెంటు చార్జీలు కట్టాల్సి వస్తుందని కోల్డ్ స్టోరేజ్ ని ఆపివేశారు
- ➢ కరోనా సమయంలో అరటి రైతులను ఆదుకున్న ఘనత వైకాపాదే

**–అరటి తోటలు పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్న మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి**



పులివెందుల, నవంబర్ 26, (వుదయం ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వ హయాంలో వ్యవసాయం ఒక పండుగలా జరిగిందని ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం ఆ వ్యవసాయాన్ని దండుగ లా మారుస్తుందని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పులివెందుల పర్యటనలో భాగంగా ఆయన వైసీపీ కార్యకర్తలు నాయకులతో పార్టీ కార్యక్రమాలపై చర్చించారు .అనంతరం పలు శుభకార్యాలలో పాల్గొని బ్రాహ్మణపల్లి నల్లపురెడ్డి పల్లె సమీపంలోని అరటి తోటలను పరిశీలించి రైతుల సమస్యలను అని తెలుసుకున్నారు. ఎకరా అరటి పంటకు ఎంత పెట్టుబడి పెట్టారని , దిగుమతులు ఏ విధంగా ఉన్నాయని , ప్రస్తుతం టన్ను అరటికాయలు ధరలు ఎలా ఉన్నాయి అని రైతులను అడిగి తెలుసుకున్నారు. కనీసం అరటికాయలను కొనుగోలు చేసే వ్యాపారులు ముందుకు రాలేదని , టన్ను వేయి రూపాయల కంటే అడిగేవారు లేరని రైతులు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డితో తమ సమస్యలను ఏ కరువు పెట్టుకున్నారు. అనంతరం రైతుల కోసం నిర్మించిన అరటి కోల్డ్ స్టోరేజీని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఆయన విలేకరులతో మాట్లాడుతూ అరటి రైతులు ప్రస్తుతం ధరలు లేక అరటి గెలలు తోటలలోని మాగుతున్నాయని దీనివల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా ఉండేందు కోసమే ఈ ప్రాంతంలో అరటి కోల్డ్ స్టోరేజ్ని గత వైకాపా ప్రభుత్వంలో నిర్మించామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంట్ ఛార్జీల పేరుతో కోల్డ్ స్టోరేజ్ ని మూసివేయడం అత్యంత దారణమన్నారు. ,వైసీపీ హయంలో వ్యవసాయాన్ని పండుగలా జరిపాం కానీ కూటమి ప్రభుత్వంలో అంతా తిరోగమనమే అన్నారు. 18 నెలల్లో ప్రకృతి కారణంగా 16 సార్లు రైతులు పంటలు నష్టపోయినా ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాల్సి ఉన్నా ఇచ్చింది బోడి సున్నా అన్నారు. కనీసం తగ్గించి. అయినా ఇస్తారు అనుకుంటే అది కూడా లేదన్నారు. కరువు, వర్షాల కారణంగా నష్టపోతే.. ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వకుండా ఎగ్గొడుతున్నారన్నారు. ఈ క్రాప్ చేసి, 84 లక్షల మంది రైతులకు. ఉచిత బీమా ఇచ్చి హక్కు కల్పించామని,ఇప్పుడు వాటిని చంద్రబాబు రద్దు చేసి. కేవలం 18 లక్షల మందికే ప్రయోజనం కల్పిస్తున్నారనీ ,మిగిలిన రైతుల పరిస్థితి ఏమిటన్నారు. మరోవైపు చంద్రబాబు పుణ్యాన ఎరువులను బ్లాక్ లో కొనే దుస్తితి వచ్చిందన్నారు. పెట్టుబడి ఖర్చులు పెరిగాయనీ ,రైతులకు సహాయంగా 13,500 రైతుకు ఇస్తూ పంట సమయానికి క్రమం తప్పకుండా రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. అన్నదాత సుఖీభవ పేరుతో పీఎం కిసాన్ తో సంబంధం లేకుండా 20 వేలు ఇస్తానని చెప్పి 19 వేలు మాత్రమే చంద్రబాబు నాయుడు ఇచ్చారన్నారు. ఈ కుటుంబంలో ప్రతిదీ దళారుల పాలు చేస్తూ వారితో కుమ్మక్కై రైతులను మోసం చేశారనీ ,ఏ పంటకు గిట్టు బాటు ధర రాని పరిస్థితి.. సీఎం యాప్ పేరుతో బటన్ నొక్కి. వైకాపా ప్రభుత్వం రైతు భరోసాలో జమ చేసామన్నారు. రైతులను పట్టించుకోక పోతే మరో గొప్ప ఉద్యమం చేస్తామన్నారు .ఫీజు రీయింబర్స్ మెంటు ఇవ్వడం లేదు 4900 కోట్లు బకాయి ఉంది..200 కోట్లు వసతి దీవెన బకాయి ఉందనీ విద్యార్థులను కూడా పట్టించుకునే పరిస్తితి లేదన్నారు. ఈ రాష్ట్రంలో ఎవరు సంతోషంగా ఉన్నారని అడుగుతున్నా..మెడికల్ కాలేజీలను అమ్మేస్తున్నారు..మద్యం, ఇసుక, క్వార్జ్, అమరావతి భూములు ప్రతి ఒక్కటే అమ్మేస్తున్నారన్నారు. రాష్ట్ర ఖజానాను లూటీ చేస్తున్నారనీ,చంద్రబాబు మేలుకొక పోతే తీవ్రమైన ఉద్యమం చేస్తామని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎస్వి సతీష్ కుమార్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వైయస్ మనోహర్ రెడ్డి లతోపాటు రైతులు నల్లపురెడ్డి పల్లె బలరామిరెడ్డి అజ్జు గుట్ట భాస్కర్ రెడ్డి బ్రాహ్మణపల్లి కౌన్సిలర్ మహేశ్వర్ రెడ్డి రామచంద్రారెడ్డి రసూల్ వైకాపా ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు రెండు, మూడు రకాల పంటలను సాగు చేయాలి

- ➢ ఉయ్యాలవాడ గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్
- ➢ పంచ సూత్రాలను గురించి వివరించిన జిల్లా కలెక్టర్
- ➢ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.



కర్నూలు, నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) : ప్రకృతి వ్యవసాయం తో తక్కువ ఖర్చు, ఎక్కువ లాభాలు ఉంటాయని, రైతులు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. బుధవారం ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో ఏర్పాటు చేసిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్ళి, పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం సమావేశంలో పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రి సందేశాన్ని అందించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైతన్నా మీకోసం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రైతుల సమస్యలను తెలుసుకొని, వారికి ప్రభుత్వం తరుపున తగిన సహకారం అందించడం అని తెలిపారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రి టెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు గురించి ఈ కార్యక్రమంలో వివరించడం జరుగుతోందన్నారు. డ్రిప్ ఇరిగేషన్ చేయడం ద్వారా ఉన్న నీటిని వృధా కాకుండా పొదుపుతో నీటిని వాడుకోవచ్చని, డ్రిప్ ఇరిగేషన్ కు ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ రైతులకు వంద శాతం సబ్సిడీ అందిస్తుందన్నారు.. ఇతరులకు 90 శాతం సబ్సిడీ ఉందన్నారు.. నీటి సౌకర్యం ఉన్న భూముల్లో డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. డిమాండ్ కు అనుగుణంగా రైతులు పంట సాగు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మొన్న సైక్లోన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రకృతి వ్యవసాయం చేసిన పంటలు ఎక్కువ సంఖ్యలో నష్టం జరగలేదని, ప్రకృతి వ్యవసాయం తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందుతాయని, రసాయనాలు వాడకపోవడం వలన భూమి సారవంతంగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న మహిళా రైతు రాజకుమారి ని స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రెండు ఎకరాల భూమి ఉన్న రైతు కూడా రెండు మూడు రకాల పంటలు సాగించాలని తెలిపారు. వాటితోపాటు పాడి పరిశ్రమ పశువులను పెంచడం ద్వారా ఆదాయం తో పాటు ప్రకృతి వ్యవసాయం చేయడానికి కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. . రైతులు పండించిన పంటలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు వీలుగా చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో కోల్డ్ స్టోరేజ్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ల ఏర్పాటు పై ప్రభుత్వంనికి నివేదికలు పంపించామని, పురోగతి లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రతి రైతు తప్పనిసరిగా సాయిల్ టెస్టింగ్ చేయించుకుని ఏ పంట అవసరమో ఆ పంటలను వేయాలని సూచించారు. రైతన్నా మీకోసం కార్యక్రమంలో రైతులు తెలిపిన సమస్యలను అగ్రికల్చర్ అసిస్టెంట్లు నమోదు చేస్తారని, వాటిని విపులంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఇంటి, ఇంటికి వెళ్లి కరపత్రాలను అందజేసి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజ్యాంగ పీఠికను చదివి పౌరులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి రాజ కృష్ణా రెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి హేమంత్ కుమార్, ఓర్వకల్లు తహసిల్దార్ విద్యా సాగర్ , తదితరులు పాల్గొన్నారు..

# కార్పొరేట్లకు సంపద పంచుతూ కార్మికులను రైతులను నడ్డి వీరుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

♦ రైతు కార్మిక సంఘాల విమర్శ




కర్నూలు నవంబర్ 26 (వుదయం ప్రతినిధి): కేంద్రంలో ఉన్నబిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడులను అమలు చేయడాన్ని నిరసిస్తూ, 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని,మరియురైతాంగ ఉద్యమ సందర్భంగా రైతులు పండించిన పంట కు మద్దతు ధర చట్టం చేయాలని ప్రధాన డిమాండ్లతో కేంద్ర కార్మిక సంఘాలు కిసాన్ సంయుక్త మార్చ ఆధ్వర్యంలో తలపెట్టిన దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా నేడు కర్నూల్ లోని ఆర్ఎస్ రోడ్డు నుండి వందల వందలాది మంది కార్మికులు రైతులు తో ప్రదర్శన నిర్వహించి రైల్వే స్టేషన్ ముందు ఏఐటియుసి నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ సిఐటియు నగర కార్యదర్శి నరసింహులు అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. ము నెప్ప, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. అంజిబాబు ఐ ఎన్ పి సి జిల్లా అధ్యక్షులు భక్తకన్న ఏఐయుటియుసి జిల్లా కార్యదర్శి ఎం నాగన్న ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి పంపన్న గౌడ్ కే రామకృష్ణ ఏకే ఐఎంఎస్ జిల్లా నాయకులు వెంకటస్వామి హరీష్ కాంగ్రెస్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరై ప్రసంగిస్తూ భారతదేశ కార్మిక వర్గం త్యాగాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలని దేశ సంపదను కొల్లగొడుతున్నటువంటి కార్పొరేట్లకు పెట్టుబడిదారులకి సంపదను పంచడానికి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ల కోడలు తీసుకొచ్చి కార్మికుల నడ్డి విడిచిందని వారు విమర్శించారు. ఈ నాలుగు లేబర్ కోడలు వలన దేశంలో ఉన్నటువంటి కార్మిక వర్గం యూనియన్ల ద్వారా యజమానులతో జీతాల పెంపు, పని భద్రత, హక్కుల కొరకు బేరసారాలు నిరసనలు ఆందోళనలు సమ్మెలు చేసేటువంటి హక్కులను కోల్పోయి యజమాని దయాదక్షిణలపై ఆధారపడేటువంటి బానిస వ్యవస్థను తీసుకొస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 135 సంవత్సరాల క్రితం అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మికుల చిందించినటువంటి రక్తం ద్వారా సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానానికి తూర్పు పొడుస్తూ 12 గంటల పని విధానాన్ని తీసుకువచ్చి కార్మికుల శ్రమను దోచుకునేందుకు పాలక ప్రభుత్వాలు పెట్టుబడుదారులు కుట్రలు పండుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే అందుకే నాలుగు లేబర్ కోడులను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేసేందుకు కార్మికులు ఉద్యోగులు పోరాటాలకు, త్యాగాలకు,సిద్ధం కావాలని బలిదానాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతాంగ ఉద్యమ సందర్భంగా దేశ ప్రధాని రైతాంగానికి క్షమాపణ చెప్పి రైతుల పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టాన్ని అమలు చేస్తానని, ఉద్యమ సందర్భంగా చనిపోయినటువంటి రైతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లిస్తానని, అకారంగా రైతులను చంపినటువంటి బిజెపి మంత్రి కుమారునికి చట్టపరం శిక్షిస్తామని ఇచ్చిన హామీ లు ఐదు సంవత్సరాలు గడిచినప్పటికీ అమలకు నోసుకోలేదని తక్షణమే రైతాంగ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు అంతేకాకుండా ట్రంప్ విధించినటువంటి టారిఫ్ల వలన ఈ దేశంలో ఉన్నటువంటి టెక్స్టైల్ రైతాంగానికి ఆక్వా రైతులకు జరుగుతున్న నష్టాన్ని నివారించాలని అదేవిధంగా అమెరికా దేశం నుండి పాల ఉత్పత్తులను పత్తి ఉత్పత్తులను అనుమతించరాదని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎన్ లెనిన్ బాబు,నగర నాయకులు బి.వెంకటేష్ , టి. రామాంజనేయులు ఈశ్వర్ ఆర్ కృష్ణారెడ్డి, నల్లన్న పురుషోత్తం రేణుక,రైతు సంఘం నాయకులు డి శ్రీనివాసరావు రాముడు ఆటో యూనియన్ నాయకులు రాము నాగరాజు గణేష్ ఖాదర్,సిఐటియు నగర్ నాయకులు గోపాల్ సాయిబాబా యేసు సవరప్ప బిఎస్ఎన్ఎల్ నాయకులు మహేశ్వర్ రెడ్డి ఏఐబిఏ నాయకులు నాగరాజు శివకృష్ణ ఇన్సూరెన్స్ యూనియన్ నాయకులు రఘు మెడికల్ రిప్స్ యూనియన్ నాయకులు శర్మ తదితరులు నాయకత్వం వహించారు.

# వర్షం వస్తే రోడ్లన్నీ బురదమయం నిత్యం సమస్యలతో ప్రజలు సతమతం

♦ పట్టించుకోని అధికారులు



కడప, నవంబర్ 26, (వుదయం ప్రతినిధి): పేరుకే నగరం, శివారు కాలనీలలో మౌలిక వసతుల మాట అటు ఉంచితే, కనీస వసతుల కల్పనకు దూరం, దూరం. వేసవిలో వీధుల రోడ్లు దుమ్ము, దూళి మయం. వర్షాలు కురిస్తే బురదమయం. కాలనీలు పరికించి చూస్తే నగరం మేడిపండు చందం, ఇది నగ్న సత్యం. వివరాల్లోకెళితే నగర శివారులో వెలసిన కాలనీల పరిస్థితి దయనీయం. అందులో ఉక్కాయ పల్లి లే అవుట్ లో వెలసిన వైఎస్ఆర్ కాలనీ ఒకటి. ప్రభుత్వాలు మారినా ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోక, సమస్యలతో కొట్టుమిట్టాడుతుంది. గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో కాలనీకి ప్రధాన రోడ్డు బైపాస్ నుండి సీసీ రోడ్డు ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంది. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అదే తరహాలో ప్రధాన రోడ్డుకు ఉత్తర వైపు వీరి కి సీసీ రోడ్డు గత నెలలో ఏర్పాటు చేసింది. ఇలా ఒక్కో పార్టీ అధికారంలోకి వస్తే కాసింత అభివృద్ధి ముక్కు బడిగా చేయడం పరిపాటిగా మారినట్లుంది. ఐదేళ్లకు ఒక వీధిలో సీసీ రోడ్డు ఏర్పాటు అయితే ఎన్ని ఏళ్లకు పూర్తిస్థాయిలో కాలనీ వాసులకు వసతులు కల్పించబడతాయో అన్న అనుమానాలు కలగక మానదు. వీధుల్లోనే రోడ్లన్నీ వర్షం వచ్చి వెలసి నెలలు గడిచిన నిలిచిన నీరు రోడ్లపై గుంతల్లో ఇంకక నిలువ ఉండడం, కాలు తీసి కాలు పెట్టే అందుకు వీలు లేనందు విధంగా బురదమయంగా మారడంతో రాకపోకలకు ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. గత్యంతరం లేక ఉండక తప్పడం లేదని, నడకే కష్టం, వాహనాలు వస్తే మరో వాహనం లాగాల్సిన దుస్థితి లో రోడ్ల పరిస్థితి ఉందని స్థానికులు పెదవి విరుస్తున్నారు. నివాసాల్లోని వృధా నీరు తొలగేందుకు మురుగు కాలువలు లేనందున ఎక్కడపడితే అక్కడ కాళీ జాగాల్లో చేరిన మురుగునీరు దుర్గంధం వెదజల్లుతుంది. వర్షాలు కురియడంతో పలు వీధుల్లో నడిచే అందుకు లేకుండా పిచ్చి మొక్కలతో రోడ్లు, ఖాళీ జాగాలు అడవిని తలపిస్తున్నాయి. అపరిశుభ్రతల వల్ల దోమలు విపరీతంగా ఉన్నప్పటికీ నియంత్రణకు ఏమాత్రం చర్యలు చేపట్టడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కాలనీలో నిద్ర చేస్తే మా బాధలు తెలుస్తాయని, ఒక్క నీటి సరఫరా, విద్యుత్తు తప్ప ఏం వసతులు కల్పించారని ప్రశ్నిస్తున్నారు. రోడ్లపై ఏర్పడిన గుంతల్లో నీరు నిలువ లేకుండా గుంతలను మట్టితో చదును చేసిన కాసింత సౌకర్యంగా రోడ్లు మారతాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అసౌకర్యాల నడుమ కొట్టుమిట్టాడుతున్న కాలనీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, కనీస వసతులు కల్పించాలని కాలనీల ప్రజలు కోరుతున్నారు.

# నిర్మాణ దశలో ఆగిపోయిన కడప ఉక్కు, కడప బెంగళూరు రైల్వే లైన్ లను పూర్తి చేయాలి

- ➤ మెడికల్ కళాశాలను ప్రయివేట్ పరం చేయడం ఆపాలి
- ➤ ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కడప ప్రెస్ క్లబ్ లో ఈ నెల 30 న రౌండ్ టేబుల్ సమావేశం
- ➤ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు హాజరు కావాలని ఆహ్వానం పలికిన ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డిఎం ఓబులేసు యాదవ్



కడప, నవంబర్ 26, (వుదయం ప్రతినిధి): నిర్మాణ దశలోనే ఆగిపోయిన, రాయలసీమ ప్రాంత అభివృద్ధి లో తలమాణికంగా వుండాల్సిన కడప ఉక్కు పరిశ్రమ, కడప బెంగళూరు రైల్వే లైన్ పూర్తి చేయాలని వైద్య విద్యను ప్రయివేట్ పరం చేయడం ఆపాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డిఎం ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం కడప నగరం లో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ ని, నాయకులు రామ్మోహన్,అన్వేష్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కామునూరు శ్రీనివాసులు రెడ్డి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి కుమార్, సంఘ సేవకులు సలవుద్దీన్, షైక్ దస్తగిరి, మీడియా నేత సుధీర్ అపుస్మా జిల్లా నాయకులు మేషక్ బాబు, పోలి వెంకట సుబ్బయ్య, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు రఘు, ప్రధాన కార్యదర్శి జకరయ్య డివైఎఫ్ఐ కడప నగర కార్యదర్శి విజయ్ తదితరులను కలిసి ఆదివారం జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డి. యం.ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ కడప జిల్లా అభివృద్ధి లో కీలకంగా వుండాల్సిన కడప ఉక్కు పరిశ్రమ, కడప బెంగళూరు రైల్వే లైన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలా నిర్లక్ష్యం, చిన్నచూపు వలన దశబ్దాలు గడుస్తున్నా శిధిలావస్థలో ఆ ప్రాజెక్ట్ కనిపిస్తిన్నాయన్నారు.ప్రభుత్వాలు మారిన ప్రతిసారి శంఖస్థాపనాలకు, హామీలకు పరిమితం అవుతున్నారని, ప్రజలు ఉద్యమాలు చేస్తున్నరానే ఉద్యేశ్యం తో తప్ప ప్రభుత్వాలకు ఇంకేం లేదన్నారు. ఇక్కడున్న యువత చదువుకున్నావారు ఇతర ప్రాంథాలకు ఉద్యోగ ఉపాధి అవకాశలకోసం వలస వెళ్లిన వీళ్లకు అవసరం లేదని, ఇక్కడే చాలీచాలని జీతాలతో ఉద్యోగాలు చేస్తున్న యువత గురుంచి పట్టించుకోరాన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా వైద్య విద్యను ప్రయివేట్ పరం చేయాలానే రాష్ట్ర ప్రభుత్వం పిపిపి విధానం తెచ్చిన్నాడని, ఇది పక్కగా వైద్య విద్యను ప్రయివేట్ వాళ్లకు దోచిపెట్టడానిమీ కుట్ర అన్నారు. అదేవిధంగా వైద్యం కూడా ఈ విధానం ద్వారా ప్రయివేట్ పరం అయ్యి ప్రజకు అందుబాటులో లేకుండా పోతుందని అన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



ప్రొద్దుటూరు, నవంబర్ 26, (వుదయం ప్రతినిధి): ప్రొద్దుటూరు ఆర్టీసీ బస్టాండ్ లో బుధవారం ఘనంగా రాజ్యాంగం ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులు భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వక్తలు మాట్లాడుతూ నవంబర్ 26 1949 భారత రాజ్యాంగ సభ ద్వారా రాజ్యాంగం ఆమోదించబడిందని తెలిపారు. ఈ రాజ్యాంగం అతి పెద్ద పొడవైన లిఖిత రాజ్యాంగంగా ప్రసిద్ధి చెందినదన్నారు. కాబట్టి భారత రాజ్యాంగ దినోత్సవంగా దేశ ప్రజలు తెలుసుకోవాలన్నారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ ఆమోదించింది అయితే అమలులోకి రావడం మాత్రం 1950 జనవరి 26న జరిగిందన్నారు.దానిని రిపబ్లిక్ డే(గణతంత్ర దినోత్సవం) అంటారు. కాని ఆమోదించిన రోజు నవంబర్ 26న భారత ప్రభుత్వం 2015 నుంచి రాజ్యాంగ దినోత్సవం గా ప్రకటించింది. అయితే ఆరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ సభలో కీలక ప్రసంగాలు చేశారు. భారత ప్రజలు సామాజిక ఆర్థిక రాజకీయ ప్రజాస్వామ్యం పొందాలి అన్నారు. హక్కుల కంటే బాధ్యతలు కూడా ముఖ్యమే అన్నారు. ప్రజాస్వామ్యం కేవలం ఓటు వేయడమే కాదు అది జీవన విధానం అన్నారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్టోర్ ఎస్ ఎస్ జి బాలయ్య, సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుబ్బమ్మ ,వై.ఆర్.కే రెడ్డి, ఎంపీ రావు, నాగన్న, రాంబాబు, శేఖర్, రాజు, రమణ, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# చల్లా రాజగోపాల్ యాదవ్ మరియు నూతన పట్టణ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

♦ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి



కడప,నవంబర్ 26 (వుదయం ప్రతినిధి): జిల్లా ప్రొద్దుటూరులో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడిగా చల్లా రాజగోపాల్ యాదవ్, అలాగే నూతన పట్టణ కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమం బుధవారం స్థానిక ప్రొద్దుటూరు పట్టణం నందు టీటీడీ కళ్యాణ మండపం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డ, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్తగా అధ్యక్షుడి బాధ్యతలు స్వీకరించిన చల్లా రాజగోపాల్ యాదవ్ ని, అలాగే కొత్త కార్యవర్గాన్ని శ్రీనివాసరెడ్డి అభినందించారు. పార్టీ బలోపేతం, కార్యకర్తల సమన్వయం, ప్రజా సమస్యల పరిష్కారం వైపు మరింత చురుకైన నాయకత్వాన్ని ప్రదర్శించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ ఇంటింట ప్రచారం చేసిన చేజర్ల మండల టిడిపి నాయకులు



ఆత్మకూరు రూరల్ చేజర్ల నవంబర్ 26 (వుదయం ప్రతినిది): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు ఆదేశాల,మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి సూచనలు,మేరకుచేజర్ల మండలం ఆదురుపల్లి గ్రామంలో అన్నదాత సుఖీభవ ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు చీర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. తదుపరి నాయకులందరూ గ్రామంలోని ప్రతి రైతు కుటుంబం రైతులను కలుసుకొని, జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలుపరుస్తున్న సమక్షమ పథకాలను ప్రతి రైతును అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రతిగడపకు చేరుకుని రైతులకు కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ మరియు అన్నదాత సుఖీభవ రెండో విడత ప్రయోజనాల గురించి తెలుగుదేశం పార్టీ నాయకులు రైతులకు వివరించి, రైతులు యొక్క నీటిపారుదల విషయం పై, ఎరువుల వాడకం పై, వ్యవసాయ పరికరాలపై అలాగే రెండో విడత అన్నదత సుఖీభవ రైతులకు బ్యాంక్ అకౌంట్లో నగదు పడిందో లేదో మరియు రైతుల యొక్క యోగ క్షేమాలు తెలుసుకున్నారు. తదుపరి గ్రామంలో రైతులకు చనగ విత్తనాలు, యూరియా అగ్రికల్చర్ ఏవో తో కలిసి పంపిణీ చేయడం జరిగింది. జ్ ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ చేజర్ల మండల నాయకులు. కార్యకర్తలు మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు పఠాన్ షాన్వాస్, చవళం జనార్ధన్ పీర్ల వెంకటయ్య, నాశనం పెంచలయ్య, యామాల రవి, కర్లగుంట శేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు

# అనకాపల్లి ఎంపీ రమేష్ నాయుడు తల్లి చింతకుంట రత్నమ్మ మృతదేహానికి

➤ నివాళులు అర్పించిన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు, నవంబర్ 26, (వుదయం ప్రతినిధి): పొట్లదుర్తి గ్రామం అనకాపల్లి ఎంపీ రమేష్ నాయుడు నివాసానికి వెళ్ళి రత్నమ్మ పార్థీవదేహానికి నివాళులర్పించి ఎంపీ రమేష్ నాయుడుకి తమ ప్రగాడ సానుభూతిని తెలియజేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి,తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య,మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర రెడ్డి,ప్రొద్దుటూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పట్నం లక్ష్మణ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మారుతి ప్రసాద్ రెడ్డి,పొలిమేర నవీన్ రెడ్డి పాల్గొన్నారు.

# వాంతులు విరేచనాలతో చికిత్స పొందుతూ భారతి అనే మహిళ మృతి

త్రాగునీరుని శాంపిల్స్ కు తీసుకువెళ్లిన అధికారులు



కమలాపురం, నవంబర్ 26, (వుదయం ప్రతినిధి ) కమలాపురం మండలం ఎర్రగుడిపాడు ఎస్సీ కాలనీలోని మహిళ వాంతులు విరేచనాలతో ప్రొద్దుటూరులోని హాస్పిటల్లో చికిత్స పొందుతూ భారతి 55 అనే మహిళ మృతి చెందారు.మరో ముగ్గురు సుప్రియ35 ప్రభాకర్60 హరి14 కు వాంతులు విరోచనాలు.ఇటీవల గ్రామంలో పర్యటించిన త్రాగునీరుని శాంపిల్స్ కు తీసుకువెల్లిన అధికారులు.కాలనీ వాసుల్లో ఎందుకు ఈ అస్వస్థత ఏర్పడుతుందో అర్థం కాక భయాందోళన చెందుతున్న ఎస్సీ కాలనీవాసులు.

# పత్తి రైతులకు అనుకూలంగా వ్యవహరించండి

➤ జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్



కర్నూలు , నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) :- పత్తి రైతుల కు అనుకూలంగా వ్యవహరించి పత్తి కొనుగోలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ కోరారు. బుధవారం ఉదయం ఆదోని పత్తి మిల్లులో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పత్తి రైతుల పంటలను సిసిఐ వారు ప్రభుత్వ నిబంధనల మేరకు అర్థం చేసుకొని కొనుగోలు చేయాలని వారిని కోరారు. ఈ సంవత్సరం రైతులు అకాల వర్షాలు వల్ల దాదాపు అన్ని పంటలు తీవ్రంగా నష్టపోయారని అందులో పత్తి కూడా ఉన్నదని కావున జిన్నింగ్ మిల్లుల వారు ఈ విషయాన్ని గ్రహించి రైతుల కు అనుకూలంగా వ్యవహరించి కొనుగోలు చేయాలని తెలిపారు .ఈ సందర్భంగా సీసీఐ వారు నిరాకరించిన రంగు మారిన పత్తిని మరియు చెమ్మ చేరిన పత్తిని జాయింట్ కలెక్టర్ కు చూపించారు. సీసీఐ వారు నిరాకరించిన పత్తిని మిల్లు యజమానులు రైతులను ఇబ్బంది పెట్టకుండా తప్పక మంచి ధర ఇచ్చి కొనుగోలు చేయాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ పర్యటనలో ఇన్చార్జి సబ్ కలెక్టర్ కొండయ్య , ఇన్చార్జ్ ఆదోని తాహసిల్దార్ బాబు మార్కెట్ యార్డ్ సెక్రటరీ గోవిందప్ప పాల్గొన్నారు.

# జార్జి కార్పొరేషన్ క్లబ్ లో నూతన జిమ్ సెంటర్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు, నవంబర్ 26, (వుదయం ప్రతినిధి) స్థానిక ప్రొద్దుటూరు పట్టణం టిబి రోడ్డు లోని జార్జి కార్పొరేషన్ క్లబ్ లో నూతన జిమ్ సెంటర్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి.ఈ కార్యక్రమంలో అడిషనల్ పీపీ మార్తల సుధాకర్ రెడ్డి,డాక్టర్ స్వరూప్ కుమార్ డ్డి,రామసుబ్బారెడ్డి,బద్వేలు రవీంద్రనాథ్ రెడ్డి,పాణ్యం నాగముని రెడ్డి,రిటైర్డ్ ఎస్సై ఆంజనేయులు,సుబ్బారెడ్డి, ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 76వ భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలో దళిత నేతలు



పొదలకూరు నవంబర్ 26 (వుదయం ప్రతినిది): పొదలకూరు మండల కేంద్రం. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి నేటికీ 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ శివకృష్ణ గారి అధ్యక్షతలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ శివకృష్ణతో కలిసి గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసి పెంచలయ్య, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు శేషం సుదర్శన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసే నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సురేఖ, వి.ఆర్.ఓ కె.అరుణ, ఆర్ ఐ, జూనియర్ అసిస్టెంట్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



ప్రొద్దుటూరు, నవంబర్ 26, (వుదయం ప్రతినిధి): స్థానిక ప్రొద్దుటూరు పట్టణం పాత బస్టాండ్ దగ్గర ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేల్ మాట్లాడుతూ నేడు భారత రాజ్యాంగం పార్లమెంట్లో ఆమోదించి దాదాపు 76 సంవత్సరాలు అవుతుంది. కావున రాష్ట్ర ప్రజలకి,దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ నేడు భారత రాజ్యాంగం రాసి 76 సంవత్సరాలు అవుతున్న పాలకులు భారత రాజ్యాంగం పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని నేడు దళిత బడుగు బలహీన వర్గాలను అనగద్రొక్కి కుట్ర పడుతున్నారన్నారు అని మండిపడ్డారు. ఇలాంటి అధికారులు గానీ పాలకులు గాని ఇలాంటి దుశ్చర్యలు మానుకోవాలని ఆయన ధ్వజమెత్తారు. నేడు ఈ పాలకుల వలన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆత్మ శోభిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాలమహానాడు రామోజీ వర్గం రాష్ట్ర సమన్వయకర్త మేకల ఓబులేసు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఉల్లి కిరణ్, రాయలసీమ ప్రధాన కార్యదర్శి సుద్ధపల్లి అరుణ్ కుమార్, కడప జిల్లా అధ్యక్షులు సంగటి పుల్లయ్య, జిల్లా యువజన అధ్యక్షులు రామారావు, యేసు రత్నం, సహోదరుడు డానియల్, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని గౌరవించడం మన అందరి బాధ్యత

➤ జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్



కడప, నవంబర్ 26, (వుదయం ప్రతినిధి): ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన దేశాన్ని ఒక తాటిపై నడిపిన ఘనత మన రాజ్యాంగంకే దక్కుతుందని జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ పేర్కొన్నారు.76 వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జిల్లా పోలీసు కార్యాలయం లో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. శ్రీ బి.అర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకుని వారి త్యాగాలను ఈ సందర్భంగా వివరించారు.భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన నవంబర్ 26ను జ్ఞాపకం చేసుకుంటూ ప్రతి సంవత్సరం 'సంవిధాన్ దివస్' పేరిట రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించడం ద్వారా దేశ ప్రజలందరికీ సమాన హక్కులు దక్కాయన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి కె.ప్రకాష్ బాబు , అదనపు ఏ.ఆర్ ఎస్పీ బి.రమణయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగం మనకు హక్కులతో పాటు బాధ్యతను ఇచ్చింది

- ప్రొఫెసర్ ఎం ఎల్ ఎస్ దేవకుమార్
- డి బి ఎస్ లో ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవం



కావలి ,నవంబర్ 26 (వుదయం ప్రతినిధి): భారత రాజ్యాంగ దినోత్సవం ను పురస్కరించుకొని కావలి మద్దూరు పాడులోని డి.బి.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా చేపట్టారు. బుధవారం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపీ ఎడ్యుకేషనల్ బోర్డ్ ఆఫ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ సెక్రెటరీ ప్రొఫెసర్ ఎం.ఎల్.ఎస్ దేవకుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదించబడిన రోజును గుర్తిస్తూ, ప్రతి సంవత్సరం ఈ రాజ్యాంగ దినాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ఆమోదించబడి నీటికి 76 సంవత్సరాలు అయినదని పేర్కొన్నారు. ఈ రాజ్యాంగం మనకు హక్కుల తో పాటు, బాధ్యతలను కూడా ఇచ్చిందని వాటిని మనం బాధ్యతగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ, ఈ రాజ్యాంగాన్ని రచించడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు సమయం పట్టిందని, ఎన్నో దేశాల రాజ్యాంగాలను విపులంగా పరిశీలించి వాటిలోని మంచిని తీసుకుని భారత రాజ్యాంగాన్ని రచించి ఆమోదించడం జరిగిందని పేర్కొన్నారు . ఈ రాజ్యాంగం 1950 జనవరి 26 నుండి అమలులోకి వచ్చి మన దేశం గణతంత్ర రాజ్యాముగ మారింది అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. టి.వి. రావు మాట్లాడుతూ అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగమును రూపొందించి ఆమోదించడం జరిగిందని నేటి భావితర పౌరులు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. పై కార్యక్రమంలో కళాశాల ఏవో జి రమేష్ బాబు, వివిధ భాగాల అధ్యాపకులు సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసిన వైయస్సార్ కార్యకర్త ముల్లా బిలాల్



సింహాద్రిపురం, నవంబర్ 26, (వుదయం ప్రతినిధి): సింహాద్రిపురం మండలంకు చెందిన వైయస్సార్ కార్యకర్త జిల్లా సోషల్ మీడియా కార్య నిర్వాహకుడు ముల్లా బిలాల్ పులివెందుల పర్యటనలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని పార్లమెంట్ సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డిని కలిసి కూటమి ప్రభుత్వం తనపై పెట్టిన అక్రమ కేసు గురించి మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి సంబంధించిన ప్రతి కార్యకర్తకు నాయకునికి ప్రజలకు మేము అండగా ఉంటామని వైయస్ జగన్ మోహన్ రెడ్డి వైయస్ అవినాష్ రెడ్డి అన్నారు.

## సంపాదకీయం

# పేదల విద్యకు.. నిధుల కొరతా?

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఉన్నత విద్య అనేది ఇప్పటికీ ఒక కల. ఆ కలను సాకారం చేయడానికి ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ముఖ్యమైన సంక్షేమ పథకం ఫీజు రీయింబర్స్‌మెంట్. ఇది పుట్టుకతోనే సామాజిక న్యాయానికి పునాదులు వేసిన పథకం. పేద విద్యార్థుల చదువు డబ్బుల కొరతతో ఆగిపోకూడదని, ప్రతిభకు అవకాశాల ద్వారాలు తెరవాలనే లక్ష్యంతో ప్రారంభమైంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో2008లో ప్రారంభమైన ఈ పథకం నేడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఈ పథకం ఆయా రాష్ట్రాల స్వంత పంథాలో నడుస్తోంది. ఈ పథక లక్ష్యం 'విద్య పేదలకు చేరాలంటే, డబ్బు అడ్డంకి కాకూడదు' అందుకే సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో చేరి ఉన్నత విద్య పొందేలా ప్రభుత్వమే ఫీజు భారం భరించాలనే ఆలోచన నుంచి ఇది రూపుదిద్దుకుంది. ఈ పథకం వల్ల లక్షలాది విద్యార్థులు వివిధ ప్రొఫెషనల్ కోర్సుల్లో ప్రవేశం పొందారు. ఈ పథకం వలన ప్రైవేటు కాలేజీలు కూడా వీరికి ప్రభుత్వ భాగస్వామ్య విద్యా కేంద్రాలుగా మారాయి. ఈ రీయింబర్స్మెంట్ వల్ల సమాజంలో కొన్ని గమనించదగ్గ మార్పులు చోటుచేసుకున్నాయి. పేద కుటుంబాల పిల్లలు ఇప్పుడు ప్రొఫెషనల్ కోర్సులు చదవగలుగుతున్నారు. ఉన్నత చదువు కారణంగా వారికి వృత్తి అవకాశాలు లభించి, పేదరికం నుంచి బయటపడి మధ్యతరగతిలోకి రావడం మొదలైంది. చిన్న ఊర్లలో, మారుమూల తండాల్లో, గిరిజన గూడాల్లో కూడా ఉన్నత విద్యపై ఆసక్తి పెరిగింది. పేద అమ్మాయిలను చదివించడంలో తల్లిదండ్రులు ముందుకు వస్తున్నారు. ఇటీవలి సంవత్సరాల్లో ఫీజురీయింబర్స్‌మెంట్ పథకానికి ప్రభుత్వాల నుండి నిధుల విడుదలలో భారీ ఆలస్యం జరుగుతుంది. కాలేజీలకు రెండు, మూడేళ్ల బకాయిలు పెండింగ్‌లో ఉండటం సాధారణమైపోయింది. ఈ పరిస్థితి విద్యార్థులకు, కాలేజీలకు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు తెచ్చింది. ప్రభుత్వ బడ్జెట్ లోటు, ఎన్నికల ప్రాధాన్యతలు మారడం, రుణాల బరువుతో రాష్ట్ర ఆర్థిక స్థితి దెబ్బతినడం, పథకాన్ని సరైన గణాంకాల ఆధారంగా ప్రణాళిక చేయకపోవడం, అధికార యంత్రాంగంలో ఆలస్యం, ఫైల్ ప్రాసెసింగ్‌లో నిర్లక్ష్యం ఈ పరిస్థితికి కారణాలు. దీని ఫలితంగా విద్యార్థులు సర్టిఫికేట్‌లు అందుకోలేక, ఉన్నత చదువులకు దరఖాస్తు చేయలేక, ఉద్యోగాల ఎంపికలో వెనుకబడుతున్నారు.ప్రభుత్వానికి సమాంతరంగా విద్యా సేవ అందిస్తున్న ప్రైవేటు కాలేజీలు ఎందుకు వివక్షకు గురవుతున్నాయి అనేదే ఇప్పుడు ప్రశ్న. ఇవి ప్రభుత్వం కోసం విద్యా భాగస్వాములుగా పని చేస్తున్నాయి. పేద విద్యార్థులకు ప్రభుత్వ పథకాల కింద సీట్లు ఇచ్చి, వారికి క్లాసులు, సౌకర్యాలు, సిబ్బందినీ అందిస్తున్నాయి. కానీ రీయింబర్స్మెంట్ మొత్తాలు సకాలంలో రాకపోవడం వల్ల ఈ సంస్థలు జీతాలు, ల్యాబ్ నిర్వహణ, మౌలిక వసతులు అందించడంలో ఇబ్బందులు పడుతున్నాయి. ప్రైవేట్ కాలేజీలు లాభాపేక్షతో కూడినవైనా, వాస్తవంగా ఇవి ప్రభుత్వ బాధ్యతను పంచుకుంటున్న సంస్థలు. అందుకే వీటిని వివక్షగా చూడకుండా 'భాగస్వాములు'గా గుర్తించి సహకరించడం సమాజ ప్రయోజనానికి అవసరం. ప్రైవేట్ కాలేజీలు విద్యతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కూడా కల్పిస్తున్నాయి.

వేలాది మంది ఈ కాలేజీల ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. నిధుల విడుదలలో ఆలస్యం వలన ఈ వర్గాలపై కూడా తీవ్ర ప్రభావం పడుతోంది. జీతాల ఆలస్యం, ఉద్యోగాల కోతలు, సంస్థల మూతపడే పరిస్థితి, ఇవన్నీ సామాజిక తిరోగమన వృద్ధికి సంకేతాలు. పేద విద్యార్థులకు ఆర్థిక అడ్డంకులు లేకుండా చదివే అవకాశం ఇవ్వడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. అందుకే ఫీజు రీయింబర్స్‌మెంట్ లాంటి పథకాలు కేవలం ప్రభుత్వ పత్రాలలో ఉండకూడదు. అవి పేద విద్యార్థి ఇంట్లో వెలిగే దీపం. ఒక కుటుంబం చదువుతో ఎదిగితే, దాని ప్రభావం తర తరాల మీద ఉంటుంది. నిధుల ఆలస్యం, వివక్ష, రాజకీయ ప్రాధాన్యతలతో ఈ దీపం ఆరిపోకుండా చూసే బాధ్యత సమాజం మొత్తం మీద ఉంది. నిధుల విడుదలలో ప్రభుత్వాలు మాటలకే పరిమితం కాకుండా, నిధులు సకాలంలో విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును రక్షించాలి. విద్యలో పెట్టుబడి అంటే దేశ భవిష్యత్తులో పెట్టుబడి. ప్రభుత్వం ఈ వాస్తవాన్ని మర్చిపోతే, పేద విద్యార్థుల కన్నీటి చరిత్ర మనం చదవాల్సి వస్తుంది.

# నిబద్ధత గల నేత వీపీ సింగ్



భారత దేశ రాజకీయాలలో తనదంటూ ప్రత్యేక ముద్ర వేసిన నేత విశ్వనాథ్ ప్రతాప్ సింగ్. పధాన మంత్రి కావడానికి ముందు అవినీతిపై పోరాడటానికి అధికారాన్ని త్యాగం చేసిన ఆదర్శ నేత ఆయన. వీపీ సింగ్ అవినీతిని జాతీయ సమస్యగా మార్చాడు. వివాదాస్పదమైన బోఫోర్స్ తుపాకీ ఒప్పందంపై రాజీవ్ గాంధీ ప్రభు త్వాన్ని ఇరకాటంలో పెట్టాడు. అవినీతికి వ్యతిరేకంగా తన పోరాటాన్ని వీధుల్లోకి తీసుకెళ్లడానికి కేబినెట్ నుండి రాజీనామా చేశాడు. హెచ్‌డిడబ్ల్యూ జలాంతర్గామి ఒప్పందానికి సంబంధించిన విచారణపై అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీతో విభేదాల కారణంగా తాను రాజీనామా చేశానని 2005 లో శేఖర్ గుప్తాకు ఇచ్చిన ఇంట ర్వ్యూలో చెప్పాడు. రక్షణ ఒప్పం దాలలో అవినీతి 1989 లోక్‌సభ ఎన్నికలలో కేంద్ర సమస్యగా మారింది. అంతేగాక 1990 ఆగస్టులో, విపి సింగ్ పార్ల మెంటులో చాలా కాలంగా మరచిపోయిన మండల్ కమిషన్ నివేదిక సిఫారసులను ప్రవేశపెట్టి, కేంద్ర ప్రభుత్వ ఉ ద్యోగాలలో ఓబిసి సమాజ రిజర్వేషన్లకు మార్గం సుగమం చేసిన ప్రధానిగా చరిత్రలో మిగిలి పోయాడు. వీపీ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన జీవితంలో కొన్ని ముఖ్యాంశాలను గుర్తు చేసుకునే చిరు ప్రయత్నం. విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ (జూన్ 25, 1931 – నవంబరు 27, 2008) భారతదేశ ఏడవ ప్రధాన మంత్రిగా 1989 నుండి 1990 వరకు పనిచేసాడు. ఆ సమయంలోనే మండల్ కమిషన్ నివేదిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాలలో వెనుకబడిన కులాలకు 27% రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయించాడు. వీపీ సింగ్ 1931 జూన్ 25 న మండా ఎస్టేట్ ను పరిపాలించిన రాజపుత్ర జమీందారీ కుటుంబంలో జన్మించాడు. అయన డెహ్రాడూన్ లోని కలనల్ బ్రౌన్ కేంబ్రిడ్జ్ స్కూలులోబీ అలహాబాద్, పూణె విశ్వవిద్యాలయాలలో చదివాడు. రాజస్థాన్ లోని డియోగర్ – మడారియా రాజు కుమార్తె అయిన సితా కుమారిని 1955 జూన్ 25 న వివాహం చేసుకున్నాడు. ఇది పెద్దలు కుదిర్చిన పెళ్ళి. ఈ వివాహం జరిగినపుడు ఆయనకు 24 సంవత్సరాలు, ఆమెకు 18 సంవత్సరాలు. 1969లో ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున సభ్యుడయ్యాడు. 1971 లో లోక్‌సభకు ఎన్నిక య్యాడు. 1974లో ప్రధానమంత్రి ఇందిరా గాంధీ మంత్రి వర్గంలో వాణిజ్య శాఖ ఉపమంత్రిగా బాధ్యతలు స్వీకరించాడు. 1976 నుండి 1977 వరకు వాణిజ్య శాఖా మంత్రిగా తన సేవలనందించాడు. 1980లో జనతా పార్టీ తరువాత ఇందిరా గాంధీ మరల ఎన్నుకోబడినప్పుడు, ఇందిర ఆయన్ని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిని చేసింది. అలా 1980%–%82 వరకు పని చేశాడు. 1983లో తిరిగి వాణిజ్య మంత్రి పదవిని పొందాడు. 1984 సార్వత్రిక ఎన్నికల తరువాత భారతదేశ 10వ కేబినెట్ లో ఆర్థిక మంత్రిగా రాజీవ్ గాంధీచే నియ మితుడయ్యాడు. బహుశా గతంలో కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక సహాయాన్ని అందించిన పారిశ్రామిక వేత్తలపై ఆదాయపు పన్ను శాఖ దాడులు జరుపుతున్నందున ఆ పదవి నుండి తొలగించ బడ్డాడు. ఆర్థిక మంత్రిత్వ శాఖనుండి ప్రక్కకు తప్పించినప్పటికీ, సింగ్ కు దేశ ప్రజలలో ఉన్న జనాదరణ కారణంగా 1987 జనవరిలో రక్షణ మంత్రి బాధ్యతలను అప్పగించారు. నాలుగు వందల 155ఎంఎం శతఘ్నులను స్వీడిష్ కంపెనీ ఏబీ బోఫోర్స్ కంపెనీ నుంచి 1437 కోట్ల రూపాయల ఖర్చుతో కొనడానికి ఒప్పందం కుదిరిన విషయంలో, భారతదేశం, స్వీడన్ ప్రభుత్వాల్లోని పెద్దల మధ్య జరిగిన అవకతవ కలపై దృష్టి సారించాడు. ఈ అంశం రాజీవ్ గాంధీ ప్రభుత్వాన్ని కుది పేసింది. దానిపై దర్యాప్తు చేయించ డానికి ముందే ఆయనను క్యాబినెట్ నుండి తొలగించారు. ఫలితంగా సింగ్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి, లోక్‌సభ సభ్య త్వానికి రాజీనామా చేసాడు. 1989 ఎన్నికలలో రాజీవ్ గాంధీని పదవినుంచి తొలగించటానికి, ఆయనకు వ్యతిరేకంగా వామ పక్షాలు, భారతీయ జనతా పార్టీతో కలసి ఒక కూటమి ఏర్పాటు చేయడానికి సింగ్ బాధ్యత వహించాడు. 1989లో ఆయన పాత్ర భారత రాజకీయాల దిశను మార్చింది.కాంగ్రెస్ పార్టీ నుండి బయటికి వచ్చిన తరువాత సింగ్... అరుణ్ నెహ్రూ, అరిఫ్ మొహమ్మద్ ఖాన్ లతో కలసి జనమోర్చా పేరుతో ప్రతిపక్ష పార్టీని ప్రారంభించాడు. అలహాబాద్ లోక్‌సభకు జరిగిన ఉపన్నికలలో సునీల్ శాస్త్రిని ఓడించి తిరిగి ఎన్నికయ్యాడు. 1988 అక్టోబరు 11 న జనతాపార్టీ సంకీర్ణం నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ జన్మదినం సందర్భంగా రాజీవ్ గాంధీని వ్యతిరేకించే పార్టీలైన జనమోర్చా, జనతాపార్టీ, లోక్‌దళ్, కాంగ్రెస్ (ఎస్) పార్టీలను కలిపి జనతాదళ్ పార్టీని స్థాపిం చాడు. జనతాదళ్ పార్టీకి అధ్యక్షు డైనాడు. ద్రవిడ మున్నేట్ర ఖగజం, తెలుగుదేశం పార్టీ, అసోం గణ పరిషత్ వంటి ప్రాంతీయ పార్టీలతో కలసి జనతాదళ్ పార్టీ నేషనల్ ఫ్రంట్ పేరుతో సంకీర్ణ దళం ఏర్పడినది. దీనికి వి.పి.సింగ్ కన్వీనరుగా, ఎన్.టి.రామారావు అధ్యక్షునిగా, పర్వతనేని ఉపేంద్ర జనరల్ సెక్రటరీగా నియమి తులయ్యారు. 1989 సార్వత్రిక ఎన్నికలలో నేషనల్ ఫ్రంటు, కాంగ్రెస్ వ్యతిరేక పక్షాలైన భారతీయ జనతా పార్టీ, వామపక్ష పార్టీల (రెండు ప్రధాన ప్రతిపక్ష పార్టీలను)తో కలసి సీట్ల సర్దుబాటు చేసుకొని పోటీ చేసింది. అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ అద్వానీల నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ, కమ్యూ నిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు), కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా వంటి వామపక్షాలు ప్రభుత్వం బయటి నుండి మద్దతు ఇవ్వడంతో ప్రభుత్వం ఏర్పడింది. పార్లెమెంటు సెంట్రల్ హాల్ లో 1989 డిసెంబరు 1 జరిగిన సమవేశం ద్వారా వి.పి.సింగ్ ప్రధాన మంత్రిగా ఎన్నుకోబడి, 1989 డిసెంబరు 2 న భారత దేశ 7వ ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి, 1990 నవంబరు 10 వరకు ఒక సంవత్సరం లోపే ప్రధాన మంత్రిగా పనిచేసాడు. మార్చి 1990 లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో సింగ్ సంకీర్ణ పభుత్వం పార్లమెంటు లోని రెండు సభలలో నియంత్రణ సాధించింది. ఈ కాలంలో జనతాదళ్ పార్టీ ఐదు రాష్ట్రాలలో అధికారం చేజిక్కించు కుంది. హర్యానా రాష్ట్రంలోని ఓం ప్రకాష్ చౌతాలా ప్రభుత్వం, గుజ రాత్ లోని చిమన్ భాయ్ పటేల్ ప్రభుత్వం, ఒడిశాలోని బిజూ పట్నాయక్ ప్రభుత్వం, బీహార్ లోని లాలూ ప్రసాద్ యాదవ్ ప్రభుత్వం, ఉత్తరప్రదేశ్ లోని ములాయం సింగ్ యదవ్ ప్రభుత్వాలను జనతాదళ్ పార్టీ ఏర్పరచింది. నేషనల్ ఫ్రంటు లోని మిత్రపక్షాలైన ఎన్.టి రామరావు, ప్రఫుల్ల కుమార్ మహంతా కూడా ప్రభుత్వాలను ఏర్పరచారు. జనతాదళ్ కేరళ రాష్ట్రంలోని ఇ.కె.నాయనార్ తో, రాజస్థాన్ లో భైరాన్ సింగ్ షెకావత్ తో కూడా అధికారాన్ని పంచుకుంది. మండల్ కమిషన్ నివేదికమండల్ కమిషన్ భారత దేశంలోని సామాజిక, విద్యాపరంగా వెనుక బడిన తరగతుల పరిస్థితులని అధ్యయనం చేసే కమీషన్. దీనిని 1979 జనవరి 1న అప్పటి జనతా పార్టీ కి చెందిన భారత ప్రధాన మంత్రి మొరార్జీ దేశాయ్ చే ప్రారంభించ బడినది. ఆ కాలంలో ఏర్పాటు చేసిన కమిషన్ ఛైర్మన్ గా బి.పి.మండల్ వ్యవహరించాడు. అయన రూపొందించిన మండల్ కమిషన్ నివేదిక భారత దేశంలో వెనుక బడిన తరగతులు, యితర వెనుక బడిన తరగతులుగా సూచించ బడిన కులాలకు సామాన్య జన స్రవంతిలో అను సంధానం చేసే మార్గాలను అధ్యయనం చేసి క్రమ బద్ధము, న్యాయ బద్ధమూ అయిన విధాన నిర్మాణాన్ని ప్రభుత్వానికి సమర్పిం చింది. కానీ ఆ సమయానికి మురార్జీ దేశాయి ప్రధాని పదవి నుండి వైదొలగ వలసి వచ్చింది. తరువాత కాంగ్రెస్ పాలనలో సుమారు 10 సంవత్సరాలు మండల్ కమిషన్ నివేదిక బుట్ట దాఖలు అయిపోయింది. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం పతనమై వి.పి. సింగ్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మండల్ కమీషన్ నివేదికకు తన ప్రభుత్వ ఆమోద ముద్ర వేసాడు. ఓబిసి రిజర్వేషన్లను (క్రిమీలేయర్ కంటే దిగువన) 2008 లో సుప్రీం కోర్టు సమర్థించింది. ఆయన పాలనా సమయంలో శ్రీలంక లోని తమిళ వేర్పాటు వాద ఉద్యమాన్ని ఎదుర్కోవడానికి అంతకు పూర్వం రాజీవ్ గాంధీ భారత సైన్యాన్ని పంపించి చేపట్టిన, విఫలమైన ఆపరేషన్‌కు ముగింపు పలకాలని నిర్ణయించాడు. భారత సరిహద్దులో యుద్ధాన్ని ప్రారంభించేందుకు బెనజీర్ భుట్టో నేతృత్వంలోని పాకిస్తాన్ చేసిన ప్రయత్నాలను ఆయన అడ్డుకున్నాడు.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# డిజిటల్ అరెస్టుల అసలు కథ!

దేశంలో డిజిటల్ అరెస్టుల అంశంపై చర్చ జరుగుతూనే ఉంటుంది. దీనిపై ప్రజలకు ఎంత అవగాహన చేసినా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతూనే ఉంటున్నారు. ఇటీవల డిజిటల్ అరెస్టు పేరుతో బెంగళూరులోని ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను బెదిరించి ఏకంగా రూ. 32 కోట్లు కొల్లగొట్టారు సైబర్ నేరగాళ్లు.. ఇటీవలి కాలంలో వెలుగు చూసిన అతిపెద్ద సైబర్ నేరంగా ఈ కేసును పోలీసులు భావిస్తున్నారు. వీడియో కాల్‌లో సీబీఐ అధికారులుగా నటిస్తూ, సదరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నుంచి రూ. 32 కోట్లు సైబర్ నేరగాళు కొల్లగొట్టినట్లు పోలీసు వర్గాల కథనం. అమాయక ప్రజలను మోసం చేయడానికి సైబర్ నేరగాళ్లు రకరకాల పద్ధతులు ఎంచుకుంటూ ఉంటారు. అందులో భాగంగా సైబర్ నేరగాళ్లు ఎంచుకున్న కొత్త పద్ధతే ఈ డిజిటల్ అరెస్టులు.. ఈ డిజిటల్ అరెస్టుల పేరు చెప్పి అవతలి వ్యక్తులను భయపెట్టి మోసం చేస్తున్నారు. టార్గెట్‌గా ఎంచుకున్న వారికి వీడియో కాల్ చేస్తారు. తమను తాము సీబీఐ అధికారులగానో లేక ఇన్‌కం టాక్స్ డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లగానో పరిచయం చేసుకుంటూ వీడియో కాల్ చేస్తారు. బెదిరింపులకు భయపడ్డ వారి దగ్గర నుంచి సైబర్ నేరగాళ్లు పెద్ద ఎత్తున డబ్బు కాజే స్తున్నారు. డిజిటల్ అరెస్టుల పేరుతో జరుగుతున్న మోసాలపై ఇటీవల సుప్రీంకోర్టు కూడా ఆందోళన వ్యక్తం చేసింది. హర్యానాలోని అంబాలాకు చెందిన ఒక సీనియర్ సిటిజన్ ఫిర్యాదు ఆధారంగా సుమోటాగా సుప్రీంకోర్టు కేసు నమోదు చేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.అంబాలాకు చెందిన 73 సంవత్సరాల ఒక మహిళ.. ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌కు ఒక ఫిర్యాదు చేసింది. తనను డిజిటల్ అరెస్టు చేయవలసిందిగా సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్న ఒక పత్రాన్ని నేరగాళ్లు తనకు చూపించారని సదరు మహిళ పేర్కొన్నారు. కోటి రూపాయలు చెల్లిస్తే.. సదరు డిజిటల్ అరెస్టు నుంచి బయట పడేస్తామని సైబర్ నేరగాళ్లు హామీ కూడా ఇచ్చారని ఆమె ఫిర్యాదులో వెల్లడించారు. కాగా న్యాయస్థానం ఆదేశాలు ఉన్నట్లు నేరగాళ్లు నకిలీ పత్రాలు సృష్టించడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగ ణించింది. దీంతో సదరు ఫిర్యాదును సుమోటోగా తీసుకుని విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా రోజురోజుకూ పెరుగుతున్న డిజిటల్ మోసాలపై సుప్రీంకోర్టు ధర్మాసనం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. డిజిటల్ మోసాలను సామాన్యమైన మోసాలుగా ఎటువంటి పరిస్థితుల్లోనూ పరిగణించలేమని సర్వోన్నత న్యాయస్థానం కుండబద్దలు కొట్టింది. ఒకప్పుడు రద్దీగా ఉండే ప్రదేశాల్లో దొంగలు చోరీలకు పాల్పడేవాళ్లు.. అలాగే రాత్రిళ్లు అందరూ నిద్రపోయాక ఇళ్లల్లోకి ప్రవేశించి దొంగతనాలు చేసేవాళ్లు.. ఇప్పుడు ట్రెండ్ మారింది. ఆన్‌లైన్ చోరీలు తెరమీదకు వచ్చాయి. ఫోన్ చేసి ఫలానా బ్యాంకు అధికారులమని పరిచయం చేసుకుంటారు. బ్యాంకు అకౌంట్ల అలాగే ఏటీఎం కార్డుల వివరాలు అడుగుతారు. అమా యక ప్రజలు ఇవన్నీ నమ్మి బోళాగా వివరాలు చెప్పేస్తారు. ఇంకేముంది కేటుగాళ్లు అందినకాడికి దోచుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా కేటుగాళ్లు ఇంటర్నెట్‌ను ఆధారం చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ నేరాలన్నీ ఒకేలా ఉండవు. ఒక్కో నేరంలో ఒక్కో స్థాయి తీవ్రత ఉంటుంది. దీంతో సైబర్ క్రైమ్‌లను చూసి ప్రపంచ దేశాలు వణికి పోతున్నాయి. రోజురోజుకూ సైబర్ నేరాల తీవ్రత ఊహిం చనంత వేగంగా విస్తరిస్తోంది. ఏమైనా సైబర్ నేరాల పట్ల జనం అప్రమత్తంగా ఉండాల్సిన సమయం వచ్చింది.

# స్త్రీ చైతన్యం... ఓల్గా రచనల లక్ష్యం



పోపూరి లలిత కుమారి. ఈ పేరు చాలా మంది సాహిత్యాభిమానులకు అపరిచితం. కానీ ఓల్గా అంటే– తెలియని సాహితీ ప్రియులు లేరు. తెలుగునాట ఆమె పరిచయ అవసరం అసలే లేని అభ్యుదయ రచయిత్రి. ఓల్గా అంటే వేయి వోల్టుల ఒక అక్షర ప్రవాహం. ఆమె రచనలు కణకణ మండే నిప్పు కణికలు. ఆమె ప్రసంగాలు భగభగ మండే నినాదాలు. ఓల్గా అసలు సిసలైన స్త్రీ వాది. ఆమెకు స్త్రీవాదమే సందర్భం. స్త్రీవాదమే ఉద్యమం. స్త్రీవాదమే సాహత్యం. స్త్రీవాదమే నేపధ్యం. స్త్రీవాదం సాహిత్యం లోనూ, సమాజంలోనూ బలంగా నాటుకు పోవాలన్నదే ఆమె సంకల్పం. బలమైన ఉద్యమాలను నిర్మించుకుంటూ వెళ్తే తప్ప ఆకాశంలో సగం అవకాశంలో సగం లాంటి పదాలకు న్యాయం చేకూరదని ఆమె నమ్మారు. అందుకు ఆమె సాహిత్యాన్ని ఎంచుకున్నారు. ఆమె పెరిగిన నేపథ్యం, చుట్టూ ఉన్న సాన్ని హిత్యం, చదువుకున్న సాహిత్యం– అన్నీ కలగలిపి అభ్యుదయ భావాలకు ఊపిరి లూదాయి. గోర్కీలాంటి అనువాద పుస్తకాలు. పదో ఏటనే శ్రీశ్రీ మహాప్రస్థానం ఆమెపై ఎంతో ప్రభావం చూపాయి. తర్వాత చలం, కొడవటిగంటి కుటుంబరావు రచనల వల్ల ప్రభావితమై, స్త్రీ చైతన్యము అంశముగా రచనలు చేసి, తనకై ఒక ప్రత్యేక స్థానం సంపాదించారు. ఆధునిక తెలుగు సాహిత్యంలో ఓల్గాగా సుపరిచితులైన "పోపూరి లలిత కుమారి"కి ప్రత్యేక స్థానం ఉంది. రాజకీయ, సాహిత్య రంగపు చర్చలో స్త్రీవాద ధృక్పధాన్ని ప్రవేశ పెట్టిన తెలుగు రచయిత్రిగా ఆమె గుర్తింపు పొందారు. ప్రగతిశీల రచయిత్రిగా... ఓల్గా కథలు, నవలలు, పద్యాలు స్త్రీ సాహిత్య ములో ఎన్నదగినవి. పత్రికలలో, సాహిత్యములో, అనువాద ములలో మహిళా హక్కులపై విస్తృత చర్చలకు ఆమె తెర లేపారు. స్త్రీవాద ఉద్యమానికి ప్రతీకగా నిలిచిన ఓల్గా, తనను తాను తెలుగులో గురజాడ అప్పారావు వ్రాసిన కన్యాశుల్కంతో ప్రారంభమైన అభ్యుదయ రచనా పరంపరలో భాగంగా కూడా భావించారు. నవంబర్ 27, 1950న గుంటూరు జిల్లా చుండూరు మండలం యడ్లపల్లి గ్రామములో పోపూరి వెంకట సుబ్బారావు, వెంకట సుబ్బమ్మ దంపతులకు ఆమె జన్మించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయంలో తెలుగు సాహిత్యంలో స్నాతకో త్తర విద్య (ఎం.ఎ) పూర్తి చేసిన తర్వాత తెనాలిలోని వి.ఎస్.ఆర్. కళాశాలలో తెలుగు అధ్యాపకు రాలిగా పనిచేశారు. చలన చిత్ర రంగములో 'ఉషా కిరణ్' సంస్థకు కథా రచయిత్రిగా పనిచేసి మూడు చిత్రాలు నిర్మించి పురస్కారాలు పొందారు. ఆమె రాసిన "స్వేచ్ఛ" నవలను వివిధ భారతీయ భాషల్లోకి అనువదించ డానికి నేషనల్ బుక్ ట్రస్టు స్వీకరించింది. 1986 నుండి 1995 వరకు ఆమె ఉషా కిరణ్ మూవీస్ లో సీనియర్ కార్యవర్గ సభ్యురాలిగా పని చేసారు. 1991 నుండి 1997 వరకు అస్మిత రిసోర్స్ సెంటర్ ఫర్ విమెన్ కు అధ్యక్షురాలిగా పని చేసారు. అమెరికన్ లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్ వారు ఓల్గా వ్రాసిన 12 రచనలను, ఆమె కథల ఆంగ్లానువాదములను తమ సంగ్రహములో చేర్చారు. రాజకీయ కథలు –1993, స్వేచ్ఛ – 1994, సహజ – 1995, ప్రయోగం – 1995, మానవి – 1998, కన్నీటి కెరటాల వెన్నెల – 1999, గులాబీలు – 2000, అకాశంలో సగం (ఉత్తమ నవల పురస్కారం), పలికించకు మౌన మృదంగాలు, అలజడి మాజీవితం, జీవితం, కన్నీటి కెరటాల వెన్నెల, అక్షర యుద్ధాలు – 2009, అతడు – ఆమె మనం – 2005, నవలా మాలతీయం – 2006, సరిహద్దులు లేని సంధ్యలు తదితరాలు ఆమె ప్రముఖ రచనలు. "స్వేచ్ఛ" నవలకు 1987 – ఉషోదయ పబ్లికేషన్స్ వారి ఉత్తమ నవల రచయిత అవార్డు, 1990 – ఉదయం మాగజిన్ వారు తోడు' అనే కథకు ఉత్తమ నవల రచయిత అవార్డు, 1998 – ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు నంది అవార్డు ఉత్తమ కథ రచయిత, 1999 – తెలుగు విశ్వవిద్యాలయం ఉత్తమ స్త్రీ రచయిత అవార్డు, 2014 – లోక్ నాయక్ ఫౌండేషన్ సాహితీ పురస్కారానికి ఓల్గా ఎంపిక య్యారు. 2015 – ఆమె వ్రాసిన "విముక్త" కథల సంపుటి ద్వారా ప్రతిష్ఠాత్మకమైన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుకు ఎంపికైనారు. ఈ సంకలనాన్ని డాక్టర్ కె.రామ చంద్రమూర్తి, డాక్టర్ ఎ.మంజులత, డాక్టర్ జి.యోహాన్ బాబుల జ్యూరీ బృందం ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. ఈ కథల గురించి ఓల్గా... వర్తమాన సమాజంలో స్త్రీల వేదనలకు ప్రాతినిధ్యం వహించే కథలు కూడా. ఇవాల్టి సమాజంలో అనేక ఆంక్షలకూ అవమానలకూ హింసలకూ గురై వాటినధిగమించి లేస్తున్న స్త్రీలు కొందరైతే, వాటిలోనే కూరుకుపోయి వాటిని దాటలేక, దాటాలని తెలియక, నానా యాతనలు పడుతున్న స్త్రీలెందరో – తమను హింసించే భర్తల నుండి విముక్తం కావాలనే స్పృహ లేకుండా వారిని ద్వేషిస్తునే, అసహ్యించు కుంటునే వారిని గట్టిగా పట్టుకునే స్త్రీలు – ద్వేషంతోతమను తాము హింసించుకోడం అలవాటైన స్త్రీలు – ఆ స్త్రీల కోసం ఈ కథలు అని పేర్కొన్నారు. స్వేచ్ఛ ఎవరో ఇచ్చేది కాదు. ఎవరినుండి సాధించుకునేది కాదు. మన అవసరాలను, మన ఉనికికి అత్యవసర విషయాలను మనం గుర్తించడమే స్వేచ్ఛ. నిజానికి అది సాధించడం చాలా కష్టం" అంటారు స్వేచ్ఛ నవల రాసిన సందర్భంలో. స్త్రీ ఎదుర్కొనే ప్రతి సమస్య గురించీ ఆమె ఒకో కథలో కనిపి స్తుంది. ప్రత్యేకత దాని ప్రయోజకత్వం. తాను సాహిత్యానికి ఓ ప్రయాజనం ఉండాలన్న ఆశయం తోనే రచనలు మొదలు పెట్టానని చెబుతారు ఓల్గా. ప్రతి కథలోనూ తన లక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నం చేస్తుంటారు. అందుకనే ఆమె కథలో ఓ సూటిదనం కనిపిస్తుంది. అందులో ఒకోసారి సుదీర్ఘమైన చర్చలూ వినిపిస్తాయి. చివరికి ఓ పరిష్కారమూ ఉంటుంది. ఇలా స్త్రీ విముక్తి కోసం ఆమెకు ఉన్న మొక్కవోని ధృఢ సంకల్పం ఆమె ప్రతి కథలోనూ కనిపిస్తుంది.

# టిడిపి నేత దారుణ హత్య !

## - గుర్తు తెలియని వ్యక్తులు గా విచారిస్తున్న పోలీస్ యంత్రాంగం
## - సంఘటన స్థలాన్ని పరిశీలించిన కావలి ఎమ్మెల్యే

కావలి, నవంబరు 26, వుదయం న్యూస్:నెల్లూరు జిల్లా జలదంకి మండలం గట్టుపల్లి చింతలపాలెంలో బుధవారం దారుణ హత్య చోటుచేసుకుంది. తన కోళ్ల ఫారంలో టిడిపి నేత గొట్టిపాటి ప్రసాద్ నాయుడును గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు గొంతు కోసి హత్య చేసినట్లు అనుమానిస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న కావలి డి.ఎస్.పి శ్రీధర్, కావలి రెండవ పట్టణ సిఐ గిరిబాబు తదితర పోలీస్ యంత్రాంగం పరిశీలించారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మృతదేహాన్ని పరిశీలించి
హత్య వివరాలను పోలీసు అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేను చూసిన వెంటనే కన్నీరుమున్నీరైన ప్రసాద్ నాయుడు కుటుంబ సభ్యులు విలపించారు. సందర్భంగా కుటుంబాన్ని ఓదార్చారు. నిందితులను కఠినంగా శిక్షిస్తామని వారికి హామీ ఇచ్చారు. కావలి డీఎస్పీ శ్రీధర్ మాట్లాడుతూ కేసు దర్యాప్తును వేగవంతం చేసి వాస్తవాలు వెలుగులోకి తీసుకుని వచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# విద్యార్థులతో కలెక్టర్ మాటామంతి



కర్నూలు నవంబర్ 26 వుదయం న్యూస్ ప్రతినిధి: కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం తన చాంబర్లో మాట మంతి నిర్వహించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మాక్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థులతో సంభాషించారు. రాజ్యాంగం పట్ల విద్యార్థులకు ఉన్న అవగాహన ప్రజాస్వామ్యాన్ని ఎలా రక్షించుకోవాలన్న అంశాలపై పలు ప్రశ్నలు అందించారు. కలెక్టర్ ముఖాముఖిలో పాల్గొన్న విద్యార్థులు ధైర్యంగా సమాధానాలు చెప్పారు. చదువుతున్న పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠ్యాంశాల బోధన తీరు 10వ తరగతి పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థుల అవలంబించాల్సిన పద్ధతులను వివరించారు. అనంతరం విద్యార్థులకు మెమొంటో సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థుల పాట జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ శ్యామ్యూల్ పాల్ ఉన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి



నాగాయలంక నవంబర్26 (వుదయం ప్రతినిధి):
నాగాయలంక గ్రామంకు చెందిన తుంగల మణికంఠ సోదరుడు వివాహ వేడుక నాగాయలంకలోని ప్రముఖ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించారు.. ఈ వేడుకకు హాజరైన వైస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంకు అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షుడు రేపల్లె శ్రీనివాసరావు, మద్ది చిన్నా తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి అభినందనలు తెలియజేశారు.

# వైసిపి కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



కావలి, నవంబరు 26, వుదయం న్యూస్:
కావలి పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవవం ఘనంగా చేపట్టారు. జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారతదేశంలో రాజ్యాంగాన్ని దేశం మొత్తం ఆమోదించడం జరిగిందని భారత రాజ్యాంగ స్నీ, అసెంబ్లీ రాజ్యాంగాన్ని స్వీకరించిందని అన్నారు. సందర్భంగా భారత రాజ్యాంగ గొప్పతనాన్ని సామాన్య ప్రజలకు తెలిసేందుకు సామాన్యులకు చట్టం అందుబాటులో ఉండేందుకు కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రుణం తీర్చుకోలేనిదన్నారు. భారతదేశం ఉన్నంతవరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ఏ ఒక్క పౌరుడు విస్మరించరాదని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు వర్ధమాన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందనపెల్లి అడవుల్లో పులి దాడిలో ఆవు మృతి



జన్నారం, నవంబర్ 26(వుదయం విలేకరి) జన్నారం మండలంలోనిఇందనపల్లి శివారు ప్రాంతంలో ఉన్న అడవిలో ఆవుపై పులి దాడి చేసిందని ఎఫ్ డి ఓ రామ్మోహన్, ఎఫ్ ఆర్ ఓ లక్ష్మీనారాయణ తెలిపారు. ఆ గ్రామంలోని భీమన్న గుట్ట సమీపంలో ఉన్న మామిడి తోటలో బుధవారం ఆవు మృతదేహం కని పించడంతో స్థానికులు ఆందోళన చెందారని ఆవును గుర్తించిన గ్రామస్తులు వెంటనే అట వీశాఖకు సమాచారం అందించారు.ఈ సంఘటనపై అటవీ అధికారులు స్థలానికి చేరుకుని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమీపంలోని గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఒకరు ఇద్దరు తిరగవద్దని పశువుల కాపరులు అడ విలోకి వెళ్ళవద్దని ప్రజలు భయభ్రాంతులకు గురి కావద్దని సూచించారు.వేట కోసం కరెంటు వైర్లు, ఉచ్చులు పెట్టినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు.అలాగే ఆవు యజమానికి నష్టపరి హారం అందిస్తామన్నారు.

## పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి



జన్నారం, నవంబర్ 26(వుదయం విలేకరి) త్వరలో జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజ యం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కోరారు.బుధవారం రోజున జన్నారం పట్ట ణంలోని స్థానిక ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో నాయకులు కార్యకర్తలతో నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల సన్నహాక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బలపరి చిన అభ్యర్థి కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని అన్ని గ్రామాలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలలో పార్టీ అభ్యర్థులని గెలిపించుకోవాలని సూచిం చారు. ఈ సమావేశం కు మండలంలోని 29 గ్రామ పంచాయతీలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## జన్నారంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



జన్నారం, నవంబర్ 26(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని పలు గ్రామాల్లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలు పార్టీలు,అంబేద్కర్ దళిత సంఘాల ఆధ్వర్యంలో జన్నారంలోని అంబే ద్కర్విగ్రహానికి ఆయాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిం దని వారన్నారు.ఈ కార్యక్రమంలో పలు పలు సంఘాల, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# కోడ్ కూసే.. ఫ్లెక్సీలు తీసే..



జన్నారం, నవంబర్ 26 (వుదయం విలేకరి) జన్నారం మండల కేంద్రంలోని వివిధ చౌర స్తాలలో ఉన్న రాజకీయ ఫ్లెక్సీలను గ్రామపం చాయతీ సిబ్బంది తొలగించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమి షన్ షెడ్యూల్ తో కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధ వారం ఉదయం జన్నారంలోని అంగడి బజార్, బస్టాండ్, ధర్మారం చౌరస్తా ప్రాంతా లలో ఉన్న వివిధ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలను పంచాయతీ ఈవో రాహుల్ ఆధ్వర్యంలో సిబ్బంది, కార్మికులు తొలగించారు.

# కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## సంయుక్త కిసాన్ మోర్చా నాయకుల డిమాండ్




నారాయణపేట నవంబర్ 26 (వుదయం ప్రతినిధి)కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. నారాయణ పేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సంయుక్తా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏ ఐ యు కె ఎస్ ) జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, తెలంగాణ రైతు సంఘం (ఏ ఐ కె ఎస్ ) జిల్లా ప్రధాన కార్యదర్శి అంజయ్య గౌడ్ ల అధ్యక్షతన సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల రైతు ప్రజా వ్యతిరేక విధానా లను విడనాడాలని నిరసన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తలుగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామరెడ్డి, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ సలీం మాట్లాడుతూ సంయుక్తా కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) జాతీయ కమిటీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో నవంబర్ 26న రైతు ప్రదర్శనలు ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. 2021 డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం సయుక్తా కిసాన్ మోర్చా నాయకులకు కేంద్ర ప్రభుత్వం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ రైతాంగానికి క్షమాపణ చెప్తూ రైతుల సమస్యల పరిష్కారానికై ఇచ్చిన రాతపూర్వక హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ సిఫారసుల కనుగొనంగా రైతులు పండించిన అన్ని పంటలకు కనీస మద్దతు ధరలు( సి2± 50% ) గ్యారెంటీ చట్టం చేసి అమలు చేయాలి. విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలి. దేశవ్యాప్తంగా రైతులు వ్యవసాయ కార్మికులకు సమగ్ర రుణమాఫీ పథకాన్ని ప్రకటించాలన్నారు.మైక్రో ఫైనాన్స్ వడ్డీ రేటును నియంత్రించి రుణ గ్రహితులను చట్టవిరుద్ధంగా వేధించి దోపిడీకి గురి చేసే మైక్రో ఫైనాన్స్ లపై చట్టమైన చర్యలు తీసుకోవాలి. రైతులకు వడ్డీ రుణాలు ఇచ్చుటకై ఆర్బిఐ మిగులను నాబార్డ్ సంస్థకు బదిలీ చేయాలన్నారు. భారతదేశంపై అమెరికా 50 శాతం వాణిజ్య సుంఖాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, ప్రశాంత్, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండ నరసింహులు, నారాయణ, పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ, ఉపాధ్యక్షులు మహేష్, హాజీ మలంగ్, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోవిందరాజ్, బలరాం, టి యు సి ఐ జిల్లా ఉపాదక్ష కార్యదర్శులు నరసింహులు, బోయిన్పల్లి రాము, అరుణో దయ జిల్లా కార్యదర్శి అంజి, తాయప్ప, విజయ్ బాబు, ప్రకాష్ , పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి సాయికుమార్, జిల్లా కార్యదర్శి మహేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పవన్,భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో అధికారులు, సిబ్బందితో భారత రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ..



మేడ్చల్, నవంబర్ 26,(వుదయం ప్రతినిధి),భారత రాజ్యాంగ దినో త్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో భారత రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ చేయించారు. భారత ప్రజలమైన మేము, భారతదేశాన్ని సర్వసత్తాకసామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనల స్వాతంత్ర్యాన్ని, స్థితిగతుల్లోనూ, అవకాశాల్లోనూ సమానత్వాన్ని చేకూర్చడానికి అందరిలో వ్యక్తిత్వ గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి మన ఈ రాజ్యాంగ పరిషత్ లో 1949, నవంబర్ 26 వ తేదీన రాజ్యాంగ పరిషత్ లో తీర్మానం చేసుకొని శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నామని అధికారు లతో ప్రతిజ్ఞ చేయించారు.

# ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా ఎస్పీ నితిక పంత్




ఆసిఫాబాద్, నవంబర్ 26, (వుదయం ప్రతినిధి ) గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిర్వహణా ప్రమాణాలకు అను గుణంగా నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ నితికా పంత్ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి జిల్లా పోలీస్ అధికారులు, ఎస్ హెచ్ ఓ లతో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని, ఎన్నికల భద్రత, శాంతి భద్రతా చర్యలు, పర్యవేక్షణకు సంబంధించిన సూచనలు, సలహాలు ఎస్పీ అధికారులకు తెలియజేశారు. ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అప్రమత్తతతో విధులు నిర్వహించాలని సూచిం చారు. జిల్లాలో ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయా లని, ఎన్నికలలో ఓటర్లను ప్రభావితం చేయడానికి అక్రమంగా డబ్బు, మద్యం లేదా ఇతర పదార్థాలు రాకుండా చెక్‌పోస్టుల వద్ద ఇతర శాఖల సమన్వయంతో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.విజి బుల్ పోలిసింగ్, నాకబందీలు, ఆకస్మిక తనిఖీలు నిరంతరం జరగా లని తెలిపారు. ఎస్ హెచ్ ఓలు, వీపీవోలు ప్రతి గ్రామాన్ని సందర్శించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించడంతో పాటు గ్రామాల్లో పెట్రోలింగ్ ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. సమస్యత్మక ప్రాం తాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాలని అన్నారు.సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు, ఇతరుల భావోద్వేగాలను దెబ్బతీసే విధమైన చర్యలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఎస్పీ పేర్కొన్నారు. అలాగే లాడ్జీలు, గెస్ట్ హౌసులు, కమ్యూనిటీ హాలులు, ఫంక్షన్ హాలుల్లో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ, అనుమానితుల కదలికలను పర్యవేక్షించాల న్నారు.ఎన్నికలకు సంబంధించిన అంశాల్లో, రాజకీయ కార్యకలా పాల్లో పోలీస్ సిబ్బంది ఎలాంటి ప్రమేయం ఉండకూడదని హెచ్చరిం చారు. విధుల్లో నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘన చోటుచేసుకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.గత ఎన్నికల్లో వివా దాస్పద కేసుల్లో, అలాగే ఇతర కేసుల్లో నమోదైన రౌడీషీటర్లను బైండోవర్ చేసి వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. రేపటి నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ ప్రక్రియ సందర్భంగా నామి నేషన్ కేంద్రాల వద్ద పకడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ గారితో పాటు ఏఎస్పీ చిత్తరంజన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, డీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రవీందర్ మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# మత్తుపదార్థాలు, సైబర్ నేరాలపై షీ టీమ్ అవగాహన




ఆసిఫాబాద్, నవంబర్ 26, (వుదయం ప్రతినిధి)జిల్లా ఎస్పీ నితిక పంత్ ఆదేశాల మేరకు కాగజ్ నగర్ 'షీ' బృందం, కాగజ్నగర్ పట్ట ణంలోని తెలంగాణ మైనారిటీ బాలుర వసతి గృహంలో మత్తు పదార్థాలు మరియు సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వేధింపులు, ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలు, మత్తుపదార్థాల వినియోగం, ఎన్‌డిపిఎస్ చట్టంలోని నిబంధనలు మరియు వాటి నివారణ చర్యల గురించి వివ రించారు.ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే 'షీ' బృందం నెంబర్ 8712670565 కు సమాచారం అందించాలని సూచించారు. ఇతర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా మొబైల్ ఫోన్‌ల విని యోగంలో జాగ్రత్తలు తప్పనిసరి అని, సామాజిక మాధ్యమాల్లో తెలియని వ్యక్తుల స్నేహ అభ్యర్థనలు అంగీకరించకూడదని, వ్యక్తిగత వివరాలు లేదా చిత్రాలను పంచుకోవద్దని, అనుమానాస్పద కాల్స్ లేదా సందేశాలు వచ్చినప్పుడు వెంటనే పెద్దలకు లేదా ఉపాధ్యాయు లకు తెలియజేయాలని విద్యార్థినులకు సూచించారు.ఈ కార్యక్ర మంలో కాగజ్నగర్ 'షీ' బృందం ఏ.ఎస్.ఐ సునీత, కానిస్టేబుళ్లు రమ, సునీత, శ్రీనివాస్, మైనారిటీల వసతి గృహం ప్రధానోపాధ్యాయురాలు కె. ప్రతిభ, అధ్యాపకులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాగరాజును కలిసిన జివిఎస్ఆర్ కాలనీవాసులు



హనుమకొండ, నవంబర్ 26 (వుదయం జిల్లా ప్రతినిధి) :గుండ్ల సింగారం లోని జి వి ఎస్ ఆర్ కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు కాలనీలోని పలు సమస్యల పైన స్థానిక వర్ధన్న పేట ఎమ్మెల్యే నాగరాజు ని కలిసి కాలనీ,పలు సమస్యల పైన సిసి రోడ్స్, డ్రైనేజీ సిస్టం, విద్యుత్ స్తంభాలు గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే స్థానికులంగా స్పందించి తక్షణమే అభివృద్ధి పనులు మొదలు పెడతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్య క్రమంలో పాల్గొన్నవారు. మాజీ జెడ్పిటిసి సింగులాలు,జి వి ఎస్ ఆర్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కుక్కల రాజు, ఉపాధ్యక్షులు రుద్రారం ప్రశాంత్, ప్రధాన సలహాదారుడు కుక్కమూడి వంశీ, కోశా ధికారి వైనాల యాకయ్య, కమిటీ సభ్యులు మల్లయ్య, పరమాత్మ, కొమురయ్య, సుమన్, దాసరి అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం ఇంటి నిర్మాణ సామాగ్రి వితరణ.




చింతూరు ,నవంబర్ 26 (వుదయం ప్రతినిధి): చింతూరు మండలం ఏడుగురాళ్లపల్లి పంచాయతీ కాటుకపల్లి గ్రామానికి చెందిన కుంజా రామారావు ఇల్లు మంగళవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్నిప్రమాదం జరిగింది విషయం తెలుసుకున్న జేకేసీ ట్రస్ట్ చైర్మన్ చింతూరు మండల టీడీపీ అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్ తెల్లవారుజామున సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు ట్రస్ట్ ద్వారా సహాయం చేస్తామని తెలిపారు బాధితులను వెంటనే చింతూరు పిలిపించి ఇంటికి సరిపడా 10 రేకులు,10 పైపులు,20 కేజీ ల బియ్యం,నిత్యావసరాల కొరకు 5000/- అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బొర్రా నరేష్,పి సల్మాన్ రాజు, ఎండి రియాజ్, చెలికాని ఉమామహేశ్వరరావు,జానీ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**అంబేద్కర్ సేన రాష్ట్ర కన్వీనర్ దప్పెల్ల దేవదాసు**

**అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎన్.బి.సాగర్**



ప్రొద్దుటూరు, నవంబర్ 26, (వుదయం ప్రతినిధి) వైయస్ ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణం మైదుకూరు రోడ్డు పాండురంగ స్వామి టెంపుల్ దగ్గర ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ సేన, మాల మహానాడు ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సేన రాష్ట్ర కన్వీనర్ దప్పెల్ల దేవదాసు మరియు అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎన్.బి.సాగర్ మాట్లాడుతూ..1947 భారతదేశనికి స్వతంత్రం వచ్చిన తర్వాత దేశంలో అన్ని కులాలకు మతాలకు సమాన హక్కులు కలిగి ఉండాలని భిన్నత్వంలో ఏకత్వంగా అందరు కలిసి మెలిసి జీవించాలని ఆనాటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో కొంతమంది మేధావులతో కలిసి రాజ్యాంగ పరిషత్ కమిటీని ఏర్పాటు చేశారు. రాజ్యాంగ ముసాయిదా కమిటీకి చైర్మన్ గా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ని ఎంపిక చేశారు. ఆయన రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి 1949 నవంబర్ 26 తారీఖున అతిపెద్ద లిఖిత పూరిత రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ప్రొద్దుటూరు నియోజవర్గం అధ్యక్షుడు వై.రాజు దళిత నాయకుడు ఎం. అరుణ్ ఎం. ప్రశాంత్ కుమార్ కెనరా బ్యాంక్ (రిటైర్) డి.శివకుమార్ బి.నాని తదితరులు పాల్గొన్నారు.

## గో ఆధారిత ప్రకృతి వ్యవసాయంతో లాభదాయకం.

**రైతు సాధికార సంస్థ డైరెక్టర్ బాబురావు నాయుడు.**



చింతూరు, నవంబర్ 26 వుదయం న్యూస్ : రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం చింతూరు మండలం రత్నాపురం గ్రామంలో ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం రైతులు ఖాతాలో అన్నదాత సుఖీభవ పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం 5000/ -కేంద్ర ప్రభుత్వం 2000/- కలిపి 7000 /- రూపాయలు జమ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశాన్ని చదివి వినిపించి రైతు ఖాతాలో జమ అయినదో లేదో తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఇల్లా చిన్నరెడ్డి మాట్లాడుతూ డిమాండ్ ఆధారిత వంటలు వండించాలని సమాజంలో నేడు మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకోవాలి అని పంటల మార్పిడి పాటించాలని రాగులు జొన్నలు, సజ్జలు కొర్రలు,వంటి వాటికి మళ్లీ డిమాండ్ వచ్చిందని చిరుధాన్యాల సాగు మరింత పెరగాలని ప్రకృతిలో వచ్చే వాతావరణ మార్పులకు తట్టుకునే పరిష్కారం మార్గంగా ప్రకృతి వ్యవసాయం పెద్ద ఎత్తున అవలంబించాలని ఆయన తెలియజేసారు. రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాబురావు నాయుడు మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలు ఏ విధంగా అయితే మహిళా సాధికారత కోసం ఏర్పాటు చేయడం జరిగిందో అలాగే గో ఆధారిత వ్యవసాయం కోసం రైతులు సంఘాలుగా ఏర్పరచుకొని ప్రకృతి వ్యవసాయం చేయాలని,పురుగు మందులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు మరలాలాలి అని ప్రకృతి వ్యవసాయం పంటలకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉందని ఆ డిమాండ్ తగ్గట్టు రైతులు పండించాలని ఆయన కోరారు తదనంతరం రైతు ఖాతాలో అన్న దాత డబ్బులు జమ అయ్యింది లేదో తెలుసుకొన్నారు. డిస్టిక్ ఇంచార్జ్ భాస్కర్ జీవామృతం ఎలా తయారు చేయాలో డెమో చేసి రైతులకు చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ ఓ బిళ్ళ నేని నరసింహారావు, టీడీపీ సీనియర్ నాయకులు మల్లెల వెంకటేశ్వరరావు, సయ్యద్ ఆసిఫ్, రైతు సాధికార సంస్థ చింతూరు డివిజన్ ఇంచార్జ్ కొండ, సూపర్వైజర్ వెంకటేష్, వాలంటీర్ వెంకన్న జనసేన నాయకుడు కన్నారావు, సచివాలయ సిబ్బంది శివరామకృష్ణ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం




ప్రొద్దుటూరు, నవంబర్ 16, (వుదయం ప్రతినిధి) ప్రొద్దుటూరు లో మూవ్ మెంట్ ఫర్ పీస్ %డ% జస్టిస్ ఆధ్వర్యంలో నవంబర్ 26 న భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కొర్రపాడు రోడ్డులోని ఎస్ కే ఎస్ సి డిగ్రీ కాలేజీలో భారత రాజ్యాంగ పరిరక్షణ – మన బాధ్యత అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, రాయలసీమ ఇన్చార్జి అయూబ్ ఖాన్, సీనియర్ న్యాయవాది దాదా హయాత్, విరసం మహిళ నాయకురాలు వరలక్ష్మి, పాల్గొన్నారు. సభ రాజ్యాంగ పీఠిక పఠనం తో పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ భాష ప్రారంభించారు. అనంతరం ఎంపీజే రాయలసీమ ఇంచార్జ్ అయూబ్ ఖాన్ మాట్లాడుతూ ఎంపీజే ను పరిచయం చేస్తూ రాజ్యాంగం యొక్క ముఖ్య ఉద్దేశాలను విద్యార్థుల కు వివరించారు. జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉమ్రి, మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర వహించినటువంటి మేధావుల పేర్లతో సహా రాజ్యాంగ నిర్మాణానికి పట్టిన కాలం రాజ్యాంగానికి రచించడానికి ఎన్ని దేశాలకు వెళ్ళవలసి వచ్చింది అనే అంశాలను క్లుప్తంగా వివరించడం జరిగింది. న్యాయవాది దాదా హయాత్ ప్రాథమిక విధుల గురించి మాట్లాడుతూ 14 సంవత్సరాల లోపు పిల్లల ను కార్మికులుగా పెట్టుకోకూడదు వారికి విద్య అందించవలెను అని అన్నారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆరు ప్రాథమిక హక్కుల గురించి తెలియజేస్తూ 1) సమానత్వపు హక్కు 2) స్వేచ్ఛ స్వాతంత్ర్యపు హక్కు 3) దోపిడిని నివారించే హక్కు 4) మత స్వాతంత్ర్యపు హక్కు 5) విద్యా సాంస్కృతిక హక్కు 6) రాజ్యాంగ పరిరక్షణ హక్కులు గురించి వివరించారు,

విరసం నాయకురాలు వరలక్ష్మి న్యాయ వ్యవస్థ గురించి మాట్లాడుతూ ప్రభుత్వాలు చట్టసభలలో ఏ విధంగా ఉండాలి న్యాయమూర్తులు, రాష్ట్రపతి, గవర్నర్, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, రాజ్యాంగానికి లోబడి ఏ విధంగా ఉండాలో వివరించారు ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని తుంగలతొక్కుతున్నారు, కావున రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత భారతదేశ పౌరులందరి పై ఉంది. ప్రజలందరికీ సరైన న్యాయం దొరకాలి మరియు ఏదైతే హక్కులు ఉన్నాయో ప్రజలకు ఆ హక్కులు వారికి సమానంగా దొరకాలి అగ్రవర్ణాలకు ఒక నాయ్యం సామాన్యులకు ఒక నాయ్యం దొరుకుతుంది అలా కాక ఎప్పుడైతే దేశంలో పౌరులందరికీ సమానంగా న్యాయం దొరికినప్పుడే ప్రజలు సుఖ సంతోషాలతో ఉండగలరు అన్నారు, ఎంపీజే జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉమ్రి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలకపాత్ర వహించినటువంటి మేధావుల గురించి,అప్పటి సభల గురించి వివరించారు. కాలేజ్ ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పాఠ్యపుస్తకంలో చేర్పిస్తే విద్యార్థి దశ నుంచే రాజ్యాంగం పై అవగాహన పెంచుకొనేందుకు విద్యార్థులకు దోహత పడతాయని సందర్భానుసారం రాజ్యాంగం లో సవరణలు కూడా జరుగుతూ ఉండాలి అని అన్నారు. చివర్లో కాలేజీ లెక్చరర్ సభలో అందరితోనూ రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్, కోశాధికారి ఇస్మాయిల్, సభ్యులు ముక్తార్, ఫర్హాన్ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 28వ తేదీన పర్రచివరలో ఉచిత మెగా వైద్య శిబిరం




అవనిగడ్డ నవంబర్26 (వుదయం ప్రతినిధి):

దివిసీమకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త బొండాడ రాఘవేంద్రరావు 51వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన స్వగ్రామమైన నాగాయలంక మండలం పర్రచివరలో ఈనెల 28వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు బొండాడ ఫౌండేషన్ ప్రతినిధి వంగర శేషగిరిరావు తెలిపారు. అవనిగడ్డ ప్రెస్ క్లబ్ నందు బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శేషగిరిరావు మాట్లాడుతూ బొండాడ గ్రూప్ సి.ఎం.డి రాఘవేంద్రరావు జన్మదినాన్ని పురస్కరించుకుని బొండాడ ఫౌండేషన్ చైర్ పర్సన్ నీలిమ ఆధ్వర్యంలో తాడేపల్లి మణిపాల్ హాస్పిటల్ సౌజన్యంతో ఈ నెల 28వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించే ఈ వైద్య శిబిరంలో గుండె, మూత్రపిండాలు, నరాలు, ఎముకలు, చిన్న పిల్లలకు సంబంధించిన సమస్యలకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించడంతో పాటు మహిళలకు ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు చేయనున్నట్టు చెప్పారు. ఈ అవకాశాన్ని పర్రచివర పరిసర ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా శేషగిరావు కోరారు.

ఈ సమావేశంలో బొండాడ ప్రతినిధి భానుచంద్, ప్రెస్ క్లబ్ కార్యదర్శి పుట్టి శ్రీనివాసరావు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు అలపర్తి గోపాలకృష్ణ, నాగినేని మునీశ్వరరావు, కంచర్లపల్లి వెంకట నాంచారయ్య పాల్గొన్నారు.

## విభిన్నప్రతిభావంతులను ఆదరించాలి

**– హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షుడు ఘనీభాష**




కావలి, ,నవంబర్ 26 (వుదయం ప్రతినిధి): విభిన్న ప్రతిభావంతులను, వారి కుటుంబాలను ప్రతి ఒక్కరూ ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు ఘనీ భాష పేర్కొన్నారు. బుధవారం కావలి విశ్వశాంతి ఉన్నత పాఠశాల నందు హ్యాపీ సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ ఘని బాష ఆధ్వర్యంలో ముసునూరు నివాసి నిరుపేద దివ్యాంగుడు బాజీ, ఆశీయ దంపతుల కుమార్తె వివాహము ఈనెల 30వ తేదీ జరుగబోవు నేపధ్యంలో దివంగత మీరాసాహెబ్ జ్ఞాపకార్థం వారి కుమారుడు మస్తాన్, నౌషాద్ ధాతృత్వముతో 2 బస్తాలు బియ్యం కొంత నగదు అందజేశారు. గౌరవ అతిధి కావలి వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ జమాల్ చేతులమీదుగా అందించడమైనది. సబ్ ఇన్స్పెక్టర్ జమాల్, గౌరవ అధ్యక్షులు బాష లు మాట్లాడుతూ హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘని బాష మనసున్న దాతల, వారి ప్రేమపూర్వక సహకారములతో, పేద, బడుగు, బలహీన వర్గాలు, దివ్యాం గులకు, ఎన్నో సామాజిక సేవా కార్యక్రమములు చేస్తున్నారని, ఒక చిన్న సైకిల్ షాప్ ద్వారా జీవనోపాధి సాగిస్తూ ప్రార్థించే పెదవులకన్నా సహాయం చేసే చేతులు మిన్న అనె సూక్తి తో ఇటువంటి మంచిసేవా కార్యక్రమములు చేస్తున్నారని, అభినందనలు తెలిపారు. పై కార్యక్రమం లో, విశ్వశాంతి రమణయ్య, రత్నమ్మ ఫౌండేషన్ ప్రసాద్ రావు, విశ్రాంత లైబ్రరియన్ ప్రభాకర్ రావు, దేవరకొండ విజయ్, కరీముల్ల, జె సాయి శివ, యం నాగరాజు, హాజరత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లాలో క్రీడల అభివృద్ధికి సహకారం అందించండి.

**కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయను కోరిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్**



కర్నూలు నవంబర్ 26 వుదయం న్యూస్ ప్రతినిధి: క్రీడల్లో కర్నూలు జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయను కోరినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి కర్నూలు జిల్లాకు సంబంధించి క్రీడల అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై ఆయన చర్చించారు. రాయలసీమకు ప్రధాన ప్రాంతీయ కేంద్రంగా మరియు ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి చెందుతున్న ఆర్థిక మరియు విద్యా కేంద్రంగా ఉన్న కర్నూలు, క్రీడా నైపుణ్య సమూహంగా మారడానికి బలమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని వివరించారు. ఖేలో ఇండియా కింద కర్నూలు జిల్లాలో స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం రూ.45.16 కోట్ల విలువైన ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని ఆయనకు వివరాలు ఇచ్చారు. ఇండోర్ స్పోర్ట్స్ హాల్స్, సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, ఫుట్‌బాల్ టర్ఫ్, స్క్వాష్ కోర్ట్ అవసరమని కేంద్ర మంత్రిని కోరారు. ఈ సౌకర్యాలు యువ ప్రతిభను పెంపొందించడమే కాకుండా, స్థానిక ఉద్యోగాలను సృష్టిస్తాయని, యువతకు బలమైన క్రీడా పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తాయన్నారు. వీటన్నింటిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లాను క్రీడల పరంగా అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తాను కృషి చేసినట్లు చెప్పారు. జిల్లా నుండి క్రీడాకారులు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు అన్ని విధాల సహకారం అందిస్తానని చెప్పారు.

## ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సంవిధాన దినోత్సవం




ప్రొద్దుటూరు, నవంబర్ 26, (వుదయం ప్రతినిధి) : సివిఎస్సి, ప్రొద్దుటూరు లోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సంవిధాన దినోత్సవం (రాజ్యాంగ దినోత్సవం / సంవిధాన్ దివస్) కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం విద్యాశాఖ మరియు ఉన్నత విద్యా విభాగం ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సంవిధానంపై అవగాహన పెంపొందించడం, వారిని చైతన్యపరచడం,మరియు రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టేలా ప్రేరేపించడం లక్ష్యంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డా. డి. ఇందిర కార్యక్రమానికి నేతృత్వం వహిస్తూ, భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యాన్ని బలపరచడంలో, హక్కులను రక్షించడంలో, న్యాయం, సమానత్వం అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. విద్యార్థులు స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ స్ఫూర్తిని ఆచరణలో పెట్టాలని సూచించారు. ఇతర ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు, అధ్యాపకులు డా. జీవన, డా. గాయత్రి మరియు అన్ని బోధనా సిబ్బంది పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పీఠిక (ప్రవేశిక) వాచనం, సంవిధాన దిన ప్రతిజ్ఞ, మరియు మూలభూత కర్తవ్యాల ప్రాధాన్యతపై చర్చలు నిర్వహించారు. రాజ్యాంగ అవగాహన ద్వారా దేశ నిర్మాణంలో యువత పాత్రను వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో రాజ్యాంగ విలువల ప్రాధాన్యతపై ప్రభావవంతమైన సందేశం చేరి, బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దేందుకు ప్రేరేపించబడినారు.

## అవనిగడ్డకు రెవెన్యూ డివిజన్ ఆశలు గల్లంతు-వైసీపీ నేత గౌతమ్



అవనిగడ్డ నవంబర్26 (వుదయం ప్రతినిధి):రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాలు మరో ఐదు రెవెన్యూ డివిజన్లు ఏర్పాటుకు మంత్రుల కమిటీ చేసిన సిఫార్సుల మేరకు సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆమోదం తెలుపగా క్యాబినెట్ ముందుకు ప్రతిపాదనలను పంపి నోటిఫికేషన్ విడుదల చేయటానికి సిద్ధమైన విషయం అందరికీ తెలిసిందే. రెవెన్యూ పరంగా ఉన్న అనేక సమస్యలను త్వరగా పరిష్కరించుకోవాలంటే ఓల్డ్ దివిసీమలోని మండలాలను కలుపుతూ అవనిగడ్డలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్.. మన ప్రాంత వాసులలో బలంగా ఉండగా, కొద్ది రోజుల క్రితం మన ప్రాంత కూటమినేతలు కొందరు అవనిగడ్డలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి వినతిపత్రం ఇచ్చినట్లు త్వరలోనే అవనిగడ్డకు రెవెన్యూ డివిజన్ వచ్చేస్తున్నట్లుగా మీడియా వేదికగా ప్రచారం చేసుకోగా ఇప్పుడు ప్రభుత్వ ప్రతిపాదన చూస్తుంటే వారు కేవలం ప్రచార ఆర్భాటమే చేశారు తప్ప రెవెన్యూ డివిజన్ సాధించే దిశగా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఏ విధమైన కనీస ప్రయత్నం కూడా చేసినట్లు కనబడటం లేదని వైసిపి నేత గౌతమ్ విమర్శించారు.. పోరాటాలు చేస్తే పనులు జరగవని నీతులు చెబుతున్న అవనిగడ్డ ఎమ్మెల్యే ఏ ప్రయత్నం చేయకుండా అవనిగడ్డకు రెవెన్యూ డివిజన్ ఏ విధంగా సాధిస్తారో ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరణ ఇవ్వాలని, ఇంకా నోటిఫికేషన్ విడుదల కానందున ఇప్పటికైనా మేల్కొని అవనిగడ్డకు రెవెన్యూ డివిజన్ సాధించే ప్రయత్నాలు చేయాలని గౌతమ్ డిమాండ్ చేశారు.

# ప్లాస్టిక్ వ్యర్థాల వాడకాన్ని పూర్తిగా నిషేధించాలి

## నగర ప్రజలకు కమిషనర్ పి.విశ్వనాథ్ విజ్ఞప్తి



కర్నూలు నవంబర్ 26 వుదయం న్యూస్ ప్రతినిధి :ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నియమాలు%-%2016 ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఆదేశాలను అనుసరించి నగరంలో ప్లాస్టిక్ వినియోగ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టుతున్నట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. బుధవారం ఆయన పారిశుద్ధ్య విభాగ సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

ప్లాస్టిక్ వ్యర్థాల తగ్గింపు, నిషేధిత ప్లాస్టిక్ నిర్మూలన, సింగిల్%-%యూజ్ ప్లాస్టిక్ పూర్తిస్థాయి అరికట్టింపుపై దశలవారీ చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులకు దిశానిర్దేశాలు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే జిల్లాస్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని కమిషనర్ తెలిపారు. ఈ కమిటీలో జాయింట్ కలెక్టర్ (ఛైర్మన్), కమిషనర్ (కన్వీనర్), డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ సెంటర్, లేబర్ శాఖ, వెయిట్స్ అండ్ మెజర్‌మెంట్స్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, సిపెట్, మాన్యుఫాక్చరింగ్ అసోసియేషన్ ప్రతినిధులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. కమిటీ ప్రతి నెలా సమావేశమై మున్సిపల్ స్థాయి కమిటీ నివేదికలను సమీక్షించి తదనుగుణంగా అమలు చర్యలు తీసుకుంటుందని వివరించారు.

నగరపాలక పరిధిలో ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణను మరింత వేగవంతం చేయాలని సంబంధిత విభాగ సిబ్బందికి కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. నిషేధిత ప్లాస్టిక్‌పై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, ఉల్లంఘనలు గుర్తించిన చోట నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల్లో ప్రత్యామ్నాయ వినియోగాలను ప్రోత్సహించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కమిషనర్ పేర్కొన్నారు. ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని కమిషనర్ ఆదేశించారు. జిల్లాస్థాయి కమిటీ నిర్ణయాల మేరకు చేపట్టిన చర్యల వివరాలను సమయానుసారంగా నివేదిక రూపంలో సమర్పించాలని ఆయన స్పష్టం చేశారు.

# రైతు,కార్మిక హక్కులను హరిస్తున్న నల్ల చట్టాలను రద్దు చేయాలి

## కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎ సూర్య ప్రకాష్ రెడ్డి




కర్నూలు నవంబర్ 26 వుదయం న్యూస్ ప్రతినిధి: రైతు కార్మిక హక్కులను హరిస్తున్న నల్ల చట్టాలను రద్దు చేయాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు సూచన మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నూతన నాలుగు లేబర్ కోడ్స్ రద్దుచేసి, కార్మిక, రైతుల హక్కులు కాపాడాలని కర్నూలు నగరంలో ఆర్ఎస్ రోడ్డు సర్కిల్ నుంచి రైల్వే స్టేషన్ వరకు కిసాన్ కాంగ్రెస్ మరియు కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ ప్రదర్శన నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న,

మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే రాఘవేందర్ రెడ్డి, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, కార్మిక సంఘాల నాయకులు మహేష్, జేమ్స్, ఆనందం, రైతులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో లోతైన విచారణ నిర్వహించాలి-కోలా బాలాజీ వర్మ



మోపిదేవి నవంబర్26 (వుదయం ప్రతినిధి):మోపిదేవిలోని మత్స్యకారుల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో నాడు నేడు నిధులు గోల్మాల్పై లోతైన విచారణ నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అగ్నికుల క్షత్రియ సంఘం రాష్ట్ర ప్రతినిధి కోలా బాలాజీ వర్మ డిమాండ్ చేశారు.. పాఠశాలలో నాడు నేడు నిధులు గోల్మాల్పై బుధవారం రెండో రోజు అధికారుల విచారణ జరిగింది. సమగ్ర శిక్ష అభియాన్ ఏ ఈ రాంబాబు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఫణి కుమార్ లు ఇప్పటివరకు జరిగిన పనుల వివరాలను నమోదు చేశారు.. ఫేస్ 2 నాడు నేడులో భాగంగా పాఠశాలకు మంజూరైన 50.99 లక్షలలో 30 లక్షలు విడుదల అయ్యాయని వాటికి సంబంధించి ఇప్పటివరకు ఏమి పనులు చేశారు వివరాలు స్వయంగా పరిశీలించి నమోదు చేసుకున్నారు.. పాఠశాలలో రెండో రోజు జరుగుతున్న విచారణ తీరును బాలాజీ వర్మ, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ నాడు నేడు పనులకు సంబంధించి పేరెంట్స్ కమిటీ తీర్మానం, సభ్యుల సంతకాలు లేకుండానే ప్రధానోపాధ్యాయులు వారి ఇష్టానుసారం పనులు చేసినట్లు ఆరోపించారు. నిధులు డ్రా చేసే సమయంలో పేరెంట్స్ కమిటీ సభ్యుల సంతకాలు లేకుండానే ప్రధానోపాధ్యాయులు వారికి సంబంధించిన అనుచరులు సంబంధం లేని వ్యక్తుల పేరున వ్యక్తిగతంగా చెక్కులు రాసి నిధులు డ్రా చేసుకోవడం జరిగిందని ఆరోపణలు ఉన్నాయన్నారు. సమగ్ర శిక్ష అభియాన్, జిల్లా విద్యాశాఖ అధికారులు వీటిని దృష్టిలో ఉంచుకుని నిధుల గోల్మాల్పై లోతైన విచారణ నిర్వహించాల్సిందిగా విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు.

# ప్రజా దర్బార్ ద్వారా సమస్యల పరిష్కారం

## అర్జీలు స్వీకరించి పరిష్కారానికి అధికారులకు సూచనలు చేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



అవనిగడ్డ నవంబర్26 (వుదయం ప్రతినిధి):రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. బుధవారం అవనిగడ్డ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలోని నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పలు అంశాలపై 23 అర్జీలు సమర్పించారు. అర్జీలను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు పరిశీలించి, పరిష్కారాలపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, రెవిన్యూ, మండల పరిషత్ అధికారులు, ఆర్.అండ్.బీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్.డబ్ల్యూ.ఎస్, డ్రైనేజీ శాఖల డీఈలు, ఏఈలు పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు, సీవీఏపీ కార్యాలయ సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# ఉద్యోగ విరమణ చేసిన మేనేజర్ నియామకం కమీషనర్ స్వార్థానికా...!? ప్రజా ప్రయోజనాలకా...!?

**లక్షల రూపాయల ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయడమే కమీషనర్ లక్ష్యమా...!?**
**నాయుడుపేట పురపాలక సంఘంలో కమిషనర్ అవలంబిస్తున్న తీరుపై మండిపడుతున్న ప్రజానీకం.**




నాయుడుపేట, నవంబర్ 26, వుదయంప్రతినిధి: ఆ కార్యాలయంలో విధులలో చేరి దాదాపు ఏడాది పూర్తి చేసుకున్నారు...! విధులలో చేరినప్పటి నుంచి ఇప్పటివరకు వివాదాలతోనే నడుస్తున్నారు...!? ఆ అధికారి ఏమి చేసినా తన స్వార్థం కోసమే తప్ప ప్రజలకు వరగబెట్టింది ఏమీ లేదని ప్రజలు చర్చించుకుంటున్న విషయం తిరుపతి జిల్లా నాయుడుపేట పురపాలక సంఘంలో చోటు చేసుకుంటుంది. నాయుడుపేట పురపాలక సంఘం కమిషనర్ విధులలో చేరి దాదాపు ఏడాది పూర్తి చేసుకున్నారు. ఆనాటి నుంచి నేటి వరకు వివాదాలతోనే ఉద్యోగం నిర్వహిస్తున్నారనే ప్రచారం నడుస్తుంది. తాజాగా శ్రీకాళహస్తి పురపాలక సంఘంలో ఉద్యోగ విరమణ చేసిన మేనేజర్ ను తిరిగి నాయుడుపేట పురపాలక సంఘంలో నియమించుకోవడంపై ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. ప్రభుత్వం పురపాలక సంఘంలో మేనేజర్ ను నియమిస్తే కమీషనర్ అక్రమ సంపాదనను కూడ పెట్టుకునేందుకు లెక్కలను తారుమారు చేసే విధంగా ఉద్యోగ విరమణ పొందిన తన సామాజిక వర్గానికి చెందిన మరో మేనేజర్ కు ఉద్యోగం కల్పించారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. నాయుడుపేట పురపాలక సంఘంలో ఇప్పటికే అభివృద్ధిలో వెనుకబడిందని వాదన వినిపిస్తుంది. ఈ నేపథ్యంలో ఏడాదికి ప్రజల సొమ్మును లక్షల రూపాయలు వెచ్చించి కమీషనర్ సామాజిక వర్గానికి చెందిన మరో మేనేజర్ నియమించడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తుండడం విశేషం. కమీషనర్ అక్రమ సంపాదనను కూడబెట్టుకునేందుకు నియమించుకున్న మరో మేనేజర్ కు ఇద్దరు సహాయకులను నియమించి కార్యాలయంలోనే ఓ రహస్య గదిని ఏర్పాటు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. కార్యాలయానికి వచ్చే ప్రజలకు సంబంధం లేకుండా ఓ రహస్య గదిలో కమిషనర్ ఏర్పాటు చేసుకున్న మేనేజర్ ఆయన సహాయకులు విధులు నిర్వహిస్తుండే విధానంపై ప్రజలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నాయుడుపేట పురపాలక సంఘంలో ఇప్పటివరకు సజావుగా సాగిన పరిపాలనను ఇప్పుడే రహస్య గదిలో పరిపాలన సాగిస్తున్న విధానంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవడం విశేషం. ఉద్యోగ విరమణ చేసిన మేనేజర్ నియామకం పురపాలక సంఘం అభివృద్ధికా...!? లేక కమీషనర్ అక్రమ సంపాదనను కూడా పెట్టేందుకా...!? అని ప్రజల బాహాటంగా ప్రశ్నించడం మరో విశేషం. ఈ తంతంతా కమీషనర్ ను ప్రశ్నించే అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని లేరనే ఆలోచనతో నియంత ధోరణిలో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పదోన్నతి పొందిన కమిషనర్ బదిలీని ఆపుకుని నాయుడుపేటలో అక్రమ సంపాదన కూడబెట్టుకునేందుకే మరో మేనేజర్ నియమించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కమీషనర్ ను ప్రశ్నించకుండా ఉండే విధంగా ఇటు ప్రజాప్రతినిధులను అటు ఉన్నతాధికారులను ప్రలోభాలతో ప్రసన్నం చేసుకుంటూ పబ్బం గడుపుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మొత్తానికి నియంత ధోరణితో పాలన కొనసాగిస్తూ ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయడమే లక్ష్యంగా వ్యక్తిగత మేనేజర్ ను నియమించుకున్న కమిషనర్ వ్యవహార శైలిపై ఉన్నతాధికారుల సమగ్ర విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పురపాలక సంఘం ప్రజలు కోరుతున్నారు.

# టిడిపి నేత దారుణ హత్య!

**- గుర్తు తెలియని వ్యక్తులు గా విచారిస్తున్న పోలీస్ యంత్రాంగం**
**- సంఘటన స్థలాన్ని పరిశీలించిన కావలి ఎమ్మెల్యే**



నెల్లూరు, నవంబరు 26, వుదయం న్యూస్:నెల్లూరు జిల్లా జలదంకి మండలం గట్టుపల్లి చింతలపాలెంలో బుధవారం దారుణ హత్య చోటుచేసుకుంది. తన కోళ్ల ఫారంలో టిడిపి నేత గొట్టిపాటి ప్రసాద్ నాయుడును గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు గొంతు కోసి హత్య చేసినట్లు అనుమానిస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న కావలి డి.ఎస్.పి శ్రీధర్, జలదంకి ఎస్ఐ లతీపున్నీసా, కావలి రెండవ పట్టణ సిఐ గిరిబాబు తదితర పోలీస్ యంత్రాంగం పరిశీలించారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మృతదేహాన్ని పరిశీలించి
హత్య వివరాలను పోలీసు అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేను చూసిన వెంటనే కన్నీరుమున్నీరైన ప్రసాద్ నాయుడు కుటుంబ సభ్యులు విలపించారు. సందర్భంగా కుటుంబాన్ని ఓదార్చారు. నిందితులను కఠినంగా శిక్షిస్తామని వారికి హామీ ఇచ్చారు. కావలి డీఎస్పీ శ్రీధర్ మాట్లాడుతూ కేసు దర్యాప్తును వేగవంతం చేసి వాస్తవాలు వెలుగులోకి తీసుకుని వచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అట్టహాసంగా నిడదవోలు డైమండ్ జూబ్లీ వేడుకలు ప్రారంభం

**ముఖ్య అతిథిగా విచ్చేసిన పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణకు మంత్రి కందుల దుర్గేష్ ఘనస్వాగతం**
**నిడదవోలు మున్సిపాలిటీ ఏర్పాటై 60 ఏళ్లు పూర్తైన సందర్భంగా నవంబర్ 26 నుండి 28 వరకు వేడుకల నిర్వహణ**
**నిడదవోలును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ ప్రకటన**
**15 నెలల కాలంలో నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధికి రూ.400 కోట్లు ఖర్చు చేశామని, పట్టణంలో రూ.151 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వెల్లడి**
**నిడదవోలును గ్రేడ్ 1 మున్సిపాలిటీగా గుర్తించాలని మంత్రి నారాయణకు విజ్ఞప్తి చేసిన మంత్రి కందుల దుర్గేష్**
**నిడదవోలును స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ ప్రకటన**





నిడదవోలు నవంబర్ 26 వుదయం ప్రతినిధి

నిడదవోలును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. నిడదవోలు పురపాలక సంఘం ఏర్పాటై 60 ఏళ్లు పూర్తైన సందర్భంగా నవంబర్ 26 నుండి 28 వరకు స్థానిక లయన్స్ క్లబ్ లో నిర్వహిస్తున్న వజ్రోత్సవ వేడుకలకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ నేపథ్యంలో సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గణేష్ చౌక్ నుండి ఐ లవ్ నిడదవోలు పార్క్ సెంటర్ వరకు దాదాపు 150 మంది కళాకారులతో తప్పెటగుళ్లు, కూచిపూడి, భరతనాట్యం, డప్పులు, గరగలు వంటి జానపద కళా నృత్యాలతో పూల వర్షం కురిపించి మంత్రి కందుల దుర్గేష్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గణేష్ చౌక్ వద్ద కొలువై ఉన్న గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కోటసత్తెమ్మ తల్లి చిత్రపటాన్ని మంత్రి నారాయణకు బహుమతిగా అందించారు.వేదమంత్రాలు, మేళతాళాల మధ్య జ్యోతి ప్రజ్వలనతో వజ్రోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అనంతరం రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి అతిథులు అందరూ ఘన నివాళులు అర్పించారు. ఆ తర్వాత మా తెలుగు తల్లికి మల్లెపూదండ అంటూ రాష్ట్ర గీతాలాపన జరిగింది. ఈ సందర్భంగా నిడదవోలు డైమండ్ జూబ్లీ వేడుకల పోస్టర్ ఆవిష్కరించారు.అనంతరం మున్సిపాలిటీ ఏర్పడ్డప్పటి నుండి ఇప్పటి వరకు పనిచేసిన ఛైర్మన్లు,కౌన్సిలర్లు, అభివృద్ధిలో భాగమైన సేవా సంస్థలను, పౌరులను సన్మానించారు.నారాయణ ప్రకటనమంత్రి కందుల దుర్గేష్ వినతి మేరకు నిడదవోలును స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. ఇప్పటికే ఈ విషయమై రిజల్యూషన్ చేసేందుకు కమిషనర్, సెక్రటరీతో మాట్లాడానన్నారు.ఉత్సవాలు అయ్యే నాటికి 28వ తేదీ సాయంత్రం మున్సిపాలిటీ అప్ గ్రేడ్ జీవో కాపీని అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ప్రభుత్వ విప్, తాడేపల్లి గూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, నిడదవోలు మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ,నిడదవోలు మున్సిపల్ కమిషనర్ టి.ఎల్.పి.ఎస్.ఎస్. కృష్ణవేణి, కౌన్సిలర్లు, అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వుదయం






# బిజినెస్



## దేశ జీడీపీ వృద్ధి అంచనాలను పెంచిన ఇండ్-రా




ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీ వృద్ధి అంచనాలను 7 శాతానికి పెంచుతున్నట్లు ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్(ఇండ్-రా) మంగళవారం ప్రకటనలో వెల్లడించింది. ఇందుకు ప్రధానంగా జూన్ త్రైమాసికంలో అధిక వృద్ధి నమోదవడంతో పాటు ప్రపంచ వృద్ధి, వాణిజ్యంపై అమెరికా సుంకాల పెంపు పెద్దగా ప్రభావం చూపకపోవడం కూడా కారణమని అభిప్రాయపడింది. ఇండ్-రా తాజా అంచనాలు గతంలో ప్రకటించిన 6.3 శాతం కంటే 70 బేసిస్ పాయింట్లు ఎక్కువగా ఉన్నాయి. ఈ ఏడాది జూలై తర్వాత నుంచి దేశీయ, ప్రపంచ పరిణామాల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నాయి. అమెరికా అన్ని దేశాల వస్తువులపై సుంకాలను పెంచడంతో ప్రపంచ ఆర్థికవ్యవస్థ కొన్ని పెద్ద సవాళ్లను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా ఆగస్టు నుంచి భారత్‌పై సుంకాలు చాలా ఎక్కువగా ఉన్నాయి, ఇది ప్రపంచ వాణిజ్యం అనిశ్చితిని సృష్టించింది. అయితే, పలు సానుకూల పరిణామాలు భారత వృద్ధి స్థిరంగా కొనసాగేందుకు దోహదపడుతున్నాయి. ముఖ్యంగా ఊహించిన దానికంటే వేగంగా ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం, జీఎస్టీ 2.0 సంస్కరణలు కీలకమైనవని ఇండ్-రా చీఫ్ ఎకనమిస్ట్ దేవేంద్ర కుమార్ పంత్ అన్నారు.

## రూ. 11.49 లక్షలతో మార్కెట్లోకి టాటా సియెరా




దేశీయ అతిపెద్ద వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ తన ఐకానిక్ మోడల్ సియెరాను తిరిగి మార్కెట్లో విడుదల చేసింది. దీని ప్రారంభ ధర రూ.11.49 లక్షలుగా నిర్ణయించామని చెప్పిన కంపెనీ, కొత్త మోడల్ కోసం బుకింగ్‌లు డిసెంబర్ 16 నుంచి మొదలవుతాయని, కంపెనీ డీలర్‌షిప్‌ల వద్ద లేదంటే ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకోవచ్చని స్పష్టం చేసింది. డెలివరీలు కొత్త ఏడాది జనవరి 15 నుంచి ప్రారంభమవుతాయని వెల్లడించింది. తొలిసారిగా 1991లో వాహన రంగంలోకి వచ్చిన సియెరా మోడల్ కారును 2003లో నిలిపేశారు. మళ్లీ 20 ఏళ్లకు పైగా విరామం తర్వాత టాటా ఈ కారును 'రీ-బర్త్ ఆఫ్ ఎ లెజెండ్'గా తీసుకొచ్చింది. డిజైన్ పరంగా పాత కారును తలపించేలా చూసుకున్న టాటా, 1.5 లీటర్ పెట్రోల్, డీజిల్ ఇంజిన్లతో పాటు 6-స్పీడ్ ఆటోమెటిక్, మాన్యువల్ ఆప్షన్లలో లభిస్తుంది. బెంగాల్ రూజ్ (ఎరుపు), అండమాన్ అడ్వెంచర్ (పసుపు), కూర్గ్ క్లౌడ్స్ (సిల్వర్), మున్నార్ మిస్ట్ (గ్రీన్), మింటల్ గ్రే, ప్రిస్టైన్ వైట్ మొత్తం ఆరు రంగుల్లో అందుబాటులోకి వస్తుంది. పవర్డ్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్స్, పానరోమిక్ సన్‌రూఫ్, డ్యూయెల్ జోన్ ఆటోమెటిక్ క్లైమేట్ కంట్రోల్ వంటి ఫీచర్లు ఈ కారులో ఉన్నాయి. లెవెల్-2 అడాస్‌తో వస్తుండటంతో 20 కంటే ఎక్కువ భద్రతాపరమైన ఫీచర్లను కంపెనీ అందిస్తోంది.

## అమల్లోకి కొత్త లేబర్ కోడ్స్.. తగ్గనున్న చేతికొచ్చే వేతనం




కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఉద్యోగులు/కార్మికులకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. ప్రస్తుతం అమల్లో ఉన్న 29 కార్మిక చట్టాల స్థానంలో.. నాలుగు కొత్త కార్మిక కోడ్స్‌ను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. 2025, నవంబర్ 21 నుంచి ఇవి అమల్లోకి వచ్చాయి. కొత్త కార్మిక చట్టాలతో.. కార్మికులు, ఉద్యోగులు, గిగ్ వర్కర్స్, ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయిస్, అసంఘటిత రంగ కార్మికులు ఇలా అందరికీ మేలు చేసేలా తెచ్చినట్లు కేంద్రం ప్రకటించింది. మరింత మెరుగైన సామాజిక ఉద్యోగ భద్రత అందుతుందని హామీ ఇస్తోంది. కొత్త కార్మిక చట్టాల నేపథ్యంలో.. ఉద్యోగులకు వేతన గణనలో కూడా కీలక మార్పు చోటు చేసుకోబోతోంది. మొత్తం వేతనంలో అలవెన్సులు 50 శాతానికి మించొద్దని కొత్త నిబంధనలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే.. శాలరీ స్ట్రక్చర్‌లో మార్పులు వస్తే.. దానికి అనుగుణంగానే ఉద్యోగులకు చేతికి అందే వేతనం తగ్గుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. 29 కార్మిక చట్టాల స్థానంలో.. వేతనాల కోడ్- 2019, సామాజిక భద్రతా కోడ్- 2020, పారిశ్రామిక సంబంధాల కోడ్- 2020, వృత్తి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్- 2020 ను కేంద్రం తీసుకొచ్చింది. ఈ కార్మిక చట్టాలకు సంబంధించి పూర్తి మార్గదర్శకాల్ని 45 రోజుల్లో కేంద్రం వెలువరించనుంది. ఈ నిబంధనలకు అనుగుణంగా.. అప్పుడు ఉద్యో గుల శాలరీ విధానంలో కంపెనీ లు.. మార్పు చేసుకోవాల్సి ఉంటుంది. కొత్త కార్మిక కోడ్స్ లో వేత నాల విభాగాల్లో వేతనం అనే పదాన్ని నిర్వచించారు. ఇక్కడ అలవెన్సులు 50 శాతానికి మించొద్దు. అంటే బేసిక్ పే (కనీస వేతనం), డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ), రిటైనింగ్ అలవెన్స్ 50 శాతం వరకు ఉండాలి. ఇప్పట్లో చాలా కంపెనీలు.. బేసిక్ ప్లస్ డీఏను తక్కువగా చూపిస్తూ.. అలవెన్సుల రూపంలోనే ఎక్కువ చెల్లిస్తుంటాయి. ఇప్పుడు కొత్త చట్టం ప్రకారం.. వేతనాల గణన మార్చాల్సి వస్తుంది. అంటే ఇక్కడ వేతనం పెరిగినప్పుడు.. ఆ మేర పీఎఫ్ కాంట్రిబ్యూషన్ కూడా పెరుగుతుంటుంది. ఈ క్రమంలోనే చేతికొచ్చే వేతనం తగ్గుతుందన్నమాట. అప్పుడు రిటైర్మెంట్ తర్వాత వచ్చే మొత్తం సహా గ్రాట్యుటీ కూడా ఎక్కువ మొత్తం లభిస్తుంది.

## ఏప్రిల్ 1 నుంచి కొత్త ట్యాక్స్ రూల్స్..

ఆదాయ పన్ను చరిత్రలో అతిపెద్ద సంస్కరణకు రంగం సిద్ధమైంది. ఏప్రిల్ 1, 2026 నుంచి కొత్త ఆదాయ పన్ను చట్టం అమల్లోకి రానుంది. ఈ కొత్త చట్టం 1961 నాటి పాత చట్టం స్థానాన్ని భర్తీ చేయనుంది. ఆదాయపు పన్నుల సంబంధించి సామాన్య పన్ను చెల్లింపుదారుల కోసం పన్నుల పక్రియను మరింత సరళతరం చేయాలని, ఐటీఆర్ ఫారాలను సులభతరం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పాత చట్టంలోని చాలా అంశాల్లో మార్పులు చేశారు. పలు క్లిష్టమైన పదాలను తొలగించారు. ప్రస్తుతం ఉన్న 1961 చట్టంలో 819 సెక్షన్లు, సంక్లిష్టమైన నిబంధనలు ఉండడంతో సాధారణ పన్ను చెల్లింపుదారులకు అర్థం చేసుకోవడం కష్టతరంగా ఉండేది. అయితే కొత్త చట్టంలో సెక్షన్లు తగ్గించారు. పన్నుల భాషను సైతం సరళతరం చేశారు. దీని వల్ల పన్ను చట్టాన్ని అర్థం చేసుకోవడానికి న్యాయపరమైన భాషపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. పత్రాలు ఏ ఆదాయం ఏ సెక్షన్ పరిధిలోకి వస్తుందో తెలుసుకోవడం చాలా ఈజీగా ఉండనుంది. ఐటీఆర్ ఫారాల సంక్లిష్టత అనేది ట్యాక్స్ పేయర్లకు ఎప్పుడూ ఒక పెద్ద సమస్యగా ఉండేది. కొత్త చట్టంతో పాటు సరళీకృత ఐటీఆర్ ఫారాలను కూడా ప్రవేశపెట్టనున్నారు. వచ్చే ఏడాదికి సంబంధించిన ఐటీఆర్ ఫారాలను జనవరి నెలలోనే విడుదల చేస్తామని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు సైతం ఇటీవలే ప్రకటించింది. ఐటీఆర్ ఫారాలు తగ్గనున్నాయి. అనవసరమైన షెడ్యూళ్లను తొలగిస్తారు. ఒకే సమాచారాన్ని పదేపదే నింపాల్సిన అవసరం ఉండదు. ముందుగా నింపి ఉంచే డేటా పరిధి విస్తరిస్తుంది. ధ్రువీకరణ పక్రియ సులభమవుతుంది. దీంతో జీతం తీసుకునే ఉద్యోగులు, చిన్న వ్యాపారాలు, ఫ్రీలాన్సర్లకు పన్ను దాఖలు పక్రియ వేగంగా తక్కువ శ్రమతో కూడుకున్నదిగా మారుతుంది. పన్ను చెల్లింపుదారులలో తరచుగా గందరగోళాన్ని సృష్టించే అంశం ప్రీవియస్ ఇయర్, అసెస్‌మెంట్ సంవత్సరం. కొత్త చట్టంలో వీటిని మార్చారు. ఇకపై పన్ను సంవత్సరం అనేది తీసుకొచ్చారు. ఇకపై ఎలాంటి గందరగోళం ఉండదు. దీంతో మీ ఆదాయం ఏ సంవత్సరానిది? దానిపై పన్ను చెల్లించాల్సిన సంవత్సరం ఏది? మీరు రిటర్నులు దాఖలు చేయాల్సిన సంవత్సరం ఏది? ఈ మూడు అంశాలను ఒకే ఫ్రేమ్‌వర్క్ కింద సులభంగా అర్థం చేసుకోవచ్చు. దీని వల్ల పన్ను లెక్కలు మరింత స్పష్టంగా, నేరుగా ఉంటాయి. సాధారణంగా కొత్త చట్టం వస్తే, పన్ను రేట్లు మారుతాయని చాలా మంది భావిస్తారు. అయితే, ఈసారి ప్రభుత్వం దృష్టి రేట్లను మార్చడంపై కాకుండా నిబంధనలను సరళతరం చేయడంపై ఉంది. అంటే, పన్ను శ్లాబులు, సర్‌చార్జీలు లేదా సెస్ వంటి వాటిలో పెద్దగా మార్పులు చేయలేదు. ఇది మధ్యతరగతి, జీతం తీసుకునే ఉద్యోగులకు ఊహించని పన్ను భారం ఉండదనే పెద్ద ఉపశమనం.




## ఉచితంగా 'అడోబ్ ఫోటోషాప్' సబ్‌స్క్రిప్షన్

అందరినీ ఆశ్చర్యపరుస్తూ టెక్ దిగ్గజం గూగుల్ కీలక నిర్ణయం తీసుకుంది. గూగుల్ క్రోమ్ బ్రౌజర్ కస్టమర్లకు ఇమేజ్-ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్ అడోబ్ ఫోటోషాప్ ప్రీమియం వెబ్ వెర్షన్‌ను పూర్తి ఉచితంగా అందించాలని నిర్ణయించింది.భారత్‌తో పాటు అనేక దేశాల్లో సైలెంట్‌గా అందుబాటులోకి తెచ్చిన ఈ లిమిటెడ్ టైమ్ ఆఫర్ 2026, చివరి వరకు ఎలాంటి ఛార్జీలు లేకుండా అందిస్తున్నట్టు గూగుల్ వెల్లడించింది. గూగుల్ క్రోమ్ ఎక్స్‌టెన్షన్ ద్వారా లభిస్తున్న ఈ ఫీచర్‌ను ప్రత్యేకంగా డౌన్‌లోడ్ చేసుకోవాల్సిన అవసరం లేదు. దీన్ని ఉపయోగించడానికి గూగుల్ క్రోమ్‌లో ఫోటోషాప్ ఎక్స్‌టెన్షన్‌ను యాడ్ చేసుకోవాలి. గూగుల్ క్రోమ్ బ్రౌజర్‌లో ఫోటోషాప్ క్రోమ్ ఎక్స్‌టెన్షన్ సెర్చ్ చేస్తే లభిస్తుంది. డిసెంబర్ 8లోపు చేసుకున్న వారికి 12 నెలల పాటు ఉచితంగా యాక్సెస్ లభిస్తుంది. రానున్న రోజుల్లో కొత్త ఫీచర్లు కూడా యాడ్ చేస్తామని అడోబ్ తెలిపింది. ఆన్‌లైన్‌లోనే ఇమేజ్ ఎడిటింగ్ అవసరమైన వారికి ఇది పనికొస్తుంది. ఈ ఎక్స్‌టెన్షన్ క్రోమ్ వెబ్‌స్టోర్ నుంచి కూడా యాడ్ చేసుకోవచ్చు. సాధారణంగా మనదేశంలో అడోబ్ ఫోటోషాప్ కోసం నెలకు సుమారు రూ. 1,999 ధర ఉంటుంది.




# హార్దిక్ పునరాగమనం

గాయంతో అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమైన భారత అగ్రశ్రేణి ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య దేశవాళీలో పునరాగమనం చేయనున్నాడు. బుధవారం ప్రారంభంకానున్న సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 ట్రోఫీలో బరోడా తరఫున బరిలో దిగనున్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరి- మార్చిలో భారత్ లో జరుగనున్న టీ20 ప్రపంచకప్‌నకు ముందు ఫామ్, ఫిట్‌నెస్ నిరూపించుకోడానికి హార్దిక్ కు ఇదే సరైన వేదిక. మరోవైపు ఐపీఎల్ ఆటగాళ్ల వేలానికి ముందు తామేంటో నిరూపించేందుకు యువ ప్రతిభావంతులకు ముస్తాక్ అలీ ట్రోఫీ సువర్ణావకాశమే. హైదరాబాద్‌లో గ్రూపు-సి మ్యాచ్‌లు జరగనుండగా.. పూల్-ఎ, బి, డి పోరాటాలకు వరుసగా అహ్మదాబాద్, కోల్‌కతా, లఖ్‌నవూ ఆతిథ్యమివ్వనున్నాయి. బుధవారం జింఖానా మైదానంలో గుజరాత్‌తో సర్వీసెస్, హరియాణాతో పుదుచ్చేరి.. ఉప్పల్ స్టేడియంలో హిమాచల్‌ప్రదేశ్‌తో పంజాబ్, బెంగాల్‌తో బరోడా తలపడనున్నాయి. భారత స్టార్ ఓపెనర్ అభిషేక్‌శర్మ పంజాబ్ జట్టులో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాడు. శార్దూల్ ఠాకూర్ సారథ్యంలోని ముంబయి డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలో దిగు తోంది.



## టీ20 ప్రపంచకప్ 2026 షెడ్యూల్ విడుదల

ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ 2026 షెడ్యూల్ వచ్చేసింది. వచ్చే ఏడాది జరగనున్న ఈ టోర్నీకి సంబంధించిన షెడ్యూల్‌ను ఐసీసీ మంగళవారం సాయంత్రం విడుదల చేసింది. 2026 ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు టోర్నీ జరగనుంది. భారత్, శ్రీలంక సంయుక్త వేదికల్లో మ్యాచ్‌లు జరుగుతాయి. భారత్‌లోని ఐదు వేదికలు, శ్రీలంకలోని 3 వేదికల్లో ఈ మ్యాచ్‌లు జరుగుతాయి. ఇక లీగ్ దశలో మరోసారి భారత్ పాక్ తలపడనున్నాయి. ఈ రెండు జట్లూ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా భారత్, పాక్ మ్యాచ్ జరగనుంది. భారత్, శ్రీలంక ఆతిథ్య దేశాలుగా ఫిబ్రవరి 7న ఈ మెగా ఈవెంట్ ప్రారంభం కానుంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్‌కు రోహిత్ శర్మ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నాడు. భారత్‌లోని 5 వేదికల్లో టోర్నీ జరగనుంది. అహ్మదాబాద్, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబైలో ఈ మ్యాచ్‌లు జరుగుతాయి. శ్రీలంకలోని మూడు వేదికలు ఈ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. క్రితం సారి మాదిరిగానే ఈసారి కూడా టోర్నీలో 20 జట్లు భాగం కానున్నాయి. ఇందులో భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, వెస్టిండీస్, యూఎస్ఏ, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే, ఐర్లాండ్, ఇంగ్లాండ్, నెదర్లాండ్స్, ఇటలీ, నేపాల్, పాకిస్థాన్ ఉన్నాయి. ముంబైలో జరిగిన షెడ్యూల్ విడుదల కార్యక్రమంలో భారత స్టార్ బ్యాటర్, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, భారత టీ20 జట్టు సారథి సూర్యకుమార్ యాదవ్, భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ పాల్గొన్నారు. భారత్‌కు 2024 ప్రపంచ కప్ సాధించి పెట్టిన రోహిత్ శర్మను వచ్చే ఏడాది జరిగే టీ20 ప్రపంచకప్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించారు. ఇక గ్లోబల్ ట్రోఫీ టూర్ డిసెంబర్ 1 నుంచి ప్రారంభం కానుంది.

ఫిబ్రవరి 15న భారత్ వర్సెస్ పాకిస్థాన్ మ్యాచ్



## స్మృతి కాదు.. నా కొడుకే పెళ్లి ఆపేశాడు..

స్మృతి మందాన, పలాష్ ముచ్చల్ వివాహ వేడుక అర్ధాంతరంగా నిలిచిపోయిన సంగతి తెలిసిందే. స్మృతి మందాన తండ్రి శ్రీనివాస్ కు గుండెపోటు రావడంతో ఈ కార్యక్రమం ఆగిపోయింది. అటు వైరల్ ఫీవర్ కారణంగా పలాష్ కూడా ఆసుపత్రి పాలయ్యాడు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వైరల్ అవుతున్నాయి. స్మృతి మందానను మోసం చేశాడని, వేరే అమ్మాయితో ఎఫైర్ పెట్టుకున్నాడని పలాష్ గురించి వార్తలు కూడా బయటకు వచ్చాయి. ఇలాంటి నేపథ్యంలో పెళ్లి ఆగిపోవడంపై పలాష్ తల్లి అమిత స్పందించారు. స్మృతి మందాన తండ్రి శ్రీనివాస్ కు గుండెపోటు రావడం బాధా కరం అన్నారు. ఈ తరుణంలోనే పెళ్లి ఆపాలని ముందు తన కొడుకు చెప్పినట్లు వెల్లడించారు. స్మృతి కంటే, ఆమె తండ్రిపైన పలాష్‌కు ఎక్కువగా ప్రేమ ఉంటుందని అమిత పేర్కొన్నారు.



## టీమిండియా మా ముందు మోకరిల్లాలి సఫారీ కోచ్ షాకింగ్ కామెంట్స్!



నాలుగో రోజు ఆట ముగిసిన తర్వాత సఫారీ హెడ్ కోచ్ షుక్రి కొన్రాడ్ షాకింగ్ కామెంట్స్ చేశాడు. భారీ ఆధిక్యం సాధించిన తర్వాత కూడా డిక్లేర్ చేయకుండా, సుమారు 80 ఓవర్లు బ్యాటింగ్ చేయడం వెనకున్న కారణమేంటని ప్రశ్నించినప్పుడు టీమిండియాను అవమానించేలా సమాధానమిచ్చాడు. 'టీమిండియా ప్లేయర్లను సాధ్యమైనంత సేపు మైదానంలో నిలబెట్టాలనుకున్నాం. వాళ్లు మా ముందు మోకరిల్లేలా చేయాలనుకున్నాం. బ్యాటుతోనే గెలవడం అసాధ్యమనేలా చేసి, అప్పుడు ఇంకో రోజు మా బౌలింగ్‌లో సర్వైవ్ అయ్యేందుకు ప్రయత్నించండని సవాల్ విసరడమే మా ఉద్దేశ్యం' అని చెప్పాడు. ఈ విషయం చెప్పేందుకు కొన్రాడ్ 'గ్రావెల్' అనే పదాన్ని వాడాడు. క్లైవ్ లాయిడ్ హయాంలో విండీస్‌తో సిరీస్ ముందు 1976లో ఇంగ్లండ్ కెప్టెన్ టోనీ గ్రెగ్ చేసిన జాత్యంహంకార వ్యాఖ్యల్లో ఈ పదం వాడాడు. నల్లజాతీయులు తమ ముందు మోకరిల్లేలా చేస్తామని టోనీ అన్నాడు. అయితే ఆ సిరీసులో ఇంగ్లండ్ 3-0తో వైట్ వాష్ అయింది. ఇప్పుడు ఆ పదాన్ని తను వాడుతున్నట్లు కొన్రాడ్ చెప్పాడు. అలాగే ఉదయం గేమ్‌ను ఇంకా కొత్తగా ఉన్న బంతితోనే ప్రారంభించాలని అనుకున్నామని, అంతేకాకుండా పిచ్‌పై నీడ పడినప్పుడు బౌలర్లకు కొంత సహకారం లభిస్తోందని, దాన్ని కూడా ఉపయోగించుకోవాలని అనుకున్నామని తమ ట్యాక్టిక్స్‌ను వివరించాడు. ఈ సిరీసు ఇప్పటి వరకు ఎలాంటి గొడవలూ లేకుండా సాఫీగా సాగిపోయింది. తొలి టెస్టులో సఫారీ కెప్టెన్ బవుమాను బుమ్రా 'బానా' (పొట్టోడు) అంటూ కామెంట్ చేసినా.. బవుమా కానీ, ఆ టీం కానీ పెద్దగా రియాక్ట్ అవ్వలేదు. ఆటతో సమాధానమిచ్చి ఆ మ్యాచ్ గెలిచారు. ఇప్పుడు కూడా పట్టుదలగా ఆడి విజయం ముంగిట నిలిచారు. ఇలాంటి సమయంలో కొన్రాడ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దుమారం రేపుతోంది.

## టీమ్ఇండియా 140 పరుగులకు ఆలౌట్.. దక్షిణాఫ్రికా ఘన విజయం

గువాహటి టెస్ట్‌లో టీమ్ఇండియా 140 పరుగులకు ఆలౌటైంది. దక్షిణాఫ్రికా 408 పరుగుల తేడాతో విజయం సాధించింది. సైమన్ హార్మర్ ఆరు వికెట్ల ప్రదర్శన చేశాడు. టీమ్ఇండియా బ్యాటర్లలో రవీంద్ర జడేజా (54బీ 87 బంతుల్లో, 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మిగతా బ్యాటర్లంతా చేతులెత్తేశారు. దీంతో సిరీస్‌ను 2-0తో టీమ్ఇండియా కోల్పోయింది. దక్షిణాఫ్రికా చేతిలో వైట్‌వాష్‌కు గురైంది. దాదాపు 25 సంవత్సరాల తర్వాత తొలిసారిగా సఫారీల జట్టు భారత్‌లో భారత్‌పై టెస్ట్ సిరీస్ నెగ్గి చరిత్ర సృష్టించింది. టెస్టుల్లో ఇదే టీమ్ఇండియా అతి పెద్ద పరాజయం. 27/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో అయిదో రోజు ఆటను ప్రారంభించిన టీమ్ ఇండియా చకచకా వికెట్లను కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది. ఒకానొక దశలో 58 పరుగులకే అయిదు వికెట్లు కోల్పోయి, కుప్పకూలేలా కనిపించిన భారతజట్టు.. రవీంద్ర జడేజా పోరాడటంతో ఈ మాత్రమైనా స్కోర్‌చేయగలిగింది. సాయిసుదర్శన్ (14) 139 బంతులపాటు క్రీజులో పాతుకుపోయినా ప్రయోజనం లేకపోయింది. యశస్వి జైస్వాల్ (13), కేఎల్ రాహుల్ (6), ధ్రువ్‌జురేల్ (2), రిషభ్ పంత్ (13), వాషింగ్టన్ సుందర్ (16), నితీశ్ కుమార్ రెడ్డి (0) ఇలా బ్యాటర్లందరూ గంపగుత్తగా విఫలమయ్యారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో సైమన్ ఆర్మర్ అద్భుత ప్రదర్శన చేశాడు. కేవలం 37 పరుగులిచ్చి 6 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. కేశవ్ మహరాజ్ 2, ముత్తుసామి, మార్కో యాన్సెన్ తలో వికెట్ తీసుకున్నారు.



# చక్కని ఆరోగ్యం

## ఈ ఫుడ్స్ తింటే నేచురల్‌గానే రక్తం పెరుగుతుంది




ఐరన్ లోపం అనేది ఎర్ర రక్తకణాలను ఎఫెక్ట్ చేసే కామన్ ప్రాబ్లమ్. ఈ సమస్య ఉంటే కొన్ని లక్షణాలు ఉంటాయి. ఊరికే అలసిపోవడం, శ్వాస ఆడకపోవడం, గుండెకొట్టుకోవడం స్పీడ్‌గా ఉండడం వంటివి ఉంటాయి. సమస్యని తగ్గించుకునేందుకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. సాధారణంగా మెడిసిన్‌తో ఏ ప్రాబ్లమ్‌ని అయినా తగ్గించుకోవచ్చు. కానీ, నేచురల్‌గానే సమస్యని దూరం చేసుకోవాలంటే కొన్ని ఫుడ్స్ హెల్ప్ చేస్తాయి. అలాంటి ఫుడ్స్ గురించి వివరంగా చెబుతున్నారు డాక్టర్ గౌతమ్. వీటిని డెయిలీ మీ డైట్‌లో యాడ్ చేస్తే మందులతో పనిలేదు, యూరిక్ యాసిడ్ తగ్గేందుకు డాక్టర్ చెప్పిన ఓ సింపుల్ చిట్కా, రోజూ పాటిస్తే అంతా క్లియర్ పెరిగిన చలికి రాత్రి సమయంలో మాటి మాటికీ యూరిన్‌కి వెళ్లాల్సి వస్తోందా, డాక్టర్ చెప్పిన చిట్కాలతో మీ నిద్ర పాడవ్వదు. మునగాకుల్లో కూడా పుష్కలంగా ఐరన్ ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల బాడీలో ఆటోమేటిగ్గా ఐరన్ పెరుగుతుంది. మునగలో ఐరన్, విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. దీంతో మన బాడీకి ఐరన్ చక్కగా అందుతుంది. కాబట్టి, పుష్కలంగా మునగాకుని పొడిలా వంటల్లో యాడ్ చేసుకుని తినండి. ఎండుద్రాక్షలో కూడా ఐరన్, ఫోలేట్, కాపర్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవి నేచురల్‌గానే రక్తాన్ని పెంచుతాయి. నల్ల ఎండుద్రాక్షలో ఐరన్, విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల ఐరన్ అబ్జార్బ్ పెరుగుతుంది. వీటిని రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే అందులో కొద్దిగా నిమ్మరసం కలిపి తీసుకుంటే చాలా వరకూ ఐరన్ డెఫీషియెన్సీ వచ్చింది. ఖర్జూరంలో ఐరన్, ఫొలేట్, బి6లు ఉంటాయి. వీటిని మనం తీసుకోవడం వల్ల ఐరన్ లోపం తగ్గుతుంది. ఖర్జూరంలో విటమిన్ సితో పాటు, విటమిన్స్ ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల హిమోగ్లోబిన్ లెవల్స్ పెరుగుతాయి. రోజుకి కనీసం 3 నుంచి 5 తీసుకోవడం మంచిది. నువ్వుల్లో కూడా ఎక్కువగా ఐరన్, కాపర్, ఫోలేట్స్ ఉంటాయి. ఇవన్నీ కూడా రక్తం తయారీకి చాలా అవసరం. నువ్వుల్లో ఐరన్, ఇతర పోషకాలు ఉంటాయి. 100 గ్రాముల నువ్వుల్లో 14.6 మిల్లీ గ్రాముల ఐరన్‌తో పాటు కాపర్, జింక్, విటమిన్ బి6లు ఉంటాయి. ఇవన్నీ కూడా ఐరన్ పెరగడానికి హెల్ప్ చేస్తాయి. వీటితో పాటు గుమ్మడిగింజల్లో ఐరన్ ఉంటుంది. దీంతో పాటు జింక్ ఉంటుంది. గుమ్మడి గింజల్ని తీసుకోవడం వల్ల ఐరన్ లోపం సమస్య తగ్గుతుంది. దీంతో పాటు విటమిన్ సి, మినరల్స్ కూడా ఉంటాయి. ఎక్కువగా ఐరన్ ఉండే ధాన్యం రాగులు. గోధుమల కన్నా 4 రెట్లు ఎక్కువగా ఉంటుంది. రాగులు తీసుకుంటే ఐరన్ డెఫీషియెన్సీ ఉన్నవారు తీసుకుంటే హిమోగ్లోబిన్ లెవల్స్ పెరుగుతాయి. వీటిని కూడా విటమిన్ సితో పాటు తీసుకుంటే చక్కగా ఐరన్ అందుతుంది. రాజ్మాలో కూడా ఐరన్ కూడా ఉంటుంది. రాజ్మాని విటమిన్ సితో కలిపి తీసుకోవడం వల్ల మనకి మన బాడీలో ఐరన్ లెవల్స్ పెరగడానికి హెల్ప్ అవుతుంది.

## యూరిక్ యాసిడ్ తగ్గించేందుకు ఈ చిట్కా పాటిస్తే చాలు

పెరిగిన యూరిక్ యాసిడ్ సమస్య ఇప్పుడు సర్వసాధారణంగా మారింది. చాలా మంది అధిక యూరిక్ యాసిడ్ వల్ల ఇబ్బంది పడుతున్నారు. యూరిక్ యాసిడ్ అనేది మన శరీరంలో ఉత్పత్తి అయ్యే వ్యర్థ పదార్థం. ఇది అధికంగా ఉత్పత్తి అయితే శరీర కీళ్లలో పేరుకుపోయి చిన్న స్ఫటికాలను ఏర్పరుస్తుంది. ఇది గౌట్ అనే ఆర్థరైటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది. పెరిగిన యూరిక్ యాసిడ్ పాదాలు, మోకాలు, చేతుల కీళ్లలో వాపు, నొప్పి, మంటను కలిగిస్తుంది. సైన్స్ డైరెక్ట్‌లో పబ్లిష్ అయిన అధ్యయనం ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా సుమారు 60 మిలియన్ల మందికి అధిక యూరిక్ యాసిడ్, గౌట్‌తో బాధపడుతున్నారు. అధిక యూరిక్ యాసిడ్ సకాలంలో నియంత్రించకపోతే మూత్రపిండాలు, కీళ్లపై తీవ్రంగా ప్రభావం చూపుతుంది. ఇక, యూరిక్ యాసిడ్‌ను తగ్గించుకోవడానికి చాలా మంది మందులు వాడతారు. అయినా సరైన ఫలితం ఉండదు. ఇలాంటి వారి కోసం ప్రముఖ ఆయుర్వేద అండ్ యునాని వైద్యుడు డాక్టర్ సలీం జైదీ ఓ చిట్కా చెప్పారు. యూరిక్ యాసిడ్ అనేది సహజ వ్యర్థ ఉత్పత్తి. ఇది రెట్ మీట్, షుగరీ ఫుడ్స్, సీ ఫుడ్ అధికంగా తీసుకోవడంతో పెరుగుతుంది. ఈ ఆహారాల్లో అధిక ప్యూరిన్లు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెరను వేగంగా పెంచుతాయి. సాధారణంగా.. మన మూత్రపిండాలు ఈ ప్యూరిన్‌లను ఫిల్టర్ చేసి శరీరం నుంచి మూత్రం ద్వారా విసర్జిస్తాయి. అయితే, మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోయినప్పుడు, ఈ యూరిక్ ఆమ్లం కీళ్లలో పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. గౌట్ ప్రమాదాన్ని పెంచుతుంది. యూరిక్ యాసిడ్ పెరిగితే కీళ్ల నొప్పులు తట్టుకోవడం చాలా కష్టంగా ఉంటుంది. ఆయుర్వేద అండ్ యునాని వైద్యంలో నిపుణుడు అయిన డాక్టర్ సలీం జైదీ యూరిక్



యాసిడ్‌ను నియంత్రించాలనుకుంటే, దానిని సహజంగానే చేయాలని సూచిస్తున్నారు. వంటగది సుగంధ ద్రవ్యాలు యూరిక్ యాసిడ్ స్థాయిల్ని నియంత్రించడంలో చాలా ప్రభావవంతంగా ఉంటాయి. పసుపు, ధనియాలు, జీలకర్ర, మెంతులు, నల్ల మిరియాలతో తయారు చేసిన నీటిని ప్రతి రోజూ తీసుకోవడం వల్ల యూరిక్ యాసిడ్ స్థాయిల్ని నియంత్రించుకోవచ్చు. ఆ డ్రింక్ ఎలా తయారు చేయాలో ఇప్పుడు చుద్దాం. కావాల్సిన పదార్థాలు: అర టీస్పూన్ పసుపు/ఒక టీస్పూన్ ధనియాలు/అర టీస్పూన్ జీలకర్ర/ఒక టీస్పూన్ నల్ల మిరియాలు/రాత్రిపూట నానబెట్టిన అర టీస్పూన్ మెంతులు/ రెండు కప్పుల నీరు/ తయారీ విధానం: ఇందుకోసం ముందుగా పాన్‌లో రెండు కప్పుల నీరు పోసి.. అర టీస్పూన్ పసుపు, ఒక టీస్పూన్ ధనియాలు, అర టీస్పూన్ జీలకర్ర, ఒక టీస్పూన్ మిరియాలు, రాత్రంతా నానబెట్టిన మెంతుల్ని వేయండి. ఆ తర్వాత నీటిని వేడి చేయండి. ఈ నీటిని మీడియం వేడి మీద 10 నిమిషాలు మరిగించాలి. 10 నిమిషాలు మరిగించిన తర్వాత, స్టౌ ఆఫ్ చేయండి. ఆ తర్వాత నీటి మిశ్రమాన్ని ఫిల్టర్ చేసకోండి.

ఒక

రోజుకొ

కటి తింటే

అమృతమే..

కానీ వీరికి సీతాఫలం

విషంతో సమానం..

వేసవికా

లంలో మామిడిపండ్ల కోసం

ఎంతగా

ఎదురు చూస్తారో.. శీతాకాలంలో

లభించే సీతాఫలాల

కోసం కూడా అంతే వేచి చూసే వారు

ఉంటారు.. సీతాఫలాలు రుచిలోనే

కాదు... ఆరోగ్యానికి కూడా ఎంతగానో మేలు చేస్తాయి.

వీటిలోని పోషకాలు.. శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. వేసవికాలంలో మామిడిపండ్ల కోసం ఎంతగా ఎదురు చూస్తారో.. శీతాకాలంలో

## శరీరానికి ఎంతో మేలుచేసే సీతాఫలాలు



లభించే సీతాఫలాల కోసం కూడా అంతే వేచి చూసే వారు ఉంటారు.. సీతాఫలాలు రుచిలోనే కాదు%*% ఆరోగ్యానికి కూడా ఎంతగానో మేలు చేస్తాయి. వీటిలోని పోషకాలు.. శరీరానికి ఎంతో మేలు చేస్తాయి.. అంతేకాకుండా ఆరోగ్యాన్ని కాపాడతాయి.. సీతాఫలంలో విటమిన్ సి, ఫైబర్, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందుకే.. సీతాఫలాన్ని అమృత ఫలంగా పేర్కొంటారు. దీని రుచి మధురంగా ఉండటంతోపాటు.. దీనిలోని ఔషధగుణాలు పలు సమస్యలను నివారించేందుకు సహాయపడతాయి.. అయితే, సీతాఫలాన్ని అధికంగా తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు, వాంతులు, ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయి. ముఖ్యంగా, దీని విత్తనాలు విషపూరితమైనవి.. కాబట్టి వినియోగంలో జాగ్రత్త అవసరం. కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు సీతాఫలాన్ని తినేటప్పుడు జాగ్రత్తగా ఉండాలంటున్నారు ఆరోగ్యనిపుణులు.. ఈ పండు తినడం ఎవరికి మంచిది కాదు. సీతాఫలం పోషకాలకు నిలయం.. ఇందులో విటమిన్ సి, ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, కాల్షియం, మెగ్నీషియం.. పొటాషియం వంటి అనేక విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. విటమిన్ సి యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది.. ఇంకా ఇది ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడం ద్వారా శరీరాన్ని రక్షిస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి, చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి.. మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

బంగాళాదుంపను కూరగాయలలో రారాజు అని పిలుస్తారు. బంగాళాదుంప ఏడాది పొడవునా లభిస్తుంది. బంగాళాదుంపల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. రుచికి కూడా భలేగా ఉంటాయి. అందుకే వీటితో చేసిన వంటకాలు చాలా మందికి ఎంతో ఇష్టం. బంగాళాదుంపను కూరగాయలలో రారాజు అని పిలుస్తారు. బంగాళాదుంప ఏడాది

## ఇష్టమని వీటిని తెగ తినేస్తున్నారా?

పొడవునా లభిస్తుంది. బంగాళాదుంపల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. రుచికి కూడా భలేగా ఉంటాయి. అందుకే వీటితో చేసిన వంటకాలు చాలా మందికి ఎంతో ఇష్టం. అయితే వీటిని మితంగానే తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పొటాషియం, విటమిన్ సి, శక్తినిచ్చే కార్బోహైడ్రేట్లు వంటి పోషకాలతో సమృద్ధిగా ఉండే బంగాళాదుంపలు ఎంత తినాలనే దానిపై తరచుగా ప్రశ్నలు తలెత్తుతుంటాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. బంగాళాదుంపలు పూర్తిగా హానికరం కానప్పటికీ వాటి అధిక వినియోగం పలు ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. రోజుకు 150–200 గ్రాముల ఉడికించిన బంగాళాదుంపలు తీసుకోవడం సురక్షితం. బంగాళాదుంపలను ఎక్కువగా తినడం వల్ల గ్యాస్, ఉబ్బరం, బరువు పెరగడం, రక్తంలో చక్కెరలో హెచ్చుతగ్గులు వంటి సమస్యలు వస్తాయి.



బంగాళాదుంపలను మితంగా తినడం వల్ల శరీరానికి తగినంత విటమిన్ సి, పొటాషియం, ఫైబర్ లభిస్తాయి. బంగాళాదుంపలు రక్తపోటును నియంత్రించడంలో, జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడంలో కూడా సహాయపడతాయి. అయితే, నూనెతో కూడిన బంగాళాదుంప ఉత్పత్తులకు దూరంగా ఉండటం మంచిది. చిప్స్, ఫ్రెంచ్ ఫ్రైస్‌లో పెద్ద మొత్తంలో ట్రాన్స్ ఫ్యాట్స్ , అక్రిలామైడ్ ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ప్రమాదకరం. అందుకే వేయించిన బంగాళాదుంప చిప్స్ తినకూడదు. రాత్రిపూట జీర్ణక్రియ మందగిస్తుంది. బంగాళాదుంపలలోని స్టార్చ్ కొవ్వుగా మారే అవకాశాలు పెరుగుతాయి. కాబట్టి రాత్రి భోజనంలో బంగాళాదుంపలను పూర్తిగా నివారించడం మంచిది. బంగాళాదుంపలను అధికంగా తీసుకోవడం వల్ల ఇన్సులిన్ నిరోధకత ప్రమాదం పెరుగుతుంది. ఇది కాలక్రమేణా మధుమేహం వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది.

## అల్లంలో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి..



ఇది అనేక వ్యాధులతో పోరాడడంలో ప్రభావవంతమైన ఔషధ మూలిక.. అల్లం వికారం, బరువు తగ్గడం, ఋతు నొప్పి, అనేక ఇతర ఆరోగ్య సమస్యలకు చికిత్స చేయడంలో సహాయపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. శీతాకాలం ప్రారంభమైన నాటి నుంచి దగ్గు, జలుబు, గొంతు నొప్పి సర్వసాధారణం అవుతాయి. ఈ సమస్యలకు మందుల ద్వారా మాత్రమే పరిష్కారాలు వెతకాల్సిన అవసరం లేదు. భారతీయ వంటగదిలో తక్షణ ఉపశమనం కలిగించే అనేక మూలికలు ఉన్నాయి. అలాంటి అద్భుతమైన ఒక మూలిక అల్లం.. మసాలా దినుసైన అల్లంలో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి.. వాస్తవానికి శీతాకాలంలో అల్లం ప్రాముఖ్యత పెరుగుతుంది. భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ.. అల్లం ఔషధ లక్షణాలను హైలైట్ చేస్తూ.. ఇది అనేక వ్యాధులతో పోరాడడంలో ప్రభావవంతమైన ఔషధ మూలిక అని పేర్కొంది. ఇది వికారం, బరువు తగ్గడం, ఋతుక్రమ నొప్పి.. అనేక ఇతర ఆరోగ్య సమస్యలకు చికిత్స చేయడంలో సహాయపడుతుంది. ఇంకా, ఇది శరీరం రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది.. వైరస్లు – బ్యాక్టీరియాకు తక్కువ అవకాశం కలిగిస్తుందని వివరించింది. అల్లంలో జింజెరాల్ అనే ప్రత్యేక సమ్మేళనం ఉంటుంది. ఇది మంటను తగ్గిస్తుంది.. గొంతు నొప్పిని తగ్గిస్తుంది. చిన్న అల్లం ముక్కను నమలడం లేదా అల్లం టీ తాగడం వల్ల జలుబు లేదా దగ్గు నుండి నిమిషాల్లో ఉపశమనం లభిస్తుంది. ఇది శ్లేష్మం పలుచబడటానికి, బయటకు పంపడానికి కూడా సహాయపడుతుంది. ఆయుర్వేద నిపుణులు.. శీతాకాలంలో టీలో అల్లం జోడించడంతోపాటు.. దగ్గు, వికారం నుండి ఉపశమనం పొందడానికి చిన్న ముక్కను నమలి తినవచ్చని సిఫార్సు చేస్తున్నారు. ఇది వ్యాధులను దూరంగా ఉంచే అద్భుతమైన మసాలా దినుసని.. ఔషధ మూలిక అని పేర్కొంటున్నారు.

మన శరీరం బలంగా ఉండాలంటే ప్రొటీన్లు, కాల్షియం, ఐరన్, మినరల్స్ ఉన్న ఆహారం తినడం చాలా ముఖ్యం. బెల్లం, శెనగలు రెండింటితో ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. శనగల్లో ప్రొటీన్, కాల్షియం, మెగ్నీషియం, వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. బెల్లంలో ఐరన్, మెగ్నీషియం లభిస్తాయి. అయితే ఈ రెండింటినీ కలిపి తీసుకుంటే ఎన్నో వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. జీవక్రియను పెరుగుతుంది: ప్రతిరోజూ ఉదయం శనగలు, బెల్లం కలిపి తింటే కండరాలు దృఢంగా మారుతాయి. వ్యాయామం చేసే వారు, జిమ్ కు వెళ్లేవారు వీటిని తప్పనిసరిగా తీసుకోవాలి. ఎందుకంటే బెల్లంలో పొటాషియం పుష్కలంగా ఉండడం వల్ల జీవక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. బరువు తగ్గుతారు: ప్రస్తుతం చాలా మంది ఎదుర్కొంటున్న సమస్యలు అధికబరువు , ఊబకాయం. బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నవారికి శనగలు, బెల్లం దివ్యౌషధం లాంటివి. వీటిని రోజువారీ ఆహారంలో తీసుకుంటే బరువు తగ్గుతారు. ప్రతిరోజూ 100గ్రాముల శనగలను ఆహారంలో తీసుకుంటే శరీరానికి 19 గ్రాముల ప్రొటీన్ అందుతుంది. ఎసిడిటిని దూరం



## శనగలు, బెల్లం కలిపి తింటున్నారా..!

చేస్తుంది: ప్రస్తుత కాలంలో చాలామంది ఎసిడిటి సమస్యతో భాదపడుతున్నారు. ఎసిడిటి సమస్యను తగ్గించాలంటే బెల్లం, శనగలు ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఇవి మీ జీర్ణశక్తిని బలంగా ఉంచుతాయి. శనగల్లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఈ సూపర్ ఫుడ్ డైజెస్టివ్ ఎంజైమ్?లను యాక్టివేట్ చేస్తాయి. జ్ఞాపకశక్తి పెరుగుతుంది: వీటిని డైట్ లో చేర్చుకుంటే జ్ఞాపకశక్తికి పెరుగుతుంది. ఇది శరీరంలో సెరోటోనిన్ అనే హార్మోన్ ను మెరుగుపరుస్తుంది. దీంతో మీ మెదడు పనితీరు బాగా పెరుగుతుంది. అంతేకాదు ఒత్తిడి కూడా తగ్గుతుంది. దృఢమైన దంతాల కోసం: శనగలు , బెల్లం కలిపి తింటే ఎముకలు, దంతాలు బలంగా ఉంటాయి. వీటిలో ఉండే భాస్వరం దంతాలను బలపరుస్తుంది. 10 గ్రాముల బెల్లం 4 మిల్లీగ్రాముల భాస్వరం, 100గ్రాములకు 168 మిల్లీగ్రాముల లభిస్తుంది. గుండె జబ్బులను నయం చేస్తాయి: గుండె సంబంధిత సమస్యలను నయం చేయడంలో శనగలు, బెల్లం ఎంతగానో సహాయపడతాయి. వడం మంచిది. రక్తహీనత దూరమవుతుంది: రక్తం రక్తహీనత సమస్యతో బాధపడుతుంటే శెనగలు, బెల్లం కలిపి తినవచ్చు. ఈ రెండూ ఐరన్ పుష్కలంగా ఉన్న కారణంగా రక్తంలో ఆక్సిజన్, ఎర్ర రక్త కణాలను పెంచి శరీరంలో రక్తహీనతను దూరం చేస్తుంది.

# సినిమా

## అమర్ సింగ్ చంకీలకు నిరాశ..




53వ ఇంటర్నేషనల్ ఎమ్మీ అవార్డ్స్ 2025 వేడుక న్యూ యార్క్‌లో జరిగింది. కెల్లీ రిపా, మార్క్ కాన్స్యూ లోస్ హోస్ట్ చేసిన ఈ కార్యక్రమంలో హాలీవుడ్ కు చెందిన ప్రముఖులు ఈ వేడుకలో సందడి చేశారు. అయితే ఈ అవార్డుల బరిలో భారత్ తరఫున పోటీలో నిలిచిన 'అమర్సింగ్ చంకీలకు నిరాశ ఎదురైంది. రెండు విభాగాల్లో పోటీలో నిలిచిన ఈ చిత్రం ఎందులోనూ అవార్డును సొంతం చేసుకోలేకపోయింది. దీంతో ఇండియాకు ఒక్క అవా ర్డు కూడా రాలేదు. ఇంతియాజ్ అలీ తెరకెక్కించిన అమర్ సింగ్ చంకీల.. బెస్ట్ మినీ సిరీస్, ఉత్తమ నటుడు విభాగాల్లో నామినేషన్ దక్కించుకుంది. ఒక్క విభాగంలోనైనా విజ యం సాధిస్తుందని ఎదురుచూసిన ప్రేక్షకులకు నిరాశ ఎదు రైంది. ఉత్తమ మినీ సిరీస్ విభాగంలో 'లాస్ట్ బాయ్స్ 'అండ్ ఫెయిరీస్' విజేతగా నిలవగా.. ఉత్తమ హీరోగా ఓరియోల్ ఫా అవార్డును అందుకున్నారు. ఇక 27 ఏండ్ల వయసులోనే హత్యకు గురైన ప్రముఖ పంజాబీ గాయకుడు అమర్ సింగ్ చంకీల జీవితం ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించారు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందించాడు. పంజాబీ, బాలీవుడ్ నటుడు దిల్జీత్ దాసాంజ్. నటి పరిణీతీ చోప్రా ప్రధాన పాత్రల్లో కనిపించారు. దీనికోసం పరిణీతి దాదాపు 30 కిలోల బరువు తగ్గింది. ప్రస్తుతం 'అమర్ సింగ్ చంకీల నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.

## దయచేసి అలా చేయొద్దంటూ రిక్వెస్ట్

'నీది నాది ఒకే కథ' సినిమాతో తెలుగు ఫిలిమం ఇండస్ట్రీకి దర్శకుడిగా వచ్చిన వేణు ఉడుగుల మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇది బాక్సాఫీసు వద్ద బ్లా బస్టర్ హిట్‌గా నిలవడంతో దర్శకుడి పాపులారిటీ మరింత పెరిగింది. ఆ తర్వాత చేసిన 'విరాట పర్వం' ప్రేమకథగా వచ్చి ఎంతోమంది ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు ప్రశంసలు అందుకుంది. సక్సెస్ సాధించనప్పటికీ ప్రశంసలకే పరిమితం అయిపోయింది. ఈ మూవీతో కాస్త సినిమాలకు గ్యాప్ ఇచ్చిన వేణు 'రాజు వెడ్స్ రాంబాయి' మూవీతో నిర్మాతగా ఎంట్రీ ఇచ్చారు. సాయిలు కంపాటి తెర కెక్కించగా.. నవంబర్ 4న విడుదలైంది. రియల్ స్టోరీతో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీసు వద్ద ఎంత పెద్ద సక్సెస్‌ను సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇందులో నటించిన వారు కొత్త వారు అయినప్పటికీ మంచి ఓపెనింగ్స్ సాధించడమే కాకుండా సినీ సెలబ్రిటీలతో ప్రశంసలు పొందుతోంది. సక్సెస్‌ఫుల్‌గా థియేటర్స్‌లో రాణిస్తూ.. భారీ కలెక్షన్లు రాబడుతోంది. ఈక్రమంలో..



తాజాగా, 'రాజు వెడ్స్ రాంబాయి' సినిమా సక్సెస్ ఈవెంట్ నిర్వహించగా.. ఇందులో పాల్గొన్న వేణు స్టేజ్‌పై చాలా ఎమోషనల్ అయిపోయాడు. ఉమేము సినిమాను కొంతమందికి చూపించాం. ఒక పెద్ద మనిషిని పిలిచాం. అతనితో పాటు ఒక నలుగురు ఐదుగురు వచ్చారు. ఇంటర్వెల్ అయింది చెప్పా పెట్టకుండా వెళ్లిపోయారు. ప్రివ్యూ వేస్తే నచ్చలేదని దొంగల్లా మధ్యలో పారిపోయారు. ఒక నిర్మాతకు ఇంతకంటే బాధాకరమైన విషయం ఇంకొటి ఉండదు. బయటకు వెళ్లి నెగెటివ్ ప్రచారం మొదలెట్టారు. వాడు డైరెక్టర్ కాదు.. సినిమా తీయడానికే రాదు అన్నారు. కానీ జనాలు మా చిత్రాన్ని గుండెల్లో పెట్టుకున్నారు. మేము గెలిచామని ఈ మాటలు చెప్పడం లేదు. ఎవరు ప్రివ్యూకి పిలిచినా వెళ్లండి.. కానీ దయ చేసి మీకిష్టం లేకపోతే మధ్యలో రాకండి. సాయిలు నాకు సంగీత దర్శకుడు సురేష్ బొబ్బిలి వల్ల పరిచయం అయ్యాడు. స్వచ్ఛమైన మట్టి మనిషి అలా అడుగుతుంటే నా గుండె తరుక్కుపోయింది. ఒకరోజు షాపింగ్‌కు వెళ్లినప్పుడు ఎక్కువ రేటు బట్టలు చూసి కూడా షాక్ అయ్యాడు. ఇతనిలో నన్ను నేను చూసుకున్నాను. ఈ రోజు నేను చెబుతున్నాను బాగా గుర్తు పెట్టుకోండి. కొన్ని సంవత్సరాలు పోతే తెలుగులో ఫిలిం ఇండస్ట్రీలో వెట్రిమారన్, రంజిత్ ఆ స్థాయిలో సాయిలు కంపాడి ఉంటాడు'' అని చెప్తూ చాలా ఎమోషనల్ అయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

## 'అరసన్'లో మరో స్టార్ హీరో.. ఇక ఫ్యాన్స్‌కు పూనకాలే!

కోలీవుడ్ స్టార్ హీరో శింబు నటిస్తున్న 49వ చిత్రం 'అరసన్'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. నేషనల్ అవార్డు గ్రహీత వెట్రిమారన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ను అనౌన్స్ చేస్తూ రిలీజ్ చేయగా, శింబు వింటేజ్ లుక్‌లో కత్తి, సైకిల్, రక్తపు మరకలతో కనిపించారు. ఇది వెట్రిమారన్ మార్క్ యాక్షన్ డ్రామాగా ఉంటుందని అభిమానులు భావిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్



సంగీతం అందిస్తున్నారు. ఇందులో కథానాయికగా సమంత నటించే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ సినిమా మీద హైప్‌ని రెట్టింపు చేసే అప్‌డేట్ వచ్చింది. 'అరసన్' చిత్రంలో వెర్సటైల్ స్టార్ విజయ్ సేతుపతి కూడా కీలక పాత్ర పోషిస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఆయన గెటప్‌ని రివీల్ చేస్తూ విడుదల చేసిన పోస్టర్ ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది. పాత్ర చిన్నదైనా, పెద్దదైనా విజయ్ సేతుపతి పూర్తి స్థాయిలో లీనమైపోతారనే విషయం తెలిసిందే. దీంతో వెట్రిమారన్, శింబు, విజయ్ సేతుపతి కాంబో తెరపై అద్భుతాలు సృష్టించడం ఖాయమని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.

## రకుల్ సెన్సేషనల్ కామెంట్స్

అందాల తార రకుల్ ప్రీత్‌సింగ్. రామ్ చరణ్, ఎన్టీఆర్, నాగార్జున, మహేష్ బాబు, రవితేజ వంటి వారితో నటించి పలు హిట్స్ తన ఖాతాలో వేసుకుంది. నాన్నకు ప్రేమతో, సరైనోడు వంటి బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాలతో రకుల్ క్రేజ్ మరింది పెరిగిందనే చెప్పాలి. అమ్మడు అందం, అభినయంతో పాటు తన నటనతో ఎంతోమంది అభిమానులను దక్కించుకుంది. అయితే ఒక సినిమా సక్సెస్ అయితేనే వరుస

'కెరటం' సినిమాతో ఇండస్ట్రీకి వచ్చి తెలుగులో దాదాపు హీరోలందరితో నటించి స్టార్ హీరోయిన్‌గా మారింది అవకాశాలు రావడం కామన్ అలాంటిది ఎన్నో హిట్స్ సాధించిన రకుల్‌కు కెరీర్ పీక్స్‌లో ఉండగా మహేష్ బాబుతో నటించే చాన్స్ వచ్చింది. అలా ఏఆర్ మురగదాస్, సూపర్ స్టార్ మహేష్ కాంబోలో వచ్చిన 'స్పైడర్'లో హీరోయిన్‌గా నటించింది. అయితే ఈ మూవీ బాక్సాఫీసు వద్ద ఊహించని విధంగా బాక్సాఫీసు వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. భారీ అంచనాల మధ్య వచ్చి ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. రెండు భాషల్లో విడుదలైనప్పటికీ ఎక్కడ కూడా సక్సెస్ సాధించలేకపోయింది. ఇక 2017లో వచ్చిన ఈ సినిమా రకుల్ కెరీర్‌పై ప్రభావం బాగానే చూపించింది. దీని తర్వాత తెలుగులో రకుల్ కనిపించలేదు. బాలీవుడ్ చెక్కేసిన ఈ భామ అక్కడ వరుస చిత్రాల్లో నటిస్తోంది. ఇప్పటికీ బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టస్‌తో ఫుల్ ఫామ్‌లో దూసుకుపోతుంది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రకుల్ టాలీవుడ్‌కు దూరం అవడంపై సంచలన వ్యాఖ్యలు



చేసింది. ఉనేను తెలుగు ఇండస్ట్రీలో రామ్ చరణ్, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోలతో నటించాను. అలాగే తెలుగులో చాలా ప్రాజెక్టస్ చేశాను. వరుసగా 8–9 హిట్స్ వచ్చాయి. కానీ 'స్పైడర్' నా కెరీర్‌లో మొదటి డిజాస్టర్ సినిమా. అంచనాలు తారుమారైనప్పుడు ఎలా ఉంటుందో నాకు మొదటిసారి అర్థమైంది.

## ఆ పాత్ర చేసేందుకు సిద్ధం..

తమన్నా మిల్కీ బ్యూటీ ది భారతీయ సినీరంగంలో సక్సెస్ఫుల్ కెరీర్. దక్షిణాదిలో అన్ని భాష ల్లో నటించింది. బాలీవుడ్లో కూడా తన సత్తా చాటింది. కొన్ని సినిమాల్లో ప్రత్యేక గీతాన్ని నటించి, తన సత్తా చాటింది. కొత్త హీరోయిన్ల రాకతో ఆమెకు కొంతమేర అవకాశాలు తగ్గాయి. దాదాపు అన్ని రకాల పాత్రల్లో నటించి, మెప్పించిన మిల్కీ బ్యూటీకి డ్రీమ్ రోల్



ఉందట. అదేమిటంటే చాలా మంది హీరోయిన్లు బయోపిక్ చిత్రాల్లో నటిస్తున్నారు. తనకు కూడా అలాంటి అవకాశం రావాలని కోరుకుంటోంది. అవకాశం వస్తే అతిలోకసుందరి శ్రీదేవి బయోపిక్‌లో నటించాలని ఉందని చెప్పింది. భారతీయ సినీరంగంలో చాలా భాషల్లో బయోపిక్ల నిర్మాణం పెరిగింది. దీన్ని ఉద్దేశించే తమన్నా ఈ వ్యాఖ్యలు చేసింది. "శ్రీదేవి అంటే నాకు చాలా ఇష్టం. ఆమె స్టైలిష్ నటి. ఆమె నటన అంటే అందరికీ అభిమానమే. ఆమె బయోపిక్ తీస్తే శ్రీదేవి పాత్ర చేసేందుకు, అలా నటించేందుకు రెడీ. ఇదే నా డ్రీమ్ రోల్ అని చెప్పింది. 'మహానటి' సావిత్రిగా కీర్తి సురేష్, జయ లలితగా కంగనా రనౌత్, సిల్క్ స్మితగా విద్యాబాలన్ నటించిన విషయం తెలిసిందే. అలాగే శ్రీదేవి బయోపిక్ తీస్తే తను నటిస్తానని తమన్నా అంటోంది. అయితే శ్రీదేవి జీవితం తెరమీద వచ్చేందుకు ఆమె భర్త బోనీకపూర్ అంగీకరించాలి. అదే జరిగితే తమన్నా కోరిక తీరుతుంది.

## ఓటీటీలోకి రవితేజ 'మాస్ జాతర'

రవితేజ, శ్రీలీల ప్రధాన పాత్రల్లో నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మాస్ జాతర' ఇప్పుడు ఓటీటీలోకి వస్తోంది. అక్టోబర్ 31న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం భారీ అంచనాలను సంతరించుకుంది గానీ, బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయాన్ని సాధించలేకపోయింది. అయితే మాస్ మహారాజ్ అభిమానులకు ఇప్పుడు ఈ చిత్రం డిజిటల్‌గా చూడడానికి అవకాశం లభిస్తోంది. నెట్‌ఫ్లిక్స్ ఈ నెల 28నుంచి 'మాస్ జాతర' ను స్ట్రీమింగ్ చేయనుందని అధికారికంగా ప్రకటించింది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో ఈ చిత్రం అందుబాటులో ఉండనుంది. థియేటర్లలో మిస్ చేసిన ప్రేక్షకులకు ఇది మంచి గుడ్ న్యూస్ అవుతోంది. వేణు శ్రీరాం దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, రవితేజ మాస్ ఇమేజ్‌కు తగిన విధంగా యాక్షన్, ఎంటర్‌టైన్‌మెంట్ మేళవింపుగా రూపొందింది. సంగీతాన్ని థమన్ అందించగా, ప్రొడక్షన్ విలువలు కూడా ఆకట్టుకొన్నాయి. థియేటర్ రన్ ఇంతకుముందు అనుకున్నంతగా లేకపోయినా, ఓటీటీలో ఈ సినిమాకు మంచి వ్యూస్ వచ్చే అవకాశం ఉందని ఫిలింసర్కిల్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. నవంబర్ 28 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో 'మాస్ జాతర' జాతర మొదలుకానుంది.




## రూమర్స్‌పై స్పందించిన రామ్

'ఆంధ్ర కింగ్ తాలూకా' సినిమాలో భాగ్యశ్రీ బోర్సేని నటిగా చేశారు. ఈ సినిమా నవంబర్ 27న రిలీజ్ కాబోతోంది. అయితే ఈ మూవీ షూటింగ్ ప్రారంభమైన నాటి నుంచి వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారనే వార్తలు జోరుగా ప్రచారం అవుతున్నాయి. ఈ సినిమా సందర్భంగా రామ్ ఒక ఇంటర్వ్యూలో భాగ్యశ్రీ బోర్సేతో డేటింగ్ రూమర్స్ గురించి స్పందించారు. ఈ సినిమా కోసం స్వయంగా ఒక ప్రేమ పాట రాశారన్నారు. ఆ సమయంలో రూమర్స్ మొదలవ్వడం విశేషం అని చెప్పారు. అప్పటి నుంచే ఈ రూమర్స్ ప్రారంభమయ్యాయని.. మనసులో ఏం లేకపోతే అంత గొప్పగా పాట ఎలా రాయగలరు అని అందరూ అనుకున్నారు. ఈ సినిమాలోని హీరో, హీరోయిన్ పాత్రలను ఊహించుకొని ఆ లిరిక్స్ రాశానని పేర్కొన్నారు. ఈ పాట రాసినప్పటికి అసలు హీరోయిన్‌ను ఎంపిక చేయలేదు'' అని రామ్ అయిన రూమర్స్ వచ్చాయన్నారు. ఆంధ్ర కింగ్ తాలూకా సినిమా కథ, సంగీతం, యాక్షన్ తో ప్రేక్షకులను ఆకట్టుకోగలదని, తన అభిమానులకు మంచి విజయం తీసుకురాబోతుందని అన్నారు.



# కావలిలో ఘనంగా మాగుంట సుబ్బరామిరెడ్డికి నివాళులు

## – పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



కావలి ,నవంబర్ 26 (వుదయం ప్రతినిధి): ఒంగోలు మాజీ పార్లమెంట్ సభ్యులు, దివంగత నేత మాగుంట సుబ్బరామిరెడ్డి జయంతి కావలిలో ఘనంగా చేపట్టారు. సందర్భంగా, కావలి బస్టాండ్ ఎదురుగా ఉన్న మాగుంట పార్వతమ్మ రోడ్‌లోని ఆయన కాంశ్య విగ్రహం వద్ద ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మాగుంట అభిమానులు భారీగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ "బడుగు బలహీన వర్గాల సంక్షేమమే తన ధ్యేయంగా, జీవితాన్ని ప్రజల సేవకే అంకితం చేసిన మహానుభావుడు మాగుంట సుబ్బరామిరెడ్డి అని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడం మన బాధ్యత అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో కావలి ట్రంకు రోడ్డుకి మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్డుగా నామకరణం చేయడం మా గౌరవం అని, నన్ను రాజకీయంగా ఉన్నత స్థాయిలో నిలబెట్టిన మాగుంట కుటుంబానికి ఎప్పటికీ రుణపడి ఉంటాను. అలాంటి మహోన్నత నాయకుడి జయంతిని జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది." అని పేర్కొన్నారు. కావలిలో మాగుంట ఆశయాలను ముందుకు తీసుకువెళుతున్న గుంటుపల్లి రాజకుమార్ చౌదరిని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మాగుంట అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నాయకునికి నివాళులు అర్పించారు.

# దేశ సమైక్యతకు రాజ్యాంగమే మూలం

♦ నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ



కర్నూలు ,నవంబర్ 26 (వుదయం ప్రతినిధి): దేశ సమైక్యత, సమగ్రతకు రాజ్యాంగమే మూలమని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నగరపాలక కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, సిబ్బందితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. రాజ్యాంగం భారతదేశాన్ని ఐక్యంగా నిలబెట్టి ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణకు రాజ్యాంగం ఏకైక బలమైన ఆధారమని పేర్కొన్నారు. డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ ప్రజలందరినీ సమైక్యంగా ఉంచడంలో భారత రాజ్యాంగం కీలకపాత్ర పోషిస్తోందని, ప్రజాస్వామ్య పునాదులను నిలబెట్టేది కూడా రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులేనన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ క్రాంతి కుమార్, సూపరింటెండెంట్ రామకృష్ణ, మంజూర్ బాష, సిబ్బంది శ్రీకాంత్, శ్రీదేవి, అనంత వెంకటేష్, కుమార్, వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వొకేషనల్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




కర్నూలు నవంబర్ 26 (వుదయం ప్రతినిది) :కర్నూలు బి– క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల లో బుధవారం నాడు ప్రిన్సిపాల్ డాక్టర్ యస్. నాగస్వామి నాయక్ అధ్యక్షతన 76 వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమం లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనమైన నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కె.వి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల రిటైర్డ్ లెక్చరర్ రమేష్ ప్రసంగిస్తూ భారత దేశ పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధులు, బాధ్యతలను వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యస్. నాగస్వామి నాయక్ ప్రసంగిస్తూ భారత రాజ్యాంగం యొక్క విశిష్టతను , అందులో పొందుపర్చిన ఆర్టికల్స్ ను తెలియజేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం లో కళాశాల లెక్చరర్స్ చిన్న మల్లేశ్వరుడు , సుజాత, లక్ష్మి ,గిరిజారాణి ఉల్గోజి రావు, శ్రీధర్ మరియు విద్యార్థినీ , విద్యార్థులు పాల్గొన్నారు.

# 32 వ డివిజన్ లో మన కడప స్వచ్ఛ కడప



కడప, నవంబర్ 26, (వుదయం ప్రతినిధి) నగరంలోని 32వ డివిజన్లో మన కడప–స్వచ్ఛ కడప కార్యక్రమాన్ని కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులతో కలిసి బుధవారం నిర్వహించారు. శుభ్రత, డ్రైనేజీ, చెత్త నిర్వహణ, వీధి దీపాల పరిస్థితి, పౌర సౌకర్యాలపై అధికారులు తీసుకుంటున్న చర్యలను పరిశీలించి, స్థానికుల నుండి సమస్యలను తెలుసుకుని దక్షిణ పరిష్కారం కోసం అధికారులకు సూచనలు ఇచ్చారు. అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు మన కడప స్వచ్ఛ కడప కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ జ్యోతి భవన నిర్మాణం కోసం 10 వేలు విరాళం



పులివెందుల, నవంబర్ 26,(వుదయం ప్రతినిధి): పులివెందుల పట్టణం జగనన్న కాలనీ వెళ్లే 100 అడుగుల మార్గంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన సముదాయం కోసం పట్టణం లోని ప్రముఖ జ్యోతి వైద్యాశాల వైద్యులు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ జ్యోతి, డాక్టర్ రణధీర్ రెడ్డి ల చేతులమీదుగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కి బుధవారం వారి ఆసుపత్రి యందు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి వెల కట్టలేనివి అని సంస్థ సేవలు మరింత విస్తృతం కొరకు భవన సముదాయం పులివెందుల ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనకరం కావున భవన నిర్మాణం కొరకు మా వంతు బాధ్యత గా ఈ విరాళం అందజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ భవన నిర్మాణం కొరకు పుట్టినరోజు, పెళ్లి, పెళ్లిరోజు లాంటి శుభ కార్యాలు, జ్ఞాపకార్థాలు, ఆత్మీయ కలయిక లాంటి సందర్భాలు ఏవైనా విరాళాలు అందజేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంలో చట్టాన్ని తుంగలో తొక్కి రెడ్బుక్

## రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న పోలీసులకు హైకోర్టు గట్టి షాక్



ఆత్మకూరు నవంబర్ 26 వుదయం ప్రతినిధి విజయవాడ సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్ ను ఆదేశించిన హైకోర్టు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినందుకు తిరుపతి లోకేశ్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు 24 గంటలు లోపు మేజి స్ట్రేట్ ముందు హాజరుపరచకపోవడాన్ని హైకోర్టు తీవ్రంగా ఆక్షేపించింది. అరెస్ట్ చేసినప్పటి నుంచి 24 గంటల్లోపు నిందితుడిని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచాల్సిన బాధ్యత పోలీసులపై ఉందంది.అయితే లోకేశ్ విషయంలో పోలీసులు ఈ బాధ్యతను విస్మరించారని తెలిపింది. ఇది అతని ప్రాథమిక హక్కులను హరించడమే అవుతుందని తేల్చి చెప్పింది.ఇందుకు గాను నష్టపరిహారం పొందేందుకు లోకేశ్ అర్హుడని స్పష్టం చేసింది. చట్ట విరుద్ధంగా వ్యవహరించి, లోకేశ్ ప్రాథమిక హక్కు లను హరించినందుకు అతనికి రూ.10 వేలను నష్టపరిహారంగా చెల్లించాలని విజయవాడ సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్ ను ఆదేశించింది.పోలీసులు ఆ నష్ట పరిహారం చెల్లించారు.

# భారత రాజ్యాంగ దినోత్సవం

## జిల్లా పోలీసు కార్యాలయం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులు.



కర్నూలు నవంబర్ 26 (వుదయం ప్రతినిది) :భారత రాజ్యాంగం ఆమోదించబడి నేటికి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో భారత రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ యం. మహేష్ కుమార్, కర్నూలు అడిషనల్ ఎస్పీ జి. హుస్సేన్ పీరా , ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్ పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ.మన దేశానికి ఒక ప్రత్యేకమైన రాజ్యాంగం కావాలని అంబేద్కర్ లాంటి మహానుభావులు కృషి చేసి రాజ్యాంగాన్ని తీసుకువచ్చారన్నారు. రాజ్యాంగం ఆమోదించబడి నేటికి 76 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈ దినోత్సవ వేడుకలను జరుపుకోవడం చాలా గర్వకారణమన్నారు.అనంతరం రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. అందరితో భారత రాజ్యాంగ పీఠికను చదివి వినిపించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ డీఎస్పీ బాబు ప్రసాద్, హోంగార్డు డీఎస్పీ ప్రసాద్, ఆర్ ఐలు నారాయణ, జావేద్, పోతల రాజు , ఆర్ ఎస్సైలు, ఎఆర్ పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాద మహిళ మృతి



చింతకొమ్మదిన్నె, నవంబర్ 26, (వుదయం ప్రతినిధి) : కడప రాయచోటి రోడ్డులో మద్దిమడుగు గ్రామం దాటి కొద్దిదూరం వెళ్లిన చోట మంగళవారం రాత్రి సుమారు 8 గంటల మధ్యలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆటో మరియు కంటైనర్ లారీ ఒకదానికొకటి ఢీకొన్న ఈ ప్రమాదంలో చింతకొమ్మదిన్నె మండలం అంగడి వీధికి చెందిన షేక్ కరీమున్నీసా అక్కడికక్కడే మృతి చెందారు. ఆటో రాయచోటి వైపు ప్రయాణిస్తుండగా, కంటైనర్ లారీ రాయచోటి నుంచి కడప వైపు వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రమాదంలో కరీమున్నీసా భర్తకు, ఒక చిన్నారి కి తీవ్ర గాయాలు కావడంతో రిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఈ దుర్ఘటన ప్రాంతంలో తీవ్ర విషాదాన్ని నెలకొల్పింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పురపాలక కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం



బద్వేల్ ,నవంబర్ 26 (వుదయం ప్రతినిధి): బద్వేల్ పురపాలక కార్యాలయం నందు మునిసిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ప్రతి సంవత్సరం నవంబర్ 26న జరుపుకునే రాజ్యాంగ దినోత్సవాన్ని బద్వేల్ పురపాలక సంఘం నందు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, రాజ్యాంగ విలువల గురించి మాట్లాడి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్ లో మరియు మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ దినోత్సవం

➢ జిల్లా పోలీసు కార్యాలయం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులు.



కర్నూలు నవంబర్ 26 (వుదయం ప్రతినిధి) :భారత రాజ్యాంగం ఆమోదించబడి నేటికి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో భారత రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ యం. మహేష్ కుమార్, కర్నూలు అడిషనల్ ఎస్పీ జి. హుస్సేన్ పీరా , ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్ పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ మన దేశానికి ఒక ప్రత్యేకమైన రాజ్యాంగం కావాలని అంబేద్కర్ లాంటి మహానుభావులు కృషి చేసి రాజ్యాంగాన్ని తీసుకువచ్చారన్నారు. రాజ్యాంగం ఆమోదించబడి నేటికి 76 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈ దినోత్సవ వేడుకలను జరుపుకోవడం చాలా గర్వకారణమన్నారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు.అందరితో భారత రాజ్యాంగ పీఠికను చదివి వినిపించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ డీఎస్పీ బాబు ప్రసాద్, హోంగార్డు డీఎస్పీ ప్రసాద్, ఆర్ ఐలు నారాయణ, జావేద్, పోతల రాజు , ఆర్ ఎస్సైలు, ఎఆర్ పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# కుంజ శ్రీను పై దాడి చేసిన వారిపై తక్షణమే చర్య తీసుకోవాలి

♦ క్వారీలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలి
♦ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ రంపచోడవరం.




వి ఆర్ పురం ,నవంబర్ 26 (వుదయం ప్రతినిధి): ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు కుంజ శ్రీను పై జరిగిన దాడిని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ క్వారీ విషయమై గత కొంతకాలంగా వివాదం నెలకొని ఉందని అట్టి విషయాన్నిఅధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఇప్పటివరకు అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోవడం దారుణమని దీనిని ఆసరాగా చేసుకున్నటువంటి గుత్తేదారులు అక్రమాలను ప్రశ్నిస్తున్నటువంటి ఆదివాసి నాయకుని పై దాడికి ప్లాన్ చేసి ఆదివాసీలనే దాడి చేయించే విధంగా చేసి భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారని అన్నారు. ఫిఫ్త్ మరియు సిక్స్త్ షెడ్యూల్ ప్రాంతాల్లో ఉన్నటువంటి ఆదివాసి చట్టాలను అధికారులే తుంగలో తొక్కి చర్యలు తీసుకోకుండా ఉండడం వల్లే నేడు ఆ గ్రామంలో గొడవలు సృష్టించబడుతున్నాయని తక్షణమే అధికారులు స్పందించి క్వారీ అక్రమాల విషయంపై సమగ్ర విచారణ జరిపి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్య పరిష్కరించవలసినటువంటి అధికారుల ఉదాసీన వైఖరి వలననే నేడు సమస్య లు వస్తున్నాయని వెంటనే దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని దాడి చేసినటువంటి వారిని కఠినంగా శిక్షించాలని పత్రికా ప్రకటనలో కోరడమైనది. ఈ ప్రకటన చేసినవారిలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ వునెం. ప్రదీప్ కుమార్, బాబు బోరయ్య పులి.బొజ్జి,మొట్టు%శీ% రాజయ్య, పోడియం శ్రీరామ్ మూర్తి, పూసం రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందచేసిన బిటెక్ రవి, మారెడ్డి లతా రెడ్డి



పులివెందుల, నవంబర్ 26, (వుదయం ప్రతినిధి): పులివెందుల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ పండు చెక్కులను పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పులివెందుల జడ్పిటిసి మా రెడ్డి లతా రెడ్డి.పేద ప్రజల వైద్య మరియు అత్యవసర అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయాన్ని బుధవారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో మరియు సింహాద్రిపురంలోని బిటెక్ రవి స్వగృహంలో లబ్ధిదారులకు 27,38,236 (ఇరవై ఏడు లక్షల ముప్పై ఎనిమిది వేల రెండు వందల ముప్పై ఆరు రూపాయలు). సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి ,పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా బి.టెక్ రవి మరియు జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వ పరంగా పేద ప్రజలకు అండగా ఉండటంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కీలక పాత్ర పోషిస్తోందని వారు పేర్కొన్నారు.

# అధైర్యపడవద్దు మీ కుటుంబానికి నేను అండ

♦ మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి



లింగాల, నవంబర్ 26, (వుదయం ప్రతినిధి): మీరు అధైర్య పడవద్దని మీ కుటుంబానికి నేను అండగా ఉంటానని మాజీ సీఎం, వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహేష్ కుటుంబ సభ్యులకు అభయమిచ్చారు. లింగాల మాజీ సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం మహేశ్వర్ రెడ్డి కుటుంబాన్ని మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల పట్టణంలోని మహేశ్వర్ రెడ్డి నివాసాన్ని చేరుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం మహేశ్వర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహేష్ రెడ్డి సతీమణి నాగేశ్వరమ్మ ను ఆయన ఓదార్చారు. మీ కుటుంబ సభ్యులు ఎవరు అధైర్యపడవద్దని మీ కుటుంబానికి నేను అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వైయస్ మనోహర్ రెడ్డి, పులివెందుల మున్సిపల్ వైకాపా ఇన్చార్జి దుష్యంత్ రెడ్డి, అంబకపల్లి బాబు, సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి లతోపాటు లింగాల మండల వైకాపా ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం చేయడమే ప్రధాన బాధ్యత

## పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి



పులివెందుల, నవంబర్ 26, (వుదయం ప్రతినిధి):పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన బిటెక్ రవి. పులివెందుల టీడీపీ కార్యాలయంలో బుధవారం బిటెక్ రవి ప్రజాదర్బార్ నిర్వహించారు నియోజకవర్గం నుంచి వచ్చిన ప్రజల వినతులు, అభ్యర్థనలు స్వయంగా విని, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను బిటెక్ రవి ఆదేశించారు ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉ ండి సమస్యల పరిష్కారం చేయడం తన ప్రధాన బాధ్యత అని బిటెక్ రవి అన్నారు.

# కొల్లేరులో విదేశీ అతిథుల సందడి

- ఎటు చూసినా పక్షుల కిలకిలరావాలే
- విదేశీ పక్షులతో కొత్త కళ
- శీతాకాలంలో విడిది పక్షుల సందడి
- అక్టోబరు నుంచి మార్చి చివరి వరకు కనువిందు



**వుదయం, ఏలూరు :**

ఏలూరు జిల్లా కొల్లేరు ప్రాంతానికి లక్షలాదిగా విదేశీ పక్షులు తరలివచ్చాయి. ఎటు చూసినా కిలకిల రావాలే.. కొల్లేరులో విదేశీ పక్షుల సందడి కనిపిస్తోంది. శీతాకాలం విడిది కోసం సైబీరియా నైజీరియా ,యూరప్, టర్కీ ,రష్యాల నుంచి విదేశీ అతిథులు వచ్చాయి. విదేశీ పక్షులు పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి. ఏటా నవంబర్ నుంచి ఫిబ్రవరి వరకు కొల్లేరు పక్షుల వీక్షణకు అనువైన కాలం. ఈ ఏడాది ఎక్కువ మంది పర్యాటకులు కొల్లేరుకు విచ్చేస్తారని అటవీ శాఖ అంచనా వేస్తోంది. సర్వేల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్‌లో 482 పక్షి జాతులు ఉన్నాయి. సింహభాగం 210 పక్షి జాతులు కొల్లేరులో సంచరిస్తాయి. ఈ పక్షులు ఇక్కడే గూడ్లు ఏర్పరచుకుని గుడ్లు పెడతాయి. మళ్లీ మార్చిలో పిల్లలతో కలిసి తమ దేశాలకు వెళతాయి.

మనస్సు దోచే అరుదైన పక్షులకు నెలవు కొల్లేరు కు అతిథులు వచ్చేశాయి. ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన కైకలూరు ఆటపాక కొల్లేరులోని పక్షుల కేంద్రానికి లక్షలాది కిలోమీటర్ల నుంచి వలస పక్షులు తరలి వచ్చాయి. కొల్లేరు సరస్సు విదేశాల నుంచి వచ్చిన వలస పక్షులతో కొత్త అందాలు కనువిందు చేస్తున్నాయి. శీతాకాలం విడిది కోసం సైబీరియా నైజీరియా ,యూరప్, టర్కీ ,రష్యా దేశాల నుంచి ఏలూరు జిల్లా కొల్లేరు ప్రాంతానికి చేరుకున్న లక్షలాది విదేశీ పక్షులు వచ్చాయి.

### కొల్లేరుకు ప్రతి ఏటా వచ్చే విదేశీ వలస పక్షులు..

నార్తరన్ పిన్‌టైల్ (సూది తోక బాతు), రెడ్ క్రిస్టడ్ పోచర్డ్ (ఎర్రతల చిలువ), కామన్ శాండ్ పైపర్ (ఉల్లంకి పిట్ట), పసిఫిక్ గోల్డెన్ ప్లోవర్ (బంగారు ఉల్లంకి), కామన్ రెడ్ షాంక్ (ఎర్రకాళ్ల ఉల్లంక్), బ్రాహ్మణి షెల్ డక్(బాపన బాతు), గ్రేట్ వైట్ పెలికాన్ (తెల్ల చిలుక బాతు), బ్లాక్ క్యాప్డ్ కింగ్‌ఫిషర్(నల్ల తల బుచ్చిగాడు), గుల్ బిల్డ్ టర్న్(గౌరి కాకి ముక్కు రేవుపిట్ట), కాస్పియన్ టర్న్(సముద్రపు కాకి), గ్రేటర్ శాండ్ ప్లోవర్(పెద్ద ఇసుక ఉల్లంకి), రూఫ్ (ఈల వేసే పెద్ద చిలువ), మార్ష్ శాండ్‌పైపర్ (చిత్తడి ఉల్లంకి) వంటివి దాదాపు 71 జాతులు ఉన్నట్టు గుర్తించారు.

# భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం రాజ్యాంగం

**మొదటి పేజీ తరువాత..**

ఈ వేడుకలో పాల్గొన్నారు. రాష్ట్రపతి ఆధ్వర్యంలో రాజ్యాంగ ప్రవేశిక సామూహిక పఠనాన్ని చేపట్టారు. తెలుగు, మలయాళం, మరాఠీ, నేపాలీ, పంజాబీ, బోడో, కశ్మీరీ, ఒడియా, అస్సామీ భాషల్లోకి అనువదించిన రాజ్యాంగ ప్రతులను విడుదల చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడారు. ''ఈ చారిత్రాత్మక దినోత్సవం సందర్భంగా మీ అందరి మధ్య ఉండటం నాకు సంతోషంగా ఉంది. 1949, నవంబర్ 26న రాజ్యాంగసభ సెంట్రల్ హాలులో రాజ్యాంగ సభ సభ్యులు భారత రాజ్యాంగాన్ని రూపొందించే పనిని పూర్తి చేసి ఆమోదించుకున్నారు. ముసాయిదా కమిటీ ఛైర్మన్ బీఆర్ అంబేడ్కర్ మన రాజ్యాంగ వాస్తుశిల్పుల్లో ముఖ్యులు. ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేయడం ద్వారా మన సోదరీమ ణుల సాధికారతకు పార్లమెంట్ చర్యలు తీసుకుంది. జీఎస్టీ ద్వారా ఆర్థిక సమైక్యతను ప్రోత్సహించారు. ఆర్టికల్ 370తో రాజకీయ సమైక్యతకు ఉన్న ఆటంకం తొలగిపోయింది'' అని స్వాతంత్ర్యం అనంతరం ప్రభుత్వాలు తీసుకున్న చర్యల గురించి ప్రస్తావించారు. కాగా.. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వశాఖలు, విభాగాలు, వాటి అనుబంధ కార్యాలయాలు, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాయి.







## ఎస్వీయూ యూనివర్సిటీలో

# చిరుత కలకలం

- సీసీ కెమెరాలో కోళ్ల గూడుపై చిరుత దాడి దృశ్యాలు రికార్డ్
- బోన్లకు చిక్కకుండా మూడు చిరుతలు సంచారం
- భయాందోళనలో ఎస్వీయూ సిబ్బంది
- హడలిపోతున్నా విద్యార్థులు

**వుదయం, తిరుపతి :**

తిరుపతిలోని వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో (ఎస్వీయూ) తరచుగా చిరుత సంచరిస్తుండటం తీవ్ర కలకలం రేపుతోంది. చిరుత సంచారంతో విద్యార్థులు, యూనివర్సిటీ ఉద్యోగులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. రాత్రుళ్లు యూనివర్సిటీ ప్రాంగణంలో చిరుత ఎక్కువగా తిరుగుతోంది. దాదాపు కొన్ని నెలలుగా చిరుత తరచూ కనిపిస్తుండటం అక్కడి వారిని ఆందోళనకు గురిచేస్తోంది. తాజాగా గత రాత్రి ఎస్వీయూ ఉద్యోగుల క్వార్టర్స్ వద్ద చిరుత హల్‌చల్ చేసింది. యూనివర్సిటీలో రాత్రి సంచరించిన చిరుత.. కోళ్ల గూడుపై దాడి చేసింది. చిరుత దాడిలో హడలిపోయిన కోళ్లు అరుపులతో శబ్దాలు చేశాయి. కోళ్ల గూడుపై చిరుత దాడి చేసిన దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి.

మరోవైపు చిరుత కదలికలతో అటవీ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. కొన్ని వారాలుగా వేదిక్, వెటర్నరీ, ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్‌లో చిరుతలు తిరుగుతున్న వైనం భయాందోళనకు గురిచేస్తోంది. చిరుతలను పట్టుకునేందుకు దాదాపు ఐదు చోట్ల అటవీశాఖ అధికారులు బోన్లను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ బోన్లకు చిక్కకుండా ఎస్వీయూ పరిసర ప్రాంతాల్లో మూడు చిరుతలు సంచరిస్తున్నాయి. ఇక చిరుత సంచారం నేపథ్యంలో క్యాంపస్ రోడ్లపై రాత్రి 7 గంటల నుంచి ఉదయం 7 గంటల వరకు రాకపోకలపై అధికారులు నిషేధం విధించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ తరచూ ఇలా చిరుత సంచరిస్తుండటంతో విద్యార్థులు హడలిపోతున్నారు.

# కొబ్బరి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**మొదటి పేజీ తరువాత..**

కోనసీమ కొబ్బరి తోటలకు మాత్రమే కాదు తీర ప్రాంతానికి కూడా ముప్పు పొంచి ఉందని నీటిపారుదల విభాగం నిపుణులు బి.సి. రోశయ్య నివేదిక చెబుతోంది.

*గత ఐదేళ్లలో కనీసం పూడిక తీయలేదు..*

గత పాలకులు గడచిన అయిదేళ్ల కాలంలో శంకరగుప్తం డ్రెయిన్ లో కనీసం పూడిక తీయలేదు. ఒక్క ఇంచి కూడా మట్టి తీయలేదు. ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధి అవసరం. గత ప్రభుత్వం కనీసం రోడ్డు మీద గుంతలు కూడా పూడ్చలేదు. డబ్బు ఎడాపెడా ఖర్చు చేసేశారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా ముంచేసింది. ఎక్కడా ఒక విధానం పాటించలేదు. ఇటీవల సచివాలయం ఉద్యోగుల ప్రమోషన్ల అంశంపై చర్చిస్తే ఆ ఉద్యోగుల విషయంలో గత ప్రభుత్వం కనీసం సర్వీస్ రూల్స్ పాటించలేదన్న విషయం బయటపడింది.

కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతూ రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నాం. సంక్షేమ పథకాలు అమలు చేయాలి. రోడ్లు వేయాలి. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి. విపత్తులు సంభవించినప్పుడు పరిహారం ఇవ్వాలి. కూటమి ప్రభుత్వం సంక్షేమంతోపాటు అభివృద్ధికీ ప్రాధాన్యత ఇస్తుంది. గత ప్రభుత్వం కనీసం ఉద్యోగులకి సమయానికి జీతాలు ఇవ్వలేదు. గత ప్రభుత్వ తాలూకు లోటుని పూడ్చే ప్రయత్నం చేస్తున్నాం. మేము బాధ్యతగా ఉన్నాం.

*పచ్చని కోనసీమకు దిష్టి తగిలింది..*

పచ్చని కోనసీమకు దిష్టి తగిలింది. ఇక్కడ పచ్చని కొబ్బరి చెట్లను చూసే ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ వచ్చిందేమో? మోడువారిన కొబ్బరి చెట్లను చూస్తుంటే ఎదిగిన కొడుకు మొండెంతో నిలబడినట్టు ఉంటుంది. ఎదిగిన కొడుకు ఎంత సంపాదిస్తాడో తెలియదు. ఎదిగిన కొబ్బరి చెట్టు మాత్రం ఆదాయం ఇస్తుంది. ఎకరం భూమిలో కొబ్బరి తోట ఉంటే రూ. 2 లక్షల ఆదాయం వస్తుంది. కొబ్బరి రైతుకు ఆ ఆదాయం శాశ్వతం కావాలి. 14 ఏళ్లుగా శంకరగుప్తం డ్రెయిన్ సమస్య ఉంది. 14 రోజుల్లో పరిష్కార మార్గాలు అన్వేషిస్తాం. చికిత్స కంటే నివారణ మేలు అన్న పెద్దల మాటను ఆచరణలో పెట్టేవాడిని. శంకరగుప్తం డ్రెయిన్ సమస్య పరిష్కారానికి శాశ్వత పరిష్కారం చూపుతామని అన్నారు.

### దారి పొడవునా జన నీరాజనం..

అంతకు ముందు శంకరగుప్తం డ్రెయిన్ సమస్యపై అధ్యయనం చేసేందుకు రాజోలు నియోజకవర్గానికి విచ్చేసిన పవన్ కళ్యాణ్‌కి కోనసీమ ప్రజలు జయజయధ్వానాలతో స్వాగతం పలికారు. హెలీప్యాడ్ నుంచి కేశనపల్లి వరకు, కేశనపల్లి నుంచి శివకోడు సభ వరకు గ్రామ గ్రామాన ప్రజలు పూల జల్లులు, హారతులతో నీరాజనం పలికారు. సమస్యలు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లేందుకు వినతిపత్రాలు, ప్లకార్డులతో క్యూ కట్టారు. పర్యటన ఆద్యంతం వాహనం నుంచి ప్రతి ఒక్కరికీ అభివాదం చేస్తూ.. వినతిపత్రాలు తీసుకుంటూ పవన్ కళ్యాణ్ ముందుకు సాగారు.

*బి.సి. రోశయ్య రిపోర్టుపై అధ్యయనం..*

కోనసీమ ప్రాంతంలో డ్రెయిన్లపై నీటిపారుదలశాఖ నిపుణులు బి.సి. రోశయ్య రాసిన రిపోర్టును అమలు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తాం. రెండు వారాల్లో అధికారులు ఈ రిపోర్టుపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక తయారు చేయాలి. డిసెంబర్ 2వ వారంలో ఈ సమస్యపై అధికారులు, రైతులతో మరో సమావేశం నిర్వహిస్తాం. శంకరగుప్తం డ్రెయిన్ బాధిత కొబ్బరి రైతుల సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన తక్షణ ఉపసమనచర్యలపై చర్చిస్తాం. ఒక నివేదిక సిద్ధం చేసి మంత్రివర్గం ముందుంచుతాం. సమస్య తీవ్రతను గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్తాం.

*కొబ్బరి రైతుల సమస్యలపై అధ్యయనానికి ప్రత్యేక కమిటీ..*

మీ శ్రేయస్సు కోరుకునే వ్యక్తి ఉప ముఖ్యమంత్రిగా ఉన్నాడు. మాటలు చెప్పి మభ్యపెట్టేందుకు రాలేదు. కొబ్బరి రైతుకు అండగా ఉండేందుకే ఇక్కడికి వచ్చాను. 45 రోజుల్లో కోనసీమ కొబ్బరి రైతుల సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు రూపొందిస్తాం. సంక్రాంతి తర్వాత యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తాం. ఈలోపు అధికారులు, కొబ్బరి రైతులతో మరో రెండు సమావేశాలు నిర్వహిస్తాం. 14 రోజుల తర్వాత తదుపరి సమావేశం నిర్వహిస్తాం. డ్రెయిన్ లో ఆక్రమణలు ఎంత ఉన్నాయి? గట్టు ఎంత మేర దెబ్బ తింది? ఏ మేరకు పూడిక ఉంది? అనే అంశాలతో పాటు శ్రీ బి.సి. రోశయ్య గారి రిపోర్టుపై కూడా అధ్యయనం చేసి నివేదిక రూపొందించండి. ముఖ్యమంత్రి గారి కార్యాలయానికి సమస్య తీవ్రత తెలియజేసి పరిష్కార మార్గాలు అన్వేషించేందుకు ప్రత్యేక కమిటీ వేద్దాం. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేద్దాం.

*కేంద్రం దృష్టికి కొబ్బరి రైతుల సమస్యలు..*

కోనసీమ ప్రాంతంలో లక్ష ఎకరాల్లో కొబ్బరి సాగు అవుతోంది. ఇక్కడ కోకోనట్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం మాత్రమే ఉంది. కోనసీమలో కోకోనట్ బోర్డు ఏర్పాటు చేసే అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్తాం. ఓఎన్జీసీ కార్యకలాపాలు కూడా సమస్యకు కారణం అన్న అనుమానాలు ప్రజల్లో ఉన్నాయి. స్థానిక పార్లమెంటు సభ్యులతో సహా మనకు 21 మంది ఎంపీలు ఉన్నారు. వారితో కలసి కోనసీమ కొబ్బరి రైతుల సమస్యను కేంద్రం ముందు ఉంచుతాం. సమస్య మూలాలు వెతికి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

*రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ భరోసా ఇస్తుంది..*

ప్రతి ఒక్కరికీ రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ భరోసా ఇస్తుంది. ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు బలంగా ఉండాలి అన్నది కూడా రాజ్యాంగం కల్పించిన హక్కు" అన్నారు. కార్యక్రమంలో అమలాపురం పార్లమెంటు సభ్యుడు జి. హరీష్, రాజోలు ఎమ్మెల్యే దేవా వరప్రసాద్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి, కోనసీమ జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్,ఎస్పీ రాహుల్ మీనా, వ్యవసాయ రంగ నిపుణులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఢిల్లీ కాలుష్యంతో నేనూ ఇబ్బందిపడ్డా

## సీజేఐ జస్టిస్ సూర్యకాంత్

*గంటపాటు వాకింగ్‌కు వెళ్లడంతో.. శ్వాస సంబంధిత సమస్యలు ఎదురైనట్లు వెల్లడి*



**న్యూ ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుడంతో.. అక్కడ గాలి నాణ్యత బాగా క్షీణించడంపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం గంటపాటు వాకింగ్‌కు వెళ్లడంతో తనకు శ్వాస సంబంధిత సమస్యలు ఎదురైనట్లు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు విచారణలను వర్చువల్ మోడ్‌కు మార్చడానికి బార్ అసోసియేషన్ అంగీకరిస్తే.. కోర్టు ఏకరీతి నియమాన్ని రూపొందించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గత రెండు వారాలుగా వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ)లు దారుణంగా పడిపోతుండడం.. తీవ్ర కాలుష్యం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తుండడంతో 60 ఏళ్లు పైబడిన న్యాయవాదులు వ్యక్తిగతంగా కోర్టుకు రావడానికి బదులుగా వర్చువల్ విధానంలో విచారణకు హాజరు కావడానికి అనుమతించాలని సీనియర్ న్యాయవాది రాకేష్ ద్వివేది విజ్ఞప్తి చేశారు. మరో సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సైతం రాకేష్ ద్వివేది వ్యాఖ్యలతో ఏకీభవించారు. 60 ఏళ్ల వయసులో తాము వాయు కాలుష్యంతో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. దీంతో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ.. తాను కూడా ఇబ్బంది పడుతున్నానన్నారు.

జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అతుల్ ఎస్ చందూర్కర్‌లతో ధర్మాసనం రెండు వారాల క్రితమే ఢిల్లీ కాలుష్యంపై న్యాయవాదులను హెచ్చరించింది. పరిస్థితులు తీవ్రంగా ఉన్నప్పుడు న్యాయవాదులు స్వయంగా కోర్టుకు హాజరు కానవసరం లేదని.. వర్చువల్ హియరింగ్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని లాయర్లకు సూచించింది. ఈ విషయంపై ప్రధాన న్యాయమూర్తితో చర్చిస్తామని తెలిపింది.

దేశ రాజధాని దిల్లీలో వాయు నాణ్యత సూచీ తీవ్రంగా పడిపోతుండడంతో పర్యావరణ శాఖ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. దిల్లీ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో విధులకు హాజరయ్యే సిబ్బందిలో 50 శాతం మంది ఇంటి నుంచే పనిచేయాలని, మిగిలిన సగం మంది మాత్రమే కార్యాలయాలకు రావాలని ఆదేశించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం–1986లోని సెక్షన్ 5 నిబంధన ప్రకారం ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని తెలిపింది. నగరంలో వాహనాల రాకపోకలను తగ్గించే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 50శాతం మందికి 'వర్క్ ఫ్రం హోం' నిబంధనను అన్ని సంస్థలూ పాటించాల్సిందేనని స్పష్టం చేసింది.



## విద్యార్థి దశ నుంచే భారతరాజ్యాంగం

# అవగాహన పెంచుకోవాలి

*ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య*

*విజేతలకు జిల్లా స్థాయిలో మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేత*

**వుదయం, తిరుపతి ప్రతినిధి :**

విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ భారతరాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకోవాలని తిరుపతి జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య విద్యార్థులకు సూచించారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతి జిల్లాలోని తుడ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన 13 మంది విద్యార్థులకు ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య చేతుల మీదుగా మెడల్స్, ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు. జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గాల వారీగా నిర్వహించిన మాక్ అసెంబ్లీ పోటీల్లో ప్రతి నియోజకవర్గం నుంచి ముగ్గురు చొప్పున విజేతలను ఎంపిక చేయగా, అందులో మొదటి బహుమతి పొందిన విద్యార్థులు బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి మాక్ అసెంబ్లీలో పాల్గొన్నారు. మిగిలిన ఇద్దరు విజేతలకు జిల్లా స్థాయిలో మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే భారత రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో మీరు ఉన్నత విద్యను అభ్యసించే సమయంలో ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. వ్యాసరచన, వకృత్వ వంటి పోటీల్లో పాల్గొనాలని, దీని వలన మీలో ఉన్న భయాలు తొలగి మీకు ఆత్మ విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. తద్వారా ఉన్నతంగా చదివి గొప్ప స్థానాలకు చేరుకోవచ్చునని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి కుమార్ మాట్లాడుతూ, మాక్ అసెంబ్లీ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో స్టేజ్ ఫియర్ తగ్గి, మాట్లాడే నైపుణ్యాలు పెరుగుతాయని, ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం జిల్లా స్థాయిలో నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర స్థాయి మాక్ అసెంబ్లీలో మన జిల్లా నుంచి ఎంపికైన తిరుచానూరు పాఠశాల విద్యార్థిని చిన్మయికి మంత్రి పాత్ర, గూడూరు విద్యార్థి సాగర్‌కు వ్యవసాయ మంత్రి పాత్ర లభించడం గర్వకారణమన్నారు.

ఏపిసి. గౌరీ శంకర్ మాట్లాడుతూ, రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాలను విద్యార్థులు టీవీల ద్వారా కూడా వీక్షించడం వల్ల ఇతర విద్యార్థులకు ప్రేరణ కలుగుతుందని, రాజ్యాంగ విలువలను తెలుసుకోవడం ప్రతి విద్యార్థికి అవసరమని సూచించారు. విజేతలుగా గూడూరు నియోజకవర్గం నుంచి విశిష్ట ప్రతిభ చూపిన పి. స్పందన (10వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లాం), వై. నైనిక (8వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరగలి), సుల్లూరుపేట నుంచి కుమారి బందనా (10వ తరగతి, జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్, సుల్లూరుపేట), కె. రాజశేఖర్ (8వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్ఏ సాగరం), వెంకటగిరి నుంచి ఎం. తనుజ భర్గవి (10వ తరగతి, గురుకుల పాఠశాల వెంకటగిరి), చంద్రగిరి నుంచి ఎం. మునిచరణ్ (10వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పనపాకం), అమస తేజస్విని (9వ తరగతి, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, చంద్రగిరి), తిరుపతి నుంచి పట్టం ధనుష్ (10వ తరగతి, పురపాలక సంఘం ఉన్నత పాఠశాల దొడ్డాపురం స్ట్రీట్), ఏ. గౌతమ్ నవీన్ (9వ తరగతి, పురపాలక సంఘం ఉన్నత పాఠశాల తంబువాని గుంట), శ్రీకాళహస్తి నుంచి సంగీతం జ్ఞానిక (9వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీకాళహస్తి), గుమ్మడి పూజశ్రీ సత్యవేడు నుంచి ఎం. కౌసిత (9వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇరుగులం), జె. ఇషానత్ (10వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలివేట్టు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ నైపుణ్యాలు, సామాజిక బాధ్యత మరింతగా పెంపొందుతాయని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ (సమగ్ర శిక్ష) గౌరీ శంకర్, సి.ఎం.ఓ. జి.సురేష్, ఏఎస్ఓ చంద్రశేఖర్ నాయుడు, ఏపిఓ సుధాకర్ నాయుడు తదితర అధికారులు, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సిబ్బంది హాజరై విద్యార్థులను అభినందించారు.

# భూమి రీ సర్వేలో జాగ్రత్తలు పాటించాలి

- రైతులకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూడాలి
- రీ సర్వే రికార్డులు అమలు చేస్తున్న తీరు భేష్
- భూమి రీ సర్వే జరుగుతున్న తీరును తనిఖీ చేసిన డిప్యూటీ డైరెక్టర్ జయరాజ్



**నాయుడుపేట, వుదయం ప్రతినిధి:**

భూముల రీ సర్వేలో రైతులకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందికి డిప్యూటీ డైరెక్టర్ జయరాజ్ సూచించారు. బుధవారం తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం పరిధిలో జరుగుతున్న మూడవ విడత భూ రీ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూమి రీ సర్వేలో రైతులకు ఎలాంటి పొరపాటు లేకుండా చూడాలన్నారు. రీ సర్వే జరుగుతున్న క్రమంలో భూమి కొలతలలో ఎలాంటి మార్పులు చేర్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో భూ రీ సర్వే జరిగే ప్రక్రియలో రైతుల మధ్య తారతమ్యం రాకుండా అందరిని సమన్వయ పరుస్తూ సిబ్బంది రీ సర్వే చేపట్టాలని సూచించారు. తద్వారా భూపరమైన సమస్యలు ఆయా గ్రామాలలో తలెత్తకుండా ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. రీ సర్వే జరుగుతున్న క్రమంలో రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి వాటిపై విచారణ చేపట్టిన తరువాతనే రికార్డులను నమోదు చేయాలని సూచించారు. తద్వారా భూ రికార్డుల విషయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయని ఆయన అన్నారు. ఇప్పటివరకు రెండు విడతలు రీ సర్వేలు జరిగాయని ఆయన తెలిపారు. ఈ రెండు విడతల భూ రీ సర్వేలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సిబ్బంది పనిచేసిన తీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైతులను సమన్వయ పరుస్తూ జరుగుతున్న మూడవ విడత భూ రీ సర్వేపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే తరహాలో ప్రతి గ్రామంలో రైతులను సమన్వయం చేసుకుంటూ భూమి రీ సర్వేలను పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఇప్పటివరకు మండలంలో జరిగిన భూ రీ సర్వే గ్రామాల వివరాలు మరియు అమలు చేసిన రికార్డుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలో పుదూరు గ్రామంలో జరుగుతున్న భూ రీ సర్వేను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. రీ సర్వే జరుగుతున్న తీరును ఆయన ప్రత్యక్షంగా పరిశీలించడంతో అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు.

అనంతరం తాసిల్దార్ రాజేంద్ర ఆయనకు మండలంలో జరిగిన రీ సర్వే గ్రామాల వివరాలను వివరించారు. మండలంలో మొత్తంగా 33 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి అని అందులో ఇప్పటివరకు 26 రెవెన్యూ గ్రామాలలో రీ సర్వేను పూర్తి చేసినట్లు డిప్యూటీ డైరెక్టర్ కు వివరించారు. ప్రస్తుతం అన్నమేడు, పుదూరు గ్రామాలలో రీసర్వే జరుగుతుందని వివరించారు. తహసిల్దార్ కార్యాలయంలో ఆయన రికార్డులను పరిశీలించారు. కార్యాలయంలో రికార్డులను అమలు చేస్తున్న తీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట డివిజనల్ సర్వేయర్ అరోహర, మండల సర్వేయర్ చరణ్, గ్రామ రెవెన్యూ సర్వేయర్లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.